నవశక్తి

Vol. 1, no. 39

(Sept. 21, 1938)

బెజవాడ, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 39

(Sept. 21, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

కాశీపట్టణ రైతు సమస్య

నవశక్తి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకటరామయ్య.

సంపుటం 1 | బుధవారము 21-9-38 | బెజవాడ | సంచిక 39

మనుష్య బుద్ధి!

★



షాంఘైలోని చిత్రవధల గురించి పత్రికా వార్తల చదువుతున్నది పెద్ద కోతి.
కొట్లాడుకుంటున్న చిన్నకోతులను చూచి పెద్ద కోతి "మనుష్యులలాగా పోట్లాడుకు చస్తారేం" అని మందలిస్తున్నది.

...RONT.
...on Road,
...BAY NO 4.

...TRUCTIVE LEAD
on
INDIAN PROBLEMS
by
INDIANS ON THE STOP

The articles tell the tale behind the news. The day-to-day story of the struggle against *British Imperialism* *profusely* dotted with information about the correct theoretical basis for the formation of our national policy

Invaluable to writers, lecturers, study clubs, students, political and social workers as well as organisations intererested in a correct appreciation of World's Indian events.

The National Front has an international circulation. Its subscribers are in every corner of India.

The National Front costs only one anna a week, Rs. 2 half-yearly or Rs. 4 annual subscription. Ask your nearest news-stall to get it for you or write directly to us.

...is
...as
...ould

...NTS:
...hoice Before the Poeple
2. Defeatism Lead to Counter - Revolution: Bukharin and Rakovsky's Confessions.
—By J. Strachey
3. Masani on the WarPath
—By K. R. Dutt
4. Cawnpore-A Report
—By P. C. Joshi
5. Book Reviews:

Send for a Sample Copy.

Annual Subscription	Rs.	1-8-0
Single Copy		0-2-0

Manager,
NEW AGE,
270 Triplicane High Road
MADRAS.

...	...—0
..	0—3—0
	3—0—...
సగము పేజీకి	6—0—0
ఒక పేజీ మొదలు 15 పేజీల వరకు పేజీ ఒకటికి	10—0—0
15 పేజీలకు పైగా పేజీ 1కి	7—8—0

ఈ వరకు అంగీకరించిన కంట్రాక్టులకు ఈ రేట్లు వర్తించవు.

ఈ రేట్లలో కన్సెషన్ను, కమిషన్ను ఏమీ ఉండవు.

* * *

చందాదారులను చేర్పించాలి:

సెప్టెంబర్‌లో ఈ క్రింది విధంగా జేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"లు పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజా సామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీ సభ్యులు తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తి చేస్తారని నమ్ముతున్నాం.

సెప్టెంబర్ నెల రెండు వారాలలో

	కోటా	చేర్పించినది
విశాఖపట్టణము	10	1
తూ. గోదావరి	75	2
ప. గోదావరి	90	28
కృష్ణా జిల్లా	100	44
గుంటూరు	60	3
నెల్లూరు	50	9
రాయలసీమ	10	2
ఇతరస్థలాలు	5	5
	400	94

దక్షిణ దేశంలో భూకంపం.

11-9-38 వ తేదీ ఉదయం 3, 4 గంటల మధ్య మధుర, ఆతునుగనేది, ట్యూట్ కారిన్, శ్రీ విల్లి పుత్తూరు, అంబ సముద్రం, ఇలంజి, దిండిగల్లు, కొత్తాయం, ఆళ్వాయి, పుదుక్కోట, తిరుచునాపల్లి, కొలంబో, ఊటీ, కూనూర్, నాగర్ కోయిల్ గ్రామాలలో స్వల్పమైన భూకంపం వచ్చినది. ప్రమాదము లేవీ కలుగ లేదు.

చిత్తూరు కడప జిల్లాలలో మద్య నిషేధం.

అక్టోబరు 1 వ తేదీని చిత్తూరు, కడప జిల్లాలలో మద్యపాన నిషేధ చట్టం మదరాసు ప్రభుత్వం అమలు పరచ బోతున్నది. ఇందుకు గాను, అదనంగా ఇద్దరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్లు, 20 మంది పోలీసు సబ్ ఇనస్పెక్టర్లు, 57 గురు హెడ్ కానిస్టేబిల్సు, 107 గురు కానిస్టేబిల్సు, 6 గురు గుమాస్తాలు వీరి నియామకమునకు ప్రభుత్వం అనుమతి యిచ్చింది. చాలా మంది నియమించ బడ్డారు.

సాయం సమయములో త్రాగుడు అలవాటు గలవారి వినోదార్థం భజనలు, ఆటలు, వినోద క్రీడలు ఏర్పాటు చేయుటకు కడపజిల్లా కలెక్టరు సన్నాహములు చేస్తున్నాడు. స్కౌట్లు యీ ఉద్యమంలో తోడ్పడవలసినదని చిత్తూరు జిల్లా కలెక్టరు హెచ్చరిక చేశాడు.

పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ యాకుబ్ హుసేన్ గారు చిత్తూరు జిల్లాలో చాలా గ్రామములు సంచారం చేసి మద్య నిషేధ చట్టమునకు తగిన బలం ఈయవలసినదని ప్రజలను హెచ్చరించారు. ఈ నెల 30 తేదీ మొదలు 10 రోజుల వరకు చిత్తూరు, కడప జిల్లాలలో ప్రధాన మంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రి, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ శాఖా మంత్రి సంచారం చేయుటకు కార్యక్రమం ప్రకటింపబడింది.

ఇండియాలో గ్రుడ్డివారి సమస్య

మన దేశంలో మొత్తం 6 లక్షల మంది గ్రుడ్డివారు ఉన్నారని 1931 వ సంవత్సరపు జనాభా లెక్కలను బట్టి తెలుస్తోంది. ఇంతమంది ప్రపంచంలో ఏ దేశంలోను లేరు. వీరి విద్యను గురించి తగిన శ్రద్ధ తీసుకొనవలసిన దని రవీంద్రనాథ టాగూర్, రామానంద ఛటర్జీ మొదలయిన ప్రముఖులు ప్రభుత్వానికి, ప్రజలకు విజ్ఞాపన చేస్తున్నారు.

ఈజిప్టులో వరదలు.

ఈ సంవత్సరం నైల్ నది పొంగి, వరదలచే అనేక వేల గ్రామములు నష్ట పడుననే భయంతో ఈజిప్టు ప్రభుత్వం 20,000 మంది ప్రజలను నిర్బంధంగా సైన్యంలో చేర్చుకొని, నదియొక్క గట్లను బాగుచేసి ఎత్తు చేయుటకు పూనుకొంది.

బర్మాలో భారతీయులు.

బర్మాలో అల్లరుల సందర్భంలో రంగూన్‌లో 1206 మందియు, ఇతర జిల్లాలలో 2926 మందియు ఎరస్టు చేయబడ్డారని మదరాసు ప్రభుత్వం ప్రకటిస్తోంది. 8000 మంది భారతీయులకు బర్మా గవర్నమెంటు సగం చార్జీ యిచ్చి ఓడ యెక్కించుటకు అంగీకరించినది. ఈ నెల 14 వ తేదీని మరొక 2700 మంది భారతీయులు మదరాసులో ఓడ దిగారు. ఇంత వరకు మొత్తం మదరాసు రేవులో దిగిన భారతీయుల సంఖ్య సుమారు 5200. దెబ్బలు తిన్న వారికి గాని, చనిపోయిన వారి కుటుంబాలకు గాని బర్మా గవర్నమెంటు ఏమీ సహాయం చేయదని బర్మా శాసన సభలో తెలియచేయబడింది.

వార్తా లహరి

ఫిలిం పికెటింగు.

బొంబాయిలో డ్రమ్ (The Drum) అనే ఫిల్ము కొన్ని రోజుల నుండి చూపబడుతోంది. ఇది జాతీయ ప్రతికూలమైన భావాలను ప్రోత్సహించుచున్నదను కారణం వల్ల కొంతమంది థియేటర్ ఎదుట పికెటింగు ప్రారంభించారు. దాదాపు 100 మందిని పోలీసులు ఎరస్టుచేశారు. ఇందు విషయమై బొంబాయిలో అలజడిగా ఉన్నది.

మదరాసు మంత్రుల సంచారం

రెవిన్యూ శాఖా మంత్రి యైన శ్రీ ప్రకాశం పంతులు గారు విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, పశ్చిమ కృష్ణా జిల్లాలలో అనేక గ్రామాలు సంచారం చేసి మదరాసు ప్రభుత్వం ప్రజలకు యిక ముందు చేయనున్న సౌకర్యాలను గురించి తెలియజేశారు. ఆరోగ్య శాఖా మంత్రిగారైన డాక్టర్ రాజన్ గారు నంద్యాలవద్ద అహోబిలమఠం జలపాతమునకు ప్రారంభోత్సవం చేస్తూ, మత సంస్థల విషయంలో మదరాసు ప్రభుత్వం యిప్పటి కంటె అధికమైన అధికారంతో పరిపాలించునని చెప్పారు. మహానంది, కర్నూలు మొదలైన ప్రదేశాలను కూడా రాజన్‌గారు సందర్శించారు. జైళ్ళ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ కె.రామునిమీనన్ గారు మదరాసు ఋణ పరిష్కార చట్టం విషయంలో బళ్ళారి షాహుకార్లు కాలవాహినికి వ్యతిరేకంగా యీదుట ప్రమాదకరమని బళ్ళారి షాహుకార్లకు సలహా యిచ్చారు. బళ్ళారి జైళ్ళ (3)లో అమర్చబడిన రేడియో సెట్లకు ప్రారంభోత్సవం చేస్తూ జైళ్ళ సంస్కరణను గురించి ఉపన్యసించారు. పబ్లిక్ వర్క్సు మంత్రిగారైన యాకుబ్ హుసేన్ గారు చిత్తూరు జిల్లాలో మద్యపాన నిషేధాన్ని గురించి ప్రచారం చేస్తున్నారు.

ఇండియాలో యుద్ధ విమానాలు.

శత్రు రాజ్యముల యుద్ధ విమానములనుండి ప్రయోగింపబడే బాంబులనుండి విషవాయువుల నుండి ప్రజలను రక్షించే ఉద్దేశంతో కరాచీ, కలకత్తా నగరములలో ప్రభుత్వంవారు ఏర్పాట్లు చేస్తున్నారు. కరాచీలో 3 నెలల నుంచి 75 గురు నర్సులకు తరిఫీదు యిస్తున్నారు.

కలకత్తాలో ఒక విచారణ సంఘం నియమించబడింది. ఆ కమిటీవారు ప్రభుత్వం ఏమి చేయాలో, స్థానికాధికారులేమి చేయాలో, ఫ్యాక్టరీ యజమానుల కర్తవ్యం, ప్రజల విధి- వాటిని గురించి కొన్ని శిఫార్సులు చేసినదట.

మదరాసు ప్రభుత్వ ఋణం.

14-9-38 వ తేదీని మదరాసు ప్రభుత్వమునకు అవసరమైన దానికంటె ఎక్కువగా (182 లక్షల రూపాయలు) ప్రజలు ప్రభుత్వ ఋణం యిచ్చారని ప్రకటించ బడింది.

గాంధీగారి కుటీరం ఎదుట సత్యాగ్రహం.

మధ్య రాష్ట్ర మంత్రివర్గంలో తమకు కూడ ప్రాతి నిధ్యం ఉండవలసినదని కొందరు హరిజనులు గాంధి మహాత్ముని కుటీరం యెదుట సత్యాగ్రహం ప్రారంభించారు. అది యింకా సాగుతూనే ఉంది. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ వీరి చర్యను ఖండిస్తూ తీర్మానించింది. అయినప్పటికీ వీరు తమ పట్టును విడిచి పెట్టుటలేదు.

ఇండియాలో అల్యూమినం ఉత్పత్తి.

మధ్య పరగణాలలో, అల్యూమినమ్ ఉత్పత్తికి అవసరమైన బాక్సైట్ అనే పదార్థం విరివిగా దొరుకుననిన్నీ, 10 లక్షల పౌన్లు పెట్టుబడితో అల్యూమినమ్ ఉత్పత్తి ప్రారంభిస్తే మిలిటరీ శాఖకు, వర్తకమునకు లాభకారి అనే ఉద్దేశంతో బ్రిటిష్ పెట్టుబడిదార్లు ఆలోచిస్తున్నారు. దీనిలో సగం భారతీయుల పెట్టుబడి కూడా ఉంటుందట.

ఇతర రాష్ట్రాలలో మద్య నిషేధం

యు. పి. లో ఇటావా, మెయిన్‌పురి అనే రెండు జిల్లాలలో ప్రభుత్వం మద్యపాన నిషేధ చట్టం అమలు పరచింది. దీనివల్ల రు. 24,058 ప్రభుత్వానికి నష్టం వచ్చింది. కాని, ఫలితం రాష్ట్రమందలి యితర జిల్లా లన్నిటికీ వ్యాపించి ప్రజలు క్రమ క్రమంగా త్రాగుడు అలవాటును విడిచిపెట్టుతున్నారు. కాబట్టి రు. 15,002 లు యితర రాష్ట్రాలలో నష్టం వచ్చింది.

బొంబాయి రాష్ట్రంలో కల్లు అమ్మకమును గురించి ఎట్టి ఎడ్వర్‌టైజుమెంట్లు ప్రకటించకుండా ప్రభుత్వం ఒకశాసనం చేయబోతున్నది.

20 వ ఆంధ్ర మహాసభ.

పై సభ ఆక్టోబరు 8, 9 తేదీలలో మదరాసు నగరంలో జరుపుటకు అన్ని పనులు చురుకుగ జరుగుచున్నవి. సన్మాన సంఘం వారు 3000 మందికి భోజనపు యేర్పాట్లు చేస్తున్నారు. ఈ మహాసభతోపాటు ఆంధ్ర చిత్రకళా ప్రదర్శనమును జరుపుటకై కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అక్టోబరు 6 వ తేదీని యీ ప్రదర్శనము ప్రారంభమై, ఒక వారం దినములు శ్రీయుతులు బళ్ళారి రాఘవాచారి, స్థానం నరసింహారావు, మాధవపెద్ది వెంకటరామయ్య, బందా కనకలింగేశ్వరరావు మొదలైన ప్రఖ్యాత నటకులచే నాటక ప్రదర్శనములు చేయబడును. ఇవి గాక, సంగీత సభలు, భరతనాట్యము, పురాణ కాలక్షేపము,జంగం కథ, ఆశుకవిత్వం, శతావధానం మొదలైనవి కూడా కార్యక్రమంలో చేర్చబడి ఉన్నాయి.

ప్రభుత్వము— ఆంధ్ర రాష్ట్ర వాంఛ

భారత కేంద్ర శాసన సభలో శ్రీ మొసలికంటి తిరుమలరావు గారు యీ క్రింది ప్రశ్న అడిగారు :

"ప్రత్యేక రాష్ట్రం విషయమై ఆంధ్రులలో వ్యాపించియున్న తీవ్ర వాంఛను ఇండియా ప్రభుత్వమువారు గుర్తెరిగి యున్నారా: ప్రత్యేక రాష్ట్రము విషయమై ఆంధ్రుల కోరికను ఇండియా ప్రభుత్వమువారు బలపరచెదరా?"

సర్ మహమ్మద్ జఫరుల్లా గారీ ప్రశ్నకు జవాబిచ్చుచు, ఆంధ్రులలో వ్యాపించి యున్న రాష్ట్ర వాంఛను ఇండియా ప్రభుత్వమువారు గుర్తెరిగియే యున్నారని చెప్పిరి. ప్రశ్నయందలి రెండవ భాగమునకు ప్రత్యుత్తర మీయజాలనట్లుగ తెలియ జేశారు.



21—9—38 బుధవారం

కాశీపట్టణ రైతు సమస్య

కాశీపట్నం పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా లోనిది. 7500 ఎకరాలు భూమి అచట వుంది. ఇందులో అడవిపోను 4000 ఎకరాల వరకు పర్ర భూమి. ఈ పర్ర భూమిలో 'గరులు' కట్టుకొని, చేపలు పట్టుకొంటూ 700 కుటుంబాలు అంటే 3500 మంది ప్రజలు జీవిస్తూ ఉండే వారు.

ఈ 700 కుటుంబాలను ఉద్ధరిస్తానంటూ ఒక వ్యక్తి బయలుదేరాడు, "ఎన్నాళ్ళని చేపలు పట్టుకొంటారయ్యా! గవర్నమెంటుకు పిటిషన్ పెడదాం. పంట కాలవ త్రవ్వించమని ప్రభుత్వాన్ని ప్రార్థించుదాం." అన్నాడాయన. సరే నన్నారు అమాయక ప్రజలు. పిటిషన్లు పెట్టారు. పంట కాలువ వచ్చింది. వ్యవసాయం ప్రారంభించారు. ఆ నాటి పర్ర భూమి నేడు సేద్య భూమి అయింది. ఇకనేం! ఆ వ్యక్తి "ఈ భూమి అంతా నాదే. మీరు తొలగి పొండి." అని అన్నాడు. ఆయన ఎవరో కాదు. కాశీ పట్టణపు జమీందారు.

ఈ అన్యాయాన్ని-ఈ దౌర్జన్య ఆక్రమణను, రైతులు సహించలేక పోయారు. తర తరాలనుండి తాము చేపలు పట్టుకొని అనుభవించు చున్న భూమిని—పెళ్లాం బిడ్డలు, రాత్రింబవళ్లు రక్త మోడ్చి రెక్కలు విరుగ పని జేసిన భూమిని—ఈ నాడు ఒక్క దెబ్బతో మీది కాదని జమీందారుగారు పొమ్మంటే వదలి పోవడానికి రైతులు ఇష్టపడలేదు. తమ కష్టాలను గ్రామ తాలూకా కాంగ్రెసు సంఘాలకు విజ్ఞప్తి గావించారు. కలెక్టరుకు రాయబారాల ద్వారా విన్నవించు కొన్నారు. భూములను ఇది వరకే అమ్ముకొనుచున్న జమీందారుగారు రైతులపై సివిల్, క్రిమినల్ చర్యలకు పూనుకొన్నారు. ప్రభుత్వం 107–144 సెక్షనులను అమలు పరిచింది. సెక్యూరిటీ కేసులు పెట్టారు. కోర్టులలో దావాలే గాక భూములలో అడుగు పెట్టరాదని 'ఇంజెక్షన్'ల నిప్పించాడు జమీందారు. ఇదీ రైతులపై జమీందారూ, స్థానిక ఉద్యోగులగు పోలీసులూ గావించిన దండ యాత్ర. ఈ కష్టాలన్నీ ఎదుర్కొంటూ రైతులందరూ శాంతంగానే ఉన్నారు. ఓపికతోనే వేచి యున్నారు.

నోరు లేని ఈ అమాయక రైతుల పక్షం వహించింది నర్సాపురం తాలూకా కాంగ్రెసు కమిటీ. దీనికి భీమవరం తాలూకా కాంగ్రెసు కమిటీ సహాయపడ్డది. ఈ రెండు తాలూకాల రైతు సంఘాలు, జిల్లా రైతు సంఘం చేయూత నిచ్చినాయి. ఇవి గాక రాష్ట్ర మంతటా అనేక రైతు సంఘాలు, అనేక కాంగ్రెసు సంఘాలు, కాశీపట్నం జమీందారు గారి దౌర్జన్యానికి గురియైన, కాశీపట్నం, పాతపాడు రైతుల యెడ సానుభూతిని ప్రదర్శించారు. పీడితులగు ఈ రైతుల హక్కులను గురించి చుట్టుపట్ల గ్రామాలలో సోషలిస్టులు సంచార మొనర్చి ప్రచారం చేశారు. అందులో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి, జొన్నలగడ్డ రామలింగయ్య నర్సాపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఉద్దరాజు రామం, పూర్వపుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ మొదలగువా రున్నారు. ఈ విషయం జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు,తెలిపి సహాయమర్థించారు. ఇదీ కాశీపట్టణం కథ.

మహా[illegible] వారం హరిజన్‌లో ఒక వ్యాసం వ్రాశాడు. అందులో ఒక భాగం ఇది.

"హింస[illegible] నాటనుండి, నా ప్రకటనను బలపరచుచూ ఇండియాలో అన్ని ప్రాం[illegible]తూంది. అందులో అన్నిటికన్న విచారకరమైన విషయం ఒకటి [illegible] భూములను రైతులు స్వాధీనపరచుకొన వలెనని, [illegible] కాంగ్రెసు [illegible] దోపిడీ చర్యకు ముందు కాంగ్రెసువాడు హింసా [illegible]త్మైన ఉప[illegible] నేను డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి కాగి[illegible] అన్నీ సామాన్యంగా నిజమేనని ఆయన ఒప్పు[illegible] జిల్లా [illegible] గాని, ఈ తప్పిదాన్ని సవరిస్తుందని ఆశించుచు[illegible] దీన్ని పరిష్కరించాలని ఉంటుంది.

[illegible] వానికి భూమి చెందదని నేను సలహా నిచ్చుట [illegible] సిద్ధాంతాన్ని బలపరచుతాను. కాని, నే నెరిగిన [illegible] భూమ్యాక్రమణ పద్ధతిని సమర్థించ లేదు. ఇండియాలోని భూమి అంతా, అందు పనిచేయు వారలకే చెందాలని అన్నట్లయితే, అది రక్తసిక్త విప్లవం ద్వారా అయినా జరగాలి. లేదా సమాన హక్కు లొసగు శాసనం ద్వారా నైనా దిరగాలి. భూమిని బలవంతంగా లాక్కొంటే అ శాశ్వతంగా ఉండదని శాస్త్ర మెరుగు ఉన్న వారి కందరికీ తెలుసు. కాంగ్రెసు గవర్నమెంటే గనుక లేకపోతే ఈ దోపిడి జరిగి యుండేది కాదు. న్యాయ శాస్త్ర ప్రకారం హక్కు గలవారికి భూమిని ఈయకపోతే, కాంగ్రెసు గవర్నమెంటు తన సమాధిని తానే త్రవ్వుకొంటుంది. భూమిని గోల్పోయిన జమీందారు కాంగ్రెసు అనుకూలభావంతో గూడిన నమ్ర స్వభావం గలవాడని విన్నాను."

మహాత్ముని ఈ ప్రకటనకు, ఆ కాశీపట్నపు గాధకు సంబంధం కలదా? కలదనీ, దీనిని గురించే మహాత్ముడు వ్రాశాడనీ, పరిస్థితులు తెలిసిన వారందరూ అర్థం చేసుకో గలరు. అయితే మహాత్మునికి ఎంతవరకు నిజమైన విషయాలు తెలిసినవి? ఆ ప్రకటన వలన గలిగే ఫలితం ఏమిటి? అని మనం విచారించాలి.

మహాత్మునివద్ద నుండి జాబురాగానే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులగు పట్టాభిగారు నర్సాపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులగు ఉద్దరాజు రామంగారి నుండి స్టేటుమెంటు దీసి కొన్నారు. శాంతియుతంగానే ఉంటున్నామని ఆయన చెప్పాడు. అయినా మహాత్మునికి పట్టాభిగారు 'సామాన్యముగనే నిజమే' అని ఒప్పుకొనుచూ వ్రాయుటలో అర్థమేమిటి?

మహాత్మునికి వ్రాసిన విలేఖరి మరెవరో కాదు. కాశీ పట్టణపు జమీందారు గారే. ఆయన వ్రాతలను పట్టాభిగారు, తాలూకా కాంగ్రెసు సంఘమును తిరస్కరించి, మరెవరో సాక్ష్యము నాధారంగా జేసికొని, దౌర్జన్యం ప్రబోధించు చున్నారని ఒప్పుకొనుటలో అర్థం ఏమిటి?

ఆంధ్ర సోషలిస్టులపై పట్టాభిగారికి గల 'అవ్యాజ ప్రేమ'ను అందరూ ఎరిగినదే. అందులో పశ్చిమ గోదావరి విషయం మరీ ముఖ్యమైనది. గత సంవత్సరం సోషలిస్టుల చేతిలో నున్న కాంగ్రెసు సంఘాన్ని పోగొట్టడానికి పట్టాభి అనుచరుల ప్రయత్నాలే గాక, గత జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులపై, పట్టాభిగారు తీసుకొన్న 'డిసిప్లనరీ చర్య' ఎవరునూ మరచిపోలేదు. ఇపుడు నర్సాపురం తాలూకా కాంగ్రెస్ సంఘం సోషలిస్టుల చేతిలో నున్నది. మహాత్ముని వద్ద నుండి జాబు వచ్చింది. అవకాశం లభించింది. సోషలిస్టులకు ద్రోహం చేయాలనే ఉద్దేశ్యంతో విలేఖరి వ్రాతలు నిజమేనని పట్టాభిగారు వ్రాశారు. ఇంతకంటె మరోలాగ ఊహించడానికి అవకాశం లేదు పట్టాభిగారి చర్యలో.

రైతులు తర తరాల నుంచి చేపలు పట్టుకొని జీవించుచున్నారు. ఈ నాడు పంటకాలవ తెప్పించితే అది రైతులను బాగుచేయడానికి తెప్పించాలి. అంతే గాని వారి జీవ నాధారం పోగొట్టటానికి కాదు.

అలాంటి రైతుల హక్కులకై పోరాడటం ప్రతి కాంగ్రెసు వాది యొక్క కర్తవ్యం. అలా పోరాడుతున్న కాంగ్రెసు సంఘాన్నిజూచి ప్రతివాడూ హర్షించాలి. రాష్ట్రసంఘం చేయూతనివ్వాలి. అంతేగాని సోషలిస్టులపై స్పర్థచే రైతులనోట గడ్డ కొట్టరాదు. ఇప్పటి కైనా జిల్లా, రాష్ట్ర సంఘాలు తమ విభేదాలు మరచి కాశీపట్నం రైతులను, నర్సాపురం తాలూకా కాంగ్రెస్ కమిటీని సమర్థించాలి.

లేకపోతే, పోలీసుల అవక తవక రిపోర్టుల నాధారంగా చేసికొని, గాంధిజీ ప్రకటన ననుసరించి రాజాజీ ప్రభుత్వం రైతులపై దండెత్తవచ్చు. అపుడే అచట ప్రచారము చేసిన సోషలిస్టులను అరెస్టు చేసెదరన్న పుకారులు బయలుదేరినాయి. ఇదే నిజమయితే, పోలీసు చర్యలను రాజాజీ ప్రభుత్వము సమర్థించితే, రాష్ట్ర కాంగ్రెసు సంఘము గుడ్లు అప్పజెప్పి వూరుకుంటే, కాంగ్రెస్‌పై అచటి రైతులలో గలిగే ప్రభావం మేము వేరే చెప్పనక్కరలేదు.

సోషలిస్టులు దౌర్జన్యం బోధించారా? భూమ్యాక్రమణను ప్రబోధించారా? అనునవి ప్రశ్నలు.మొదటి ప్రశ్నకు లేదని తాలూకాకాంగ్రెస్ అధ్యక్షుడే జవాబిచ్చాడు. ఇక రెండవప్రశ్న.రైతుల హక్కులను వదలుకోవద్దని చెప్పారుగాని,ఇతరుల భూములను లాక్కోమని సోషలిస్టులు చెప్పలేదు. తమ హక్కులను మాత్రం ఒక్క వీసమైనా వదలకుండా కాపాడుకోమన్నారు. జమీందారుగారి నిరంకుశత్వాన్ని ఆందోళన ద్వారా ఎదుర్కొ మన్నారు.

నిజం చెప్పవలసి వస్తే, అమాయకులు-ఉద్రేక పూరితులగు రైతులను రెచ్చగొట్టి జమీందారు కొట్లాటలకు దింపకుండ అడ్డు పడినది సోషలిస్టులు. అనవసరమైన రక్త పాతాన్ని, అల్లకల్లోలాన్ని ఆపినది సోషలిస్టులు. కాంగ్రెసు ప్రభుత్వమున్నదనీ, కాంగ్రెసు వారి హక్కులకై పోరాడు తుందనీ, రైతులకు సోషలిస్టులు నచ్చ జెప్పడం చేతనే ఇన్నాళ్ళ వరకు రైతులు శాంతంగా ఉన్నారు. లేక పోతే గలధర్ సత్యాగ్రహం వంటిది మరొకటి ఇచ్చట బయలుదేర వలసినదే.

ఇప్పటికైనా మించినది లేదు. ప్రభుత్వం రైతుల హక్కులకై పోరాడాలి. రాష్ట్ర కాంగ్రెసు సంఘం అందుకు కృషి చేసేందుకు, కాశీ పట్నం రైతుల యెడ సానుభూతి చూపేందుకు, రాష్ట్రంలోని వివిధ ప్రజా సంఘాలు పాటుబడాలని మా హెచ్చరిక.

[illegible]ంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వం కావాలి

నిర్బంధ విధానం ప్రజా ఉద్యమాన్ని అణచ లేదు.

ఢేంకానల్

ప్రజలపై పోలీసుల కాల్పులు.

ఢేంకానల్ ఒరిస్సా రాష్ట్రంలోని ఒక సంస్థానం. యిక్కడ కూడా ప్రజలు అన్ని చోట్లా పడుతూన్నట్లే అనేక బాధలు పడుతున్నారు. సంస్థాన ప్రజామండలి ఒకటి ఏర్పాటు చేయబడింది. ప్రజల హక్కులను గూర్చి సంస్థానాధీశుడికి విన్నపం పంపించింది.

ప్రజా మండలిని నిషేధిస్తూ సంస్థాన ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది "నీలగిరి, తెల్‌బార్, హిందోల్, మొదలయిన సంస్థానాలలో జరుగుతూన్న ప్రజా ఉద్యమం యీ సంస్థానంలోని ప్రజలను కూడా ప్రోత్సహించింది. దీనికి పై ప్రదేశాలలో వున్న రాజకీయ వాదుల నుండి సహాయం, సలహా కూడా తోడ్పడ్డాయి. ప్రజా మండలి ఏర్పాటు చేయబడింది. కొన్ని కోరికలను మాకు పంపింది. ఇందుపై మేము కొన్ని షరతులు పెట్టి వారికోర్కెలను వినుటకు అంగీకరించాం, అవి:

1. ప్రజలు కోరే కోర్కెలన్నీ ఒక్కమాటుగానే కోరాలి. మళ్లీ మళ్లీ సవరణలు పెట్టేందుకు ఒప్పుకోము.

2. ప్రజల కోర్కెలను నివేదించుటకు 5 గురు సభ్యులు కంటె ఎక్కువమంది వచ్చేటందుకు ఒప్పుకోము.

3. ఈప్రాతినిధ్యం వహించి వచ్చేవారిలో సంస్థాన ప్రజలే గాని పైవారు ఎవరూ వచ్చేటందుకు వీలులేదు.

4. ప్రజల ఊరేగింపులు గాని,ప్రదర్శనాలు గాని, సభలుగాని జరుగరాదు. ప్రభుత్వ అధికారులపై ఏవిధమగు బహిష్కారపు ఉద్యమాన్ని సాగించ కూడదు. ఇవన్నీ ఇకమీదట కట్టిపెట్టవలయును.

ఈ నాలుగింటిలోను 2, వ షరతుకు 3 వ షరతుకు ప్రజామండలి అంగీకరించింది. 1, 4, వ షరతులకు అంగీకరించ లేదు. అందుచే ప్రజామండలిని ఇక క్రిమినల్‌లా అమెండు ఆక్టు క్రింద నిషేధిస్తున్నాం". అని ప్రభుత్వము ప్రకటించింది.

నాయకుల అరెస్టు—ప్రజలపై కాల్పులు.

ఈ ప్రకటన చేస్తూ ప్రజామండలి అధ్యక్ష కార్య దర్శులను మొత్తం 4 గురు నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

అప్పుడు 8000 మంది ప్రజలు ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ, నాయకులను విడుదల చేయవలసిందని కోరుతూ పెద్ద ప్రదర్శనం చేశారు. చూస్తూండగా 25,000 మంది ప్రజలు వచ్చేశారు (ప్రభుత్వ రిపోర్టు నుండి) అందుపై మధ్యాహ్నం 11 నుండి సాయంత్రం 4 గంటల లోగా 3 పర్యాయములు పోలీసులు ప్రజలపై తుపాకులను కాల్చారు. 4 గురు మరణించారు, సుమారు 200 మంది గాయ పడ్డారు. గాయ పడినవారందరూ కటక్ హస్పిటల్‌లో ఉన్నారు. రక్తం ప్రవహించిందని యీ ఘటనను చూచిన వారు కొందరు చెప్పారు. ఈ తుపాకి కాల్పులు కాక లాఠీ చార్జీలు కూడా జరిగాయి. లాఠీ చార్జీలు ఇతరచోట్ల కూడా చాలా జరిగాయి. యీ అరెస్టుల సంగతి కాల్పుల సంగ[illegible]

సుమారు 50,000 మంది ప్రజలు సమావేశమై ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నాయకులను విడుదల చేయవలసినదని కోరిరి.

పోలీసుల కాల్పుల వార్త విని ఒరిస్సా సంస్థాన ప్రజామండలి కార్యదర్శిగారు సారంగధర్‌దాసు గారును శాసనసభ సభ్యులు నాభా కృష్ణచౌదరిగారున్ను ఢేంకానల్ వెళ్ళి పరిస్థితులను పరిశీలించిరి.

13 వ తేదీని ప్రభుత్వం అరెస్టుచేసిన నాయకులను విడుదల చేసింది. హరికృష్ణ మెహతాబ్‌గారికి సంస్థానాధీశుడు కబురంపాడు.

ఈ ప్రకారం హరికృష్ణ మెహతాబ్‌గారు సంస్థానాధీశునితో మాట్లాడిరి. తదుపరి ప్రజా మండలి నాయకులతో సంప్రదించుటకుపోయిరి.

టెల్‌బార్

ప్రజా బల విజయం.

టెలబార్ ఒరిస్సా లోనిది. ప్రజామండలి సభకు వెళ్లి వస్తోంటే యీ సంస్థాన ప్రభుత్వం 230 మంది ప్రజలను అరెస్టు చేసింది. పాల్‌లహరా అనేచోట 18 మంది వలంటీర్లను, కరుణాకర బేహార ప్రధాన అను నాయకుడిని, అరెస్టు చేసింది. వీరిని విడుదల చేయవలసినదని ప్రజలు ఆందోళన చేస్తే ప్రభుత్వం వీరి నందరిని విడుదల చేసింది.

పైగీరియా

ప్రజా మండలి ఏర్పాటు.

ఒరిస్సా రాష్ట్రంలో పైగీరియా చాలా చిన్న సంస్థానం. అయినా ప్రభుత్వం పీడించే స్వభావం మానుతుందా. ప్రజలు తమ బాధలను నివారించు కొనుటకై ప్రజా మండలిని ఏర్పాటు చేసుకున్నారు, తమ కష్టాలను, కోర్కెలను నివేదించు కొనుటకు ప్రజా సమావేశమును ఏర్పాటుచేయుటకు నిశ్చయించుకున్నారు, ఏం జరుగుతుందో ముందు!

మీర్వారు

సభలు, ఊరేగింపులు జరుగకూడదనియు, సంస్థలను వేటినీకూడ ఏర్పాటు చేయకూడదనీ, మీర్వారు సంస్థాన ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. అవసరమైనవి ఏమైనా జరుగవలెనంటే సంస్థాన ప్రభుత్వపు అనుమతి లేనిదే ఏ సభయును ఏర్పాటు చేయుటకు వీలులేదని యీ ప్రకటన ద్వారా నిషేధించింది. అంటే సభా స్వాతంత్ర్యం రద్దు చేయబడినట్లేగా!

కాశీ

శాసన సభ ఏర్పాటుకై యత్నాలు.

కాశీ సంస్థానంలో శాసన సభను ఏర్పాటు చేయుటకొరకు, అందుకై వలయు సూచనలు నిబంధనలు, శాసన సభ సాగవలసిన నిబంధనలు అన్నీ తయారు చేయుటకై కాశీసంస్థానాధీశుడు ఒక కమిటీని ఏర్పాటుచేశాడు. ఈకమిటి, కాశీప్రజలను విసిగించి వేస్తుందో లేక తొందరగానే ఈవ్యవహారం తెములుస్తుందో ఎప్పుడు తేల్చినా ప్రజలకు అనుకూలంగా [illegible]న ఎక్కువ హక్కులు వచ్చేలా

గునా చేసుకోవాలంటే ప్రజాందోళనమాత్రం అత్యవసరమైనది, కాంగ్రెసుమంత్రులు ప్రజల తరపున ఎన్నుకోబడి ప్రజాప్రతినిధులుగా పని చేస్తూన్న రాష్ట్రాలలోనే, ప్రజాహక్కులు ఏర్పరచుటకు, విశాలమగుటకు, కాంగ్రెసు మంత్రులకు బ్రిటీష్ ప్రభుత్వం అడ్డుతగులుతూంటే, తమనుకాపాడే సంస్థానాల విషయంలో తమకు గులాములుగా సంస్థానాధీశులు పనిచేస్తూంటే ప్రజాహక్కులు వారు విస్తరిస్తారా? విస్తరించినా బ్రిటిషు ప్రభుత్వం ఒప్పుకుంటుందా? ఏహక్కును సంపాదించుకోవలన్నా ప్రజా ఆందోళన, ప్రజాపోరాటం అత్యవసరాలు, హక్కుకొద్దీ అవసరంకొద్దీ ఉద్యమంసాగాలి.

కాశ్మీర సంస్థానం

కాశ్మీర సంస్థానంలో ఉద్యమం యధా విధిగానే సాగుతోంది. ముస్లిం కాన్ఫరెన్సు అధ్యక్షునిపై ఉపన్యాసాలివ్వనద్దని 144 సెక్షన సంస్థాన ప్రభుత్వం జారీచేసింది, ఈసంఘాధ్యక్షుడైన చౌదరీ గులామ్ అబ్బాస్‌గారు నిషేధాజ్ఞను ఉల్లంఘించి బహిరంగసభలో ఉపన్యశించిరి. ముస్లింకాన్ఫరెన్సు మహాసభను రద్దు చేసి డిక్టేటర్లను నియమించుట ప్రారంభించిరి.

ముస్లిం కాన్ఫరెన్సు బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన కొరకే పోట్లాడుచున్నదని ఆపార్టీ నాయకులు ఒకప్రకటన చేసిరి. సంస్థానప్రభుత్వంరాజకీయ ఆశయాలకొరకే సభ పనిచేయుట లేదని ప్రకటించుటచే ప్రజలకీవిషయాన్ని తెలియజేయుటకై యిట్లు యీపార్టీ వారు ప్రకటించారు.

ముస్లిం కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టుపట్ల అసమ్మతిని తెలుపుచూ 12 వ తేదీని హర్తాళు చాలచోట్ల జరిగింది,

గత శాసనసభా సమావేశములో ప్రభుత్వ చర్యలపట్ల అసమ్మతిని చూపుతూ సభనుండి లేచి పోయిన ముస్లింకాన్ఫరెన్సు సభ్యుదొకడు తిరిగి సమావేశములో పాల్గొన్నాడు. మిగిలిన వారు పోలేదు. సభలో ఈవర్షపు, బడ్జెట్టు ప్రవేశపెట్టబడినది, మొత్తం ఆదాయం 2,47,27 000, అందులో సైన్యానికై 47,40,000 రూపాయలు.పోలీసులకు 12,71,000. ప్రీసినిధిభత్యాలు, మొత్తంమీద 60,200,000 రూపాయలు ఇవ్వబడ్డాయి.

తిరువాన్కూరు

తిరువాన్కూరు సంస్థానంలో అరెస్టులు యధాప్రకారంగానే సాగుతున్నాయి. స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబరయిన టి. కె. నారాయణ పిళ్లేగారు 11 వ తేదీని అరెస్టు చేయబడ్డారు.

"మళయాళ మనోరమ" అనే దినపత్రిక లైసెన్సును ప్రభుత్వము వారు రద్దుచేసి ప్రెస్‌కు సీలువేసి స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంలో ప్రెస్ యజమానికిగాని, పత్రికాధిపతికి గానీ ఏ విధమయిన నోటీసూ జారీ చేయబడ లేదు. ప్రెస్సు వశం చేసుకొనిన తరువాత రెండు రోజులకు "మళయాళ మనోరమ" అనే పత్రికలో "[illegible]" [illegible]

అక్షరాలలో ప్రకటించి ప్రభుత్వముపై అసంతృప్తిని ప్రజలలో కలిగించుటచే దీనిని ఆపివేశాము" అని ఒక ప్రకటన చేసింది. అబ్బా! ఎంత తప్పు! వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు యీ సంస్థానానికి విపరీత బుద్ధులు పుడుతున్నాయి.

తిరువాన్కూరులో శాసనోల్లంఘనమునకు కొత్త కార్యక్రమము నేర్పాటుచేస్తూ స్టేట్ కాంగ్రెస్ ఒక కరపత్రాన్ని ప్రకటించింది. పన్నుల నిరాకరణ; పాఠశాలలు, కోర్టులు బహిష్కరించుట మొదలయినవి ఇందులో సూచించబడినవి. యిందుపై "స్టేట్ కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసి పోయింది" అని ప్రభుత్వాధికారులు తలంచు చున్నారు.

ప్రజలను, బానిసత్వం నుండి ఉద్ధరించడానికి పౌరస్వేచ్ఛను కల్పించడానికి ఏర్పాటు చేయబడే ప్రతి చిన్న కార్యక్రమం కమ్యూనిజమేనని తద్వ్యతిరేకులు నిర్వచిస్తున్నారు.

త్రివేంద్రంలో 14 వలంటీర్లను అరెస్టుచేసి విడిచివేశారు.

"స్టూడెంట్సు హంటు"

తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెస్ సూచించిన కార్యవిధానం ప్రకారం పని చేయుటకు తిరువాన్కూరు విద్యార్థి మహాసభ తీర్మానించింది, నెయ్యతింకారాలో 49 ఊరేగింపులు, ఏర్పాటు చేయబడ్డాయి. బహిరంగ సభలుకూడ ఏర్పాటు చేయబడ్డాయి. నేడు మంగాడా తాలూకాలో 7 ఊరేగింపులు ఏర్పాటు చేయబడ్డాయి. సంస్థానంలో శాంతి ఏర్పడేవరకు పాఠశాలలను బహిష్కరించుటకు విద్యార్థులు తీర్మానించుకొన్నారు.

త్రివేంద్రంలో హరిజననిధి అక్కౌంట్లు తణిఖీ చేసి 650 రూపాయలను ప్రభుత్వము వశంచేసుకొన్నది,

స్టేటుకాంగ్రెస్ 6 వ ప్రెశిడెంటయిన వాసుదేవన్‌పిళ్లెగారు 16 వ తేదీని అరెస్టు చేయబడ్డారు.

తిరువాన్కూరులో నిషేధింపబడిన "మళయాళమనోరమ" అనే పత్రిక కొచ్చిన్‌సంస్థానమునుండి ప్రకటింపబడుచున్నది.

కొత్తయ్యం జైలులో రాజకీయ ఖైదీలను అగౌరంగా చూచుచుండుటచే వారు నిరశన వ్రతం ప్రారంభించారని తెలుస్తోంది.

సంస్థానాలపై మహాత్ముని అభిప్రాయం.

"హైదరాబాదు సంస్థానంలో సంస్థ ఏర్పడకుండానే ప్రభుత్వం స్టేట్‌కాంగ్రెసును నిషేధించింది. అఖండ మేధావియగు అక్బరీహైదరీ (దివాన్) కూడ యింత తెలివితక్కువ పనిచేయడం శోచనీయం. సంస్థానాలలో చెలరేగుతూన్న ప్రజాఉద్యమాన్ని చూ[illegible]సంస్థానాధీశులు యిప్పుడైనా తమవైఖరిని మార్చుకొని బాధ్యతాయుత ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం ఉత్తమం, వారింకా నిర్బంధవిధానం సాగించడము నాకు చాలా ఆశ్చర్యంగా వుంది." అని [illegible]

చైనా సోవియట్ అధ్యక్షుడు

మా–సీ–యంగ్ బాల్య జీవితం

నేను 1893 లో పుట్టాను. మావూరు షో-షాన్, షియాంగ్‌టాన్ జిల్లా, హ్యూనాన్ రాష్ట్రం. మా తండ్రి ఒక పేద రైతు. అప్పు లెక్కువగా వుండడం చేత చిన్నప్పుడే సైన్యములో చేరవలసి వచ్చింది. చాలా కాలం సైన్యంలోనే పనిచేశాడు. వచ్చిం తరువాత నేను పుట్టాను. వ్యాపారం గట్రా ప్రారంభించి కొంత డబ్బు సంపాదించి మానాన్న మా భూములు మళ్ళీ కొన్నాడు.

మా కుటుంబ స్థితి

అప్పటికి మాకు 15 "మూ"ల భూమి వచ్చింది. మేమప్పటికి మధ్య తరగతి రైతుల మయాం. "మూ" అంటే యకరంలో 6వ వంతు. ఈ భూమి మీద సాలీనా మొత్తం కొంత డబ్బు నిలవచేసి కొన్నాళ్ళకి మానాన్న ఇంకో 7 "మూ"ల భూమి కొన్నాడు. దీనితో మా కుటుంబం ధనిక రైతుల హోదాలోకి వచ్చింది. మా పొలాల మీద రాబడి దీనితో హెచ్చింది.

కొత్తగా యీ భూమి కొన్న తరువాత మా తాత చచ్చిపోయాడు. మాకు ఇంకో తమ్ముడు పుట్టాడు. మొత్తం కుటుంబం మాత్రం 5 గురికి తగ్గలేదు మా తిండి పోను ఇంకా కొంత సాలీనా మిగిలేది.

మధ్య తరగతి రైతుగా ఉన్నప్పుడు మా నాన్న ధాన్యం వ్యాపారం చేసేవాడు. "ధనిక" రైతయిన తరువాత వ్యాపారం పెంచాడు. టైమంతా దీన్ని కోసమే ఎక్కువ వినియోగిం చాడు. పొలం పనిమీద ఒక పాలేరును పెట్టి మమ్మల్ని మా అమ్మనీ కూడ వ్యవసాయంలో పెట్టాడు. నేను 6 వ ఏటినుండే వ్యవసాయం పని ప్రారంభించాను. మా నాన్న కప్పుడు దుకాణం ఏమీ వుండేది కాదు. చిన్న రైతుల దగ్గిర ధాన్యం తక్కువకి కొని పట్నానికి ఎగుమతి చేసేవాడు. అక్కడి ధాన్యానికి ఎక్కువ ధర వచ్చేది. కుప్ప నూర్పుళ్ళ రోజుల్లో ఇంకో కూలీని పెట్టే వాళ్ళం. మొత్తం అప్పుడు ఏడు ప్రాణాలు బ్రతకవలసి వచ్చేది. మేం సంసార పక్షంగా తినే వాళ్ళం. ఎప్పుడూ భుక్తికి మాత్రం మా ఇంట్లో లోటుండేది కాదు.

విద్యా ప్రారంభం

నాకు 8 వ ఏడు వచ్చింది. మావూళ్లో ఉన్న ప్రైమరీ స్కూల్లో చేరి చదువు ప్రారంభించాను. పొద్దున్నా సాయంత్రం పొలంలో పని చేసే వాడిని పగలు పురాణాలు చదివే వాడిని. మా మేష్టరు దండ నీతి చతురుడు. కోప ధారి. కరుకుగా వుండేవాడు. పిల్లల్ని మాటి మాటికి తెగ బాదేవాడు. మా మేష్టారు ఒక రోజున నన్ను కొట్టారు. ఇంటి కొచ్చాక ఇంటి దగ్గిర మళ్లీ తగులు తాయని భయమేసి, ఆ రోజున బడిలోంచి అల్లాగే పట్నం దారిని పారి పోయాను. నా కప్పటికి పదో ఏడు. పట్నం ఎక్కడో లోయలో వుందని నా ఉద్దేశ్యం. తిరిగి తిరిగీ 3 రోజులు తిరిగాను. మా వాళ్లు వెతికి అప్పటికి పట్టుకుని ఇంటికి తీసుకెళ్లారు. ఇంతా చేస్తే నేను తిరిగిందంతా అక్కడే. గిరగిరా తిరిగాను. ఇంటికి 8 "లీ"ల కంటె దూరం పోలేదు. ("లీ" అంటే 3 ఫర్లాంగులు.)

ఇంటికొచ్చాక చిత్రం. మా నాన్న ధాటుకు కొంచం తగ్గింది. మామేష్టారుకూడా కొంచం జాగ్రత్తగానే ఉండే వారు. ఇది నా మొదటి జయప్రదమైన సమ్మె. బలే పని చేశానులే అనుకున్నాను.

ఇంటి వ్యవహారం అంతా నామీదే

నాలుగు అక్షరాలు రాగానే ఇంట్లో జమా ఖర్చులన్నీ వ్రాయమని అప్పగించాడు మా నాన్న. "అబాకస్" నేర్చుకోమని పట్టుపట్టాడు. రాత్రిళ్ల ఈ జమాఖర్చులు అన్నీ చూసేవాడిని. పని దగ్గర మా నాన్న మహా నిక్కచ్చిఅయిన వాడు. నేను కాళీగా కనిపిస్తే కస్సౌర చేసేవాడు. జమా ఖర్చులు పని అంతా అయిపోతే పొలం వెళ్ళమనే వాడు. మా నాన్నకి మహా కోపం. నన్నూ మా తమ్ముళ్ళనీ తెగ బాదేవాడు. తిండి తప్ప ఒక్క దమ్మిడీ అయినా చేతికిచ్చే వాడు గాడు. నెలకోమాటు మా నౌఖర్లకి మాంసం, గుడ్లు వండించి పెట్టే వాడు. నా కదీ లేదు.

మా అమ్మ మాత్రం, మహా ఇల్లాలు. తను తినే దాన్లో మాకు కూడా కాస్త పెట్టేది. మా నాన్న లేనప్పుడు దానం, ధర్మంచేసేది. ధాన్యం కరువైనప్పుడు, మా నాన్న లేకుండా చూసి బీద సాదలకి ధాన్యం కొలిచి ఇచ్చేస్తూండేది. మా నాన్నకి ధర్మం అంటే ఒళ్ల మంట. దీని మీద మాఅమ్మతో పోట్లాట జరుగుతూ ఉండేది.

యునైటెడ్ ఫ్రంటు

మా ఇంట్లో రెండు పార్టీలు. మా నాన అధికారవర్గం, ఒక్కడూ ఒకటి. నేనూ, మా అమ్మా, మా తమ్ముడూ కలసి వ్యతిరేక పక్షం. అప్పుడప్పుడు నౌఖర్లు కూడా మాతోటే కలిసే వారు. మా యునైటెడ్ ఫ్రంటులో, మళ్లా భేదాభిప్రాయా లుండేవి. ఏం చేసినా పరోక్షంగానే చెయ్యమని మా అమ్మ అనేది. ఉన్న ఉద్రేకం గబీలున ప్రదర్శించడం అధికార వర్గం మీద తిరుగుబాటు, వద్దనేది. అది చీనా సాంప్రదాయాలు కావనేది.

తిరుగుబాటు

నేనెప్పుడూ సోమరితనంగా వుంటానని భయభక్తులు లేవని నన్ను తిట్టేవాడు మానాన్న. పురాణాల్లోంచి అక్కడక్కడ ఆధారాలు చూపించి, పెద్దవాళ్ళ దయ దాక్షిణ్యాలు చూపించాలని నేను వాదించేవాడిని. నాకంటె తనకి మూడు రెట్లు ఎక్కువ యీడుందనీ, అందుచే, నాకంటె మూడు రెట్లు ఎక్కువ పని చేయాలనీ ఆయీడు వచ్చేటప్పటికి నేనూ అంత పని చేస్తానని మా నాన్నతో వాదించేవాడిని. అప్పటికి నాకు 13 వ ఏడు వచ్చింది. మా నాన్న చెప్పిన వాదమే ఆయనకు వ్యతిరేకంగా తిప్పి ఆయనను ఓడించేవాడిని.

అప్పటికి మా ముసలాయన డబ్బు బాగా సంపాదించాడు. రెండు మూడు వేలు డోలర్లు తణఖాల మీద ప్రజలకిచ్చాడు.

నాలోనూ అసంతృప్తి ఎక్కువయింది. మా కుటుంబంలో పోరాటం గతి తార్కికరీత్యా దినదినాభి వృద్ధి నందుతోనే వుంది అన్నట్లు. నా పదమూడవ యేట, మానాన్న కొందరిని మా యింటికి విందుకి పిల్చాడు. వాళ్ళ ఎదుట మాకో తగాదా వచ్చింది. "సోమరి. అప్రయోజకుడు" అని మానాన్న నన్ను వాళ్ళందరిలోనూ తిట్టాడు. నాకు కోపం వచ్చేసింది. ఒళ్ళు మండిపోయింది. మానాన్నని తిట్టేసి ఇంట్లోంచి పారిపోయాను. వద్దు నాయనా అని బతిమాలుతూ మా అమ్మ నావెంట బడింది. "వెనక్కి వస్తావారావా" అని కేకలేస్తూ మానాన్నా వెంటబడ్డాడు. నేను ఒక నీళ్ళగుంట ఒడ్డున నిలబడి "దగ్గిరకి వచ్చారంటే, ఇందులో దూకుతా"నని బెదిరించాను. వాళ్ళూ వీళ్ళూ వచ్చి తెట్ట[illegible] యుద్ధం) వద్దని చెప్పారు. నేను సాష్టాంగపడి రెండు కాళ్ళూ పట్టుకొని, క్షమాపణ వేడితే, ఊరుకుంటానన్నాడు మా నాన్న. నన్ను కొట్టనంటే నేను క్షమార్పణ వేడుకొని ఒక్క కాలే పట్టుకొంటానన్నాను. తగాదా సద్దుబాటు అయిపోయింది. నేను మెత్తగా ఉంటే, మానాన్న నెత్తెక్కుతున్నాడనీ, తిరగబడితే తగ్గుతున్నాడనీ కనుక్కున్నాను.

మానాన్న నిక్కచ్చియే ఆయన కొంప తవ్వింది. నాకు ఆయన మీద కోపంగా ఉండేది. ఇంటిలో నిజమైన యునైటెడ్ ఫ్రంటు ఏర్పడింది. నాలో లోపం కనుపించకుండా ఉండేటందుకు నేను ఎప్పటు పని అప్పుడు చేసేసి జాగ్రత్తగా ఉండడం మొదలెట్టాను. దీంతో నన్ను తిట్టేందుకు మానాన్నకి ఆస్కారం పోతుందిగా!

ఇతర గ్రంథాల పరిచయం

మా నాన్న రెండో క్లాసు ప్యాసయాడు. పద్దులు చూడ గలడు అంతే. మా అమ్మకి అక్షరమేనా రాదు. ఇద్దరూ రైతుబిడ్డలే. నేనూ మా యింటిలో పండితుడిని. పురాణాలు బాగా వచ్చుగాని అవి అంటే నాకు అసహ్యం. చీనాలో వీర గాధలంటే నాకు మహా ఇష్టం. అందులోనూ తిరుగుబాట్ల కథలంటే చెవి కోసుకునే వాడిని. నా చిన్నప్పుడు బళ్లో దొంగ చాటుగా, యూఫీ-ఛాన్; మా-యూఛాన్, ఫాన్-టాంగ్, సొన్‌కూ, సీ-యూ-షుల పుస్తకాలు చదివే వాడిని. మా ముసలి మేష్టారికి యీ నిషేధ గ్రంథాలంటే గిట్టేది గాదు. వెయ్యి కళ్ళతో కాస్తూండేవాడు. మేష్టారు దగ్గిరకు వచ్చే టప్పటికి ఏ పురాణమో దాని మీద పెట్టి వుంచే వాడిని. నాకు మల్లే చాలా మంది మా సావాసగాళ్లు కూడా మేష్టరి కళ్ళల్లో దుమ్ము కొట్టేవారు. ఆ కధలన్నీ కంఠతా పట్టేశాం. తరిచి తరిచి వాదించుకునే వాళ్లం. మా వూళ్లో ముసలి వాళ్ళందరికంటె నా కెక్కువొచ్చునీ కధలు. వాళ్ళకీ ఇవంటే ఇష్టమే పాపం. వాళ్లోకధ మాకు చెప్పేవాళ్లు. మేము వాళ్ళకోకధ చెప్పే వాళ్ళం. చిన్న తనంలో అందులోనూ గ్రాహ్యకం వచ్చే యీడున చదవడంవల్ల యీ కథలు నన్ను మార్చాయను కుంటాను.

చదువు చాలించాను

13 వ యేడు వచ్చిన తరువాత బడి మానేశాను. వ్యవసాయంలో పూర్తిగా దిగాను. పాలేర్లతో కూడా సమంగా పగలల్లా పని చేసే వాడిని. రాత్రి ఇంటికి వచ్చి జమా ఖర్చులు చూసేవాడిని. అయినా పురాణాలు తప్ప మిగిలినవి దొరికిన పుస్తకం అల్లా చదివే వాడిని. పురాణాలు చదువమని మానాన్న పోరేవాడు. దీనికి తోడు ఒక వ్యాజ్యంలో యీ పురాణంలో నుండి ఒక ఆధారం చూపించి మానాన్నని ప్రతిపక్షి ఓడించాడు. దీనితోటి ఆయన పోరు మరీ హెచ్చిపోయింది. నేను రాత్రిళ్ళు గదిలో తలుపులన్నీ మూసేసి (దీపం మానాన్నకి కనిపించకుండా) నా పుస్తకాలు చదువుకుంటూండే వాడిని. అందులో "షెన్-షిన్-వీ-యన్" (Words of warning) "మంద



మా–సీ–యంగ్ దంపతులు

లింపు మాటలు" అనే పుస్తకం అంటే నాకెంతో ప్రేమగా వుండేది. ఈలాగే, ఎందరో మితవాదులు వ్రాసిన పుస్తకాలు చదివాను. చీనాలో పాశ్చాత్య పద్ధతి ప్రారంభించాలనీ, రైళ్ళు, టెలిగ్రాములు, ఓడలూ-మొదలయినవన్నీ రావాలనీ వారు వ్రాసేవారు. ఇలాంటి పుస్తకాలన్నీ చదవడం దండగ అని మానాన్న అనేవాడు. ఆయనకు పనికివచ్చే పురాణాలు— ఎందుకూ? తన వ్యాజ్యాలలో సాయపడేందుకు; చదవమని చంపేవాడు.

జ్ఞానోదయం

నా పుస్తకాలు, వీరగాధలు అన్నీ చదవడం మామూలుగానే సాగించాను. ఈలా చదువుతోంటే ఈ కధలలో ఒక చిత్రం కనుపించింది నాకు. ఏ కధ చూచినా, సైనికుల్ని గురించో, ఉద్యోగుల్ని గురించియో, లేకపోతే గొప్పగొప్ప వాళ్ళను గురించియో ఉండేదిగాని! ఒక్క రైతు వీరుడిని గురించి ఒక కధ కూడా కనిపించలేదు. ఏమిటా! ఇది! అని రెండేళ్ళు ఆశ్చర్యపడుతూ ఆలోచించాను. ఈ కథలలో ఉన్న స్వభావాన్ని విడదీసుకున్నాను. భూము లెక్కువగా వుండి వాటిమీద తాము పనిచేయకుండా, ఇతరులచేత పనిచేయించే, సైనికులను, మహా ప్రభువులను స్తుతించేవే ఈ కధలని తెలుసుకొన్నాను.

మానాన్నకి చిన్నప్పటి నుండీ, దైవభక్తి ఉన్నవాడు కాడు. మా అమ్మ మాత్రం బుద్ధ భగవానుని ప్రార్థించేది. మా అందరికి దైవ భక్తి నూరిపోసింది. నా తొమ్మిదవ ఏట మా అమ్మతో కూడా మా నాన్న భక్తి రాహిత్యాన్ని గూర్చి ఆలోచిస్తూండే వాడిని. మానాన్నకి భక్తి ప్రబోధం చేసేందుకు ఎంతో ప్రయత్నించే వాళ్ళం. కాని వృధా అయేది. మమ్మల్ని తిట్టే వాడు. వినుగెత్తి మేము ఊరుకున్నాం.

చదవడం సాగించిన కొద్దీ నాకూ మత విశ్వ వదలడం-మంచీ చెడ్డా విమర్శించు కోవడం, అలవాటు అయాయి. ఇది చూచి మా అమ్మ నన్ను కూకలేసేది. మా నాన్న మాత్రం ఏమీ అనేవాడు కాదు. ఒకనాడు డబ్బు వసూలు చేసుకొచ్చేందుకు మా నాన్న వెడుతూంటే పులి ఒకటి అడ్డం వచ్చింది-దేవుడిని కొలవకపోయినా దేవుడి కెంత దయ వుందీ! పులి నోటిలో నుంచి బతికాను, అని ఆశ్చర్యపోయి, అప్పటినుంచి, అప్పుడప్పుడు ధూపాలు, దీపాలు దేవుడికి వెలిగించడం మొదలెట్టాడు. నాకు దైవ భక్తి పోతూంటే మాత్రం ఏమీ అనేవాడు కాదు. ఆయనకూడా, తనకు చిక్కులు వచ్చినప్పుడే దైవ ప్రార్థన చేసేవాడు.

"మందలింపు మాటలు" అనే పుస్తకం నాకు విద్యాసక్తిని తీవ్రం చేసింది. పొలం పనిలో కూడ ఆరితేరాను. అందుచే చదువుకి మా నాన్న ఒప్పుకోలేదు. దానిమీద [illegible] దెబ్బలాడు కున్నాం. నేను ఇంటి దగ్గిరనుంచి లేచిపోయాను. పనిలేని ఒక లా విద్యార్థి దగ్గిర ఆరు నెలలు చదువుకున్నాను. తరువాత ఒక చీనా పండితుడి దగ్గిర కొన్నాళ్లు శాస్త్రాలు, నేర్చుకొన్నాను. ఇతర పుస్తకాలు వ్యాసాలు కూడ చదివాను.

నాలో మార్పు

ఒక రోజున ఒక సంగతి జరిగింది. అది నా జీవితాన్నంతా మార్చేసింది. మేము అలా చదువు కుంటూండగా, ఒక నాడు కొందరు చిక్కుడు గింజల వర్తకులు చాంగ్‌షాన్ పట్టణం నుంచి వెనక్కి వచ్చేస్తూన్నారు. అందరూ [illegible]వేం? అని అడిగాం మేము. [illegible] తిరుగుబాటు జరుగుతోంది. [illegible] పారి తున్నాం అని వాళ్ళ [illegible].

ఆ [illegible] సంవత్సరం [illegible] కరువు ఒకటొచ్చింది. ఛాంగ్ షాన్‌లో [illegible] జనం మాడిపోతున్నారు. [illegible] మహా ప్రభూ!" అని గవర్నరు [illegible] కొందరి ద్వారా ఒక మనవి పంపుకున్నారు. "[illegible] ఎందుకు లేదు? పట్టణంలో [illegible] న్నాయో చూడండి! నామట్టుకు [illegible] వుంచి" అని గవర్నరు [illegible]. వెళ్ళిన వాళ్ళొచ్చి గవర్నరన్న [illegible] నాలుగూ ప్రజలతో చెప్పారు. ప్రజలు [illegible] మీటింగు పెట్టుకున్నారు. [illegible] చేశారు. అంతా కట్టగట్టుకొని [illegible] జండా పీకిపారేసి గవర్నర్ని [illegible]. తరువాత మంత్రి వచ్చి వాళ్ళకేదో మేలు చేస్తానని చెప్పాడు. అప్పుడు చీనా, రాణీ రాణీదవేయు, ప్రజలపై యీ మంత్రికి అభిమానం ఉందని చెప్పి, అతన్ని తీసేసింది. తిరుగుబాటును అణచేటందుకు సేనలు పంపించారు. కొత్త గవర్నర్ని వేశారు. తిరుగుబాటు నాయకులను ఖైదు చేశారు, కొందరిని దారుణంగా నరికేశారు. ఇకముందు తిరుగుబాటు చేసేవాళ్ళకు హెచ్చరికగా, వాళ్ళ తలలు తీసి గడలకు వ్రేలాడ దీశారు.

ఈ ఘటనను గూర్చి మా బడిలో చాలా కాలం చర్చించాం. చాలామంది విద్యార్థులకు ఈ తిరుగుబాటుదార్ల మీద సానుభూతి ఉంది. కాని అది ఊరికే మధ్యవర్తులకు ఉండే సానుభూతి వంటిదే. నాకు మాత్రం ఆ ఘటన మరుపుకు రాలేదు. తిరుగుబాటు దార్లందరూ మావంటి మామూలు రైతులు. వాళ్ళని ప్రభుత్వము దారుణంగా హింసించింది. అది చూచే సరికి నా హృదయం మారింది.

నాలో మార్పుకు కారణాలు

చీనాలో అప్పటికే పేరుగాంచిన కీ-లో-హీ, అనే ఒక రహస్య సంఘం ఉంది. కొద్ది కాలంలోనే యీ సంఘానికీ ఒక జమీందారుకీ ఒక దెబ్బలాట వచ్చింది. కోర్టులో దావాచేసి, తన పక్షం తీర్పు చెప్పించుకొన్నాడు జమీందారు. కీ-లో-హీ పార్టీ వాళ్ళు లొంగక, గవర్నమెంటు మీద, జమీందారు మీదా కూడా తిరగబడి కొండలలోకి పారిపోయారు అక్కడ మంచి కోటలు కట్టుకొన్నారు. వాళ్ళ మీదకి సైన్యాలు పంపించింది ప్రభుత్వం. జమీందారు వాళ్ళమీద అపనిందలూ [illegible] ప్రారంభించాడు. తిరుగుబాటువాళ్ల [illegible] పాంగ్ అనేవాడు, తిరుగు[illegible] తిరుగుబాటుదార్లు ఓడిపో[illegible]. నాయకుడు పారిపోయాడు. ఆఖరికి అతనిని కూడా పట్టుకొని ప్రభుత్వం అతని తలను తీసేసింది. కాని మా విద్యార్థుల దృష్టిలో మాత్రం అతనొక వీరాధివీరుడు. అందరికీ ఆ తిరుగుబాటు పట్ల అభిమానం కలిగింది.

మా జిల్లాలో ఆ మరుసటి సంవత్సరం పంటలింకా రాలేదు. ఉన్న ధాన్యం అయిపోయింది. తిండి కరువొచ్చింది. ధనిక రైతులను ధాన్యం అడిగారు. "డబ్బివ్వకుండా ధాన్యం తినేయండి" అనే మూమెంటు లేవదీశారు. మా నాన్న ధాన్య వర్తకం చేస్తున్నాడుగా! యీ కరువులో కూడ పల్లెటూళ్ల నుంచి పట్నానికి ధాన్యం ఎగుమతి చేస్తున్నాడు. పేదవాళ్లు కొందరు ధాన్యం దారిలో దోచుకున్నారు. మా నాన్న మండిపడ్డాడు. నాకు మాత్రం మా నాన్న మీద సానుభూతి కలగలేదు. గ్రామస్థులు చేసిన విధానం కూడా తప్పు అని మాత్రం అను కొన్నాను.

నాలో మార్పుకు ఇంకో కారణం కూడ వుంది. మా బడిలో ఒక మేష్టారుండేవాడు ఆయనకు బౌద్ధమతం అంటే నచ్చేది కాదు. దేవుడు దేవాలయం పనికిరాదనీ, దేవాలయాన్ని విద్యాలయం క్రింద మార్చాలనీ బోధిస్తూండే వాడు. ఈ వాదం నాకు నచ్చింది. మా మేష్టారుని గురించి విపరీతంగా చెప్పుకునే వాళ్లు ప్రజలు.

ఈ ఘటనలన్నీ ఒక దాని తరువాత ఇంకొకటి వచ్చాయోమో అసలే తిరుగుబాటు స్వభావం అవడంచేత, నాలో స్థిరంగా పాతుకు పోయాయి. ఈ రోజులలో నేను ఒక కరపత్రం చదివాను. చీనాను ఖండ ఖండాలుగా చేసి ఒక్కొక్కటి ఇతరులు దానినుండి చీల గొడుతున్నారనే దానిలో వ్రాయబడి ఉంది. "అకటా! చీనా పతనమైపోయిందేమో!" అనే వాక్యంతో ప్రారంభ[illegible]. జపాను వశపరచు కోవడం, ఇండో చీనా, బర్మాలలో చీనా అధికారం నాశనం కావడం మొదలయినవన్నీ వ్రాసాడు అందులో. ఇది చదివేసరికి నాలో రాజకీయ చైతన్యం బయలుదేరింది. చీనా గతి ఏమవుతుందా? అని ఆలోచన, నిరాశ బయలుదేరాయి. ప్రతి మనిషీ చీనాను రక్షించడానికై నడుం కట్టాలని గ్రహించాను.

ఉన్నత విద్య

మా నాన్న కెప్పుడూ వ్యాపారం గొడవే. నన్ను తానెరిగియున్న ఒక బియ్యపు కొట్టుమీద పని నేర్చుకునేందుకు పెట్టాలను కొన్నాడు. పని బాగానే ఉంటుందనుకొని సరే నన్నాను. ఇంతలోనే కొత్త స్కూలొకటి పెట్టారని విని మా నాన్న వద్దంటున్నా వెళ్లడానికి నిశ్చయించు కున్నాను. మా జ్ఞాతి ఒకడు ఆ స్కూల్లో జేరాడు. ఆ స్కూలులో శాస్త్రాలు చెప్పే నియమం లేదనీ, పాశ్చాత్య విజ్ఞానాన్ని గూర్చి ఎక్కువ చెప్పుతారనీ, కొత్త పద్ధతుల మీద స్కూలు నడుపురనీ వాడు చెప్పాడు.

వాడితో కూడా నేనూ వెళ్లిపోయి ఆ స్కూలులో చేరాను. ఆ స్కూలు షియాంగ్-షియాంగ్ జిల్లా వాళ్ళ కొరకే ననుకొని, నేనూ ఆ జిల్లా వాడినే అని ముందు అబద్ధం చెప్పి చేరి పోయాను. అందరికీ చేరేందుకు వీలుందని తరువాత తెలిసి, మా ఊరు మా జిల్లా నిజం అంతా చెప్పాను. తిండి, అద్దె, చదువుకి కావలసిన ఇతర సామాన్లకి మొత్తం అన్నిటికీ, 5 నెలలకి, 1400 కాసుల్లు కట్టాను. ఈ చదువు మూలాన్ని పెద్ద ఉద్యోగం చేసి ఎక్కువ డబ్బు సంపాదించడానికి వీలుంటుందని నలుగురూ నచ్చ చెప్పితే సరేనని మా నాన్న అఖరికి అంగీకరించాడు. నా కప్పటికి 16 వ ఏడు. మా యిల్లు విడిచి 50 "లీ"ల దూరం వెళ్లడం అదే మొదటి సారి నాకు.

ఈ స్కూలులో న్యాచురల్ సైన్సు మొదలయిన కొత్త విషయాలన్నీ చదువు కున్నాను. అన్నట్లు ఒక సంగతి, ఈ స్కూల్లో ఒక మాస్టరు జపాన్‌లో చదువుకొని వచ్చాడు. ఆయన దొంగ వేషాలు వేసేవాడు. మే మది పూర్తిగా తెలుసుకొన్నాం. ఆయనని అస్తమానం "దొంగ విదేశీ దెయ్యం" అని ఏడిపించే వాళ్ళం.

ఆ బడిలో చదువుకొనే వాళ్ళందరూ పెద్ద జమీందారుల పిల్లలు, మంచి ఖరీదైన గుడ్డలు కట్టేవాళ్ళు. ఇల్లాంటి బడిలోకి తమ పిల్లల్ని బహూ కొద్దిమంది రైతులే పంపగలిగేవాళ్ళు. అంతమంది పిల్లలను నేనంతవరకూ ఎక్కడా చూడలేదు. నా గుడ్డ లంతఖరీదైన వెప్పుడూ కావు. ఒక చొక్కా, ఒక లాగూ మాత్రం ఖరీదైనవి ఉండేవి. మిగతా గుడ్డలన్నీ నాకు చినిగిపోయినవీ పాతవీ ఉండేవి. మేష్టర్లే గౌనులు వేసుకొనేవాళ్ళు. విదేశ భూతాలు విదేశీ గుడ్డలే వేసుకొనేవాళ్లు. నేను చినుగు గుడ్డలు వేసుకోవడం చేత, చాలామంది గొప్పవాళ్ళ పిల్లలు నన్నుచూచి అసహ్యించుకొనేవారు. అయినా వాళ్ళల్లో కొందరితో నాకు సావాసం కలిసింది. అందులో ఇద్దరితో మరీ స్నేహం ఎక్కువగా ఉండేది. వారిలో ఒకడిప్పుడు సోవియట్ రష్యాలో పెద్ద రచనా కారుడుగా వున్నాడు.

నన్ను వాళ్ళందరూ అసహ్యించు కొనేటందుకు ఇంకో కారణం కూడా ఉంది. నేనా జిల్లా వాడిని కాను. అందులోనూ కొంత [illegible] ఉండేవి. వీళ్ల ఉత్తర[illegible] దక్షిణపు తాలూకాలూ, మధ్య [illegible] విడిపోయారు ఉత్తరాది వాళ్ళకీ [illegible] ఎప్పుడూ దెబ్బలాట జరుగుతూండేది. నేను ఇతర జిల్లా వాడి నవడం చేత ఎటూ ఉండేవాడిని కాను. ఈ కారణంచేత ముగ్గురూ కూడా నేనంటే అసహ్యించుకొనే వారు. నాకేమిటో ఎప్పుడూ బెంగగా ఉండేది.

రాజకీయ జ్ఞానాభి వృద్ధి

నేను బడిలో బాగా వుండేవాడిని. మా మేష్టర్లు నన్ను బాగా ప్రేమించేవారు. అందులోనూ శాస్త్రాలు చెప్పే మాష్టరు ప్రాణం ఇచ్చేవాడు. నేను ఈ [illegible] బాగా వ్రాసే వాడిని. యీ [illegible] వ్రాసినా, శాస్త్రాలంటే మాత్రం నాకు నచ్చేది కాదు, మూజ్ఞాతి అన్నానే వాడు నాకు రెండు పుస్తకాలు పంపాడు. ఒకటి "Journal of the New people" "నూత్న మానవ ప్రకాశిని". దీని సంపాదకుడు లియాంగ్-చీ-చో. ఇవి కాంగ్-యూ-వీ యొక్క సంస్కరణవాద ఉద్యమాన్ని బోధించేవి. కాంగ్-యూ-వీ,ని, లియాంగ్-చీ-చోని దేవుడిలాగ చూచేవాడిని నేను. ఈ పుస్తకాలు పంపినందుకు మావాడు ఎంతో అభివృద్ధి కారకుడనుకొని మెచ్చుకొనే వాడిని. ఆఖరికి 1325—27 లో జరిగిన విప్లవంలో దౌర్భాగ్యుడు రీ—అక్షనరీ అయిపోయాడు.

"దొంగ విదేశీ దెయ్యాన్ని" (జపాను నుంచి వచ్చిన మేష్టరు) చూసి మా బడిలోని పిల్లలు [illegible] అసహ్యించుకునే వాళ్లు. ఆయన పద్యాలు పాడే టప్పుడు నా కెంతో సరదాగా వుండేది. ఆయన ఇంగ్లీషూ, సంగీతం చెప్పేవాడు. ఆయన పాటలో యల్లో సముద్రపు యుద్ధాన్ని గూర్చి ఒకటి ఉండే[illegible] చరణాలింకా నాకుకొన్ని జ్ఞాప[illegible]

వెనుక రష్యాను జయిం[illegible] గొప్పను [illegible] ఆయన [illegible] ఉండేది. జపా[illegible] నాకు తెలియ[illegible] కంతకీ [illegible] ఈయ[illegible] అంతే[illegible]

దేశమంతా జయప్రదంగా జరిగిన రైతు దినోత్సవం



జమీందార్లు కాంగ్రెసు [illegible] లను లొంగ దీయటానికి [illegible] చేస్తున్నారు.

రైతుదినోత్సవం

1-9-38 వ తేదీని దేశంలో అన్నిరాష్ట్రము [illegible] రైతు దినోత్సవం [illegible] జరిగింది.

[illegible]

[illegible] అన్నిజిల్లాల లోను సభలు, [illegible] భివృద్ధిననుసరించి భూమిశిస్తు విధానం మార్పు చేయివలసినదని, రైతుల ఋణములన్నీ రద్దు చేయవలసినదనీ; నీటితీరువాయి రేట్లు తగ్గించ వలెనని తీర్మానము లంగీకరించ బడ్డాయి. లాహోరులో జరిగిన బహిరంగసభలో సైనిక బిల్లును వ్యతిరేకిస్తూ పురోకతీర్మానం చేయబ [illegible] భలో పంజాబు సోషలిస్టు నాయకు పి. యల్. బేదీగారిని, మరికొందరు [illegible] ను పోలీసులు లాఠీలతో కొట్టి, [illegible] ఎరస్టు చేశారు.

సంయుక్తపరగణాలు

కరాచీ, ఫెయిజ్‌పూర్ కాంగ్రెసులలోను, కొమిల్లాలో జరిగిన అ. భా. రైతు మహాసభ లోను ఆమోదించబడిన రైతుల కనీసవు హక్కులను బలపరుస్తూ, సంయుక్తపరగ ణాలయందలి ప్రతిజిల్లాలోను బహిరంగసభలు జరిగాయి.

బీహార్

ఈరాష్ట్రంలో మొత్తం 500 గ్రామాల్లో రైతుల సభలు జరిగాయి. ప్రతిసభలోను జమిం దార్లతో కాంగ్రెసు మంత్రివర్గంచేసుకొన్న ఒడిం బడికను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానములు [illegible]. షాహాబాద్ జిల్లాలో 10,000 [illegible]

[illegible]

సుమారు 10,000 మంది రైతులు ఎర్రి జాతీయపతాకాలతోను అస్సాం [illegible] నేక గ్రామాలనుంచి రైతులు [illegible] శాసనసభాభవనం ఎదుట [illegible], బహిరంగ [illegible] ఖండిస్తూ [illegible] నిందురాయి [illegible] బిల్లును [illegible] [illegible] నింది. [illegible] కాంగ్ర [illegible]

బెంగాల్

స్థానిక రైతు సంఘ [illegible] ప్రజా సమితులయొక్క, [illegible] పార్టీయొక్క, [illegible] ర్మిక [illegible] అనేక జిల్లాల్లో [illegible] పులు జరిగెను. భూమి శిస్తు సగము [illegible]. జమీందార్లు రైతులపై చేస్తున్న [illegible] యములను అరికట్టుట. రైతుల ఋణం రద్దుచేయుట. నీటి తీరువాయి తగ్గించుట మొదలైన కోర్కెలతో తీర్మానము లామోదించబడ్డాయి.

ఒరిస్సా.

రైతులు జమీందార్లకు చెల్లించే అక్రమ వసూళ్ళు మానపలెనని, మంత్రి వర్గంచే ఆమో దింపబడిన రైతాంగపు బిల్లులు రెంటిని గవ ర్నరు, వైస్రాయి నిరాకరిస్తే కాంగ్రెసు మం త్రులు రాజీనామా ఈయవలెనని మొదలైన తీర్మానములు అనేక సభలలో ఆమోదించ బడ్డాయి. జనాపూర్‌లో జరిగిన సభకు 40,000 మందికి పైగా రైతులు హాజరయ్యారు. సభా కృష్ణచౌదరి, సారంగధర దాసు మొదలైన సోషలిస్టు, సంస్థాన ప్రజా నాయకులు దూర శ్రవణ యంత్రముల సహాయంతో ఉపన్య సించారు.

ఆంధ్ర

ఉత్తర—దక్షిణ విశాఖజిల్లాలలోను, గోదా వరి జిల్లాలోను, కృష్ణా, గుంటూరు, నెల్లూరు మొదలైన జిల్లాలోను రైతు దినోత్సవం దిగ్వి జయంగా జరిగింది. ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘంవారు ప్రకటించిన రైతాంగపు కనీసపు కోర్కెలను బలపరుస్తూ, త్వరలో ఎస్టేటు ల్యాండ్ అక్టు సవరణ చట్టం తీసుకు రావలసిన [illegible] కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరుతూ తీర్మా నము లామోదించ [illegible] బడింది.

[illegible]

తూర్పు పశ్చిమ ఖండేషు జిల్లాల (మహా రాష్ట్రం)లోను, సూరత్, అహమ్మదాబాద్ జిల్లా లలోను జరిగిన సభలలో బొంబాయి రైతాంగ బిల్లును ఖండిస్తూ తీర్మానములు చేయబడ్డాయి బొంబాయి, అహమ్మదాబాద్ నగరములలో బ్రహ్మాండమైన కార్మికుల ఊరేగింపులు బహిరంగసభలు జరిగాయి. రైతాంగపు కనీ సపు కోర్కెలను ఆసభలలో బలపరుస్తూ తీర్మా నములు ఆమోదించబడ్డాయి.

మధ్యపరగణాలు.

కాంగ్రెసు మంత్రివర్గమువారు త్వరలో ప్రతి పాదించనున్న రైతాంగపు బిల్లును, ఋణ [illegible] రబిల్లును గురించి మధ్యపరగణాలలో అనేకజిల్లాలలో జరిగిన సభలలో తీర్మానములు చేయబడ్డాయి. నాగపూర్‌లో జరిగిన సభలో రూయికర్ (కార్మికనాయకుడు), దండేకర్, మరాఠీ మొదలైన ప్రముఖులు ఉపన్యసించారు.

సింధు

తంషోజాం, బనో అనే రెండు ప్రదేశాలలో రైతుదినోత్సం జరిగింది. అ.భా. రైతుసంఘం వారి తీర్మానములు ఆమోదిస్తూ ఉపన్యాసములు చేయబడ్డాయి.

గుజరాత్

మండలీ మంగ్రోల్ తాలూకాలనుండి అసం ఖ్యాకులైన రైతులు, కూలీలు పరపత్ అనే గ్రామంలో సమావేశమై, జమీందార్లకు శిస్తు చెల్లించకుండా సత్యాగ్రహం చేయవలెనని నిశ్చయించు కున్నారు. 60 గ్రామాలనుంచి రైతులు, కూలీలు 27 మైళ్ళనుండి బురదలో నడిచివచ్చి, సభకు హాజరయ్యారు. ఇందూ లాల్ యాగ్నిక్, పంగార్కర్ గారలు తప్ప సభలో ఉపన్యసించినవారంతా రైతులు, కూలీలే.

*

పంజాబ్ రైతులపై హింసా విధానం

లూధియానా జిల్లా కాంగ్రెసు కమిటీవారి యాజమాన్యమున "మాలెర్ కొట్లా" అనే గ్రామంలో రైతు మహాసభ జరిగింది. దానికి అధ్యక్షత వహింపనున్న సర్దార్ దూర్దిత్ సింగు గారిని తోవలో పోలీసులు ఎరస్టు చేశారు. సర్దార్ హరినామ్ సింగుగారి అధ్యక్షత క్రింద సభ ప్రారంభ మయింది. వెంటనే ఇది అక్రమ సంఘమని ప్రకటించి, పోలీసులు అనేక మంది [illegible] లాఠీ [illegible] చేశారు.

[illegible] సింగుగారికి 6 నెలల కఠిన శిక్ష [illegible]

పంజాబ్ షాహుకార్ల సంఘ [illegible] హక వర్గం ముల్తాన్‌లో సమావేశమై పంజాబ్ ప్రభుత్వంపై శాసనోల్లంఘనం చేయాలని తీర్మా నించింది.

సరిహద్దులో సత్యాగ్రహం

సరిహద్దు రాష్ట్రంలో తోరూ నవాబ్‌పై రైతులు ప్రారంభించిన సత్యాగ్రహో [illegible] తీవ్రంగా సాగుతోంది. తొలగింపబడిన రైతులు భూములను తిరిగి ఆక్రమించు కొంటున్నారు. ఇంతవరకూ మొత్తం 600 మందిని పోలీసులు ఎరస్టు చేశారు. అ. భా. రైతు సంఘంవారు సరిహద్దు పరిస్థితులను గూర్చి విచారించుట కొక ఉపసంఘాన్ని నియమించింది.

గుజరాత్‌లో భూస్వాముల హడావిడి

ఒకవైపు రైతు సంఘ ప్రతినిధులంతా బొంబాయి రైతాంగపు బిల్లు అనేక విషయా లలో భూస్వాములకే అనుకూలంగా ఉన్నదని ఆందోళన చేస్తూంటే, గుజరాత్ భూస్వాములు కాంగ్రెసు మంత్రి వర్గాన్ని ఇంకా తమ వైపుకు లాక్కొనుటకు యీ బిల్లులో సోషలిస్టు, కమ్యూనిస్టు భావాలు యిమిడి ఉన్నవని హడా విడి చేస్తున్నారు.

యు. పి. లో కూడా

జమీందార్లతో ఒడంబడికయా?

అ. భా. కాం. వర్కింగ్ కమిటీ సభ్యులతో యు. పి. జమీందార్ల సంఘ నాయకులైన ఛత్తారీ నవాబ్ మొదలైనవారు రైతాంగపు బిల్లులో మార్పులు చేయించుటకు వచ్చే వారంలో రాయబారములు నడుపుటకు నిశ్చ యించు కొన్నారు.

*

మంటాడ కరణంగారి నిరంకుశత్వము

10-9-38 వ తేదీని ప. కృష్ణాజిల్లా కాం గ్రెసు కమిటీ వారిచే నియమింపబడిన లంచ గొండితన నిర్మూలన సంఘంవారు సాక్ష్యము పుచ్చుకొనుటకు మంటాడ అనే గ్రామము వెళ్ళారు ఆగ్రామ ప్రజలు చాలాబీదవారు. [illegible] కుటుంబములు కూరగాయలు [illegible] యితర గ్రామములందు అమ్ముకొ [illegible]. వేసంగిలో తమకున్న [illegible] ఎకరంలో కుంటలు త్రవ్వి, ఆనీటితో [illegible] వగయిరా కాయకూరలు పండించుకొంటారు. కాలువ నీటితో వారికి అవసరంలేదు. అయినప్పటికీ ఆగ్రామ కర్ణం గారు కాలువవచ్చిన తరువాత ఆకాలువనీటిని వారు ఉపయోగించు కొంటున్నారని తమకు యిష్టంలేనివారిపై 6 వ సెక్షన్ క్రింద రిపోర్టు చేయుట మామూలు. ఈరిపోర్టు పైఅధికారులు నమ్మి పెనాల్టీలు విధించుట పరిపాటైనది. కరణం గారికి 3 లేక 4 రూపాయలు, 1, 2 [illegible] సమర్పించుకొంటే యీ బాధ ఉండదు. గ్రామప్రజలకు వ్యవహారజ్ఞానం లేక పోవుటచే కరణంగారి నిరంకుశత్వానికి మేర లేదు. కొందరు [illegible] చేతిలో ఉంచుకొని [illegible] జాదగాంధ్రి వద్ద కల్నములు పొందు చున్నారని వినుచున్నాము. ఈసం వత్సరము ఆయకట్టులో చేర్చబడని భూములకు నీటి దరఖాస్తుల గడుపు ఆగస్టు మాసాంతము వరకు పొడిగించబడినది. కాని, యీవిషయం గ్రామస్థులకు తెలియకపోవుటచే, తనకు కొంత కట్నం చెల్లించిన నీసు సప్లయి చేయిస్తానని కరణంగారు ధబ్బు వసూలు చేశారు.

ఈ విషయాలన్నీ బహిరంగ సభలో ప్రజలు చెప్పుకున్నారు.

ఇంత బహిరంగంగా సాగుతూన్న అత్యా చారమును పై అధికార్లు యికనైనా గుర్తించి అట్టి ఉద్యోగులను డిస్మిసు చేయుట కనీస ధర్మం.

పుల్లూరు కరణంగారి అక్రమాలు

బెజవాడ తాలూకా, పుల్లూరు గ్రామంలో గ్రామ కరణంగారికి రైతులు జమీందారీ శిస్తుతో సహా రూపాయకు అర్ధణా చొప్పున మామూ లివ్వాలి. ఈయనే అల్వారావుపేట బాబుగారి (జమీందారుగారు) గ్రామ వ్యవహారములన్నీ చూస్తూ ఉంటారు. రైతు చేలో జమీందారు ఏజంటుచే ఒక తాడి కొట్టించబోగా రైతులు వీల్లేదన్నారు. వారి మీద కర్ణంగారు కేసు పెట్టించి, రాజీ అనేపేరుతో 43 రూపా యలు తీసుకొని, కేసు తీసివేయించాడు. ఇద్దరు రైతులు తగవులాడు కొంటే, ఒకని పక్షం వహించి రెండవ వానివద్ద 50, 60 రూపాయల చొప్పున తీసుకుంటాడు. ఈయకపోతే, కేసు పెట్టిస్తానని బెదరిస్తాడు. [illegible] యక బీద రైతులు భయపడి ఒప్పుకుంటారు. జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ నుంకర సూర్యనారాయణ గారికి 18-8-38 వ తేదిని మైలవరం మకా ములో యీ విషయాలను గురించి రైతులు విన్నవించుకోగా, వారు పుల్లూరు కర్ణంగారి వ్యవహారాన్ని గురించి జిల్లా కలెక్టరుగారికి వ్రాశారు. ఆకేసు తహసీల్ దారుగారి విచార ణకు వచ్చింది. సెప్టెంబరు 8 వ తేదీని బెజ వాడలో మొదటి వాయిదా. కాని, విచారణ ప్రారంభం కాలేదు. సెప్టెంబరు 15 వ తేదీకి కొండపల్లిలో వాయిదావేశారు. ఈలోగా జమీం దారుగారు పుల్లూరు వచ్చి రైతులను సాక్ష్యం యీయవద్దన్నారు. 13 వ తేదీని కొండపల్లి పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగారు యిద్దరు రైతు లను పిలిపించి, రైతులమీద 144 వ సెక్షను విచారణను పచ్చినదనిన్ని, రైతులు పోలీసు జవాన్లతో కలిసి 15 వ తేదీని (వాయిదానాడు) నూజివీడు వెళ్ళి జమీందారు గారితో మాట్లాడ వలెనని చెప్పాడు. కాని, రైతులు 144 వ సెక్షను మాట అబద్ధమని గ్రహించి వెళ్ళలేదు.

14 వ తేదీరాత్రి పుల్లూరు శివారు చిలుకూరి వారి పాలెంలో రైతుల సభ జరిగింది. జిల్లా రైతు సంఘ కార్యదర్శి, సహాయ కార్య దర్శులు అనుమర్లపూడి వెంకట సీతారామా రావు, పామిరెడ్డి వెంకట సుబ్బారావు రెడ్డి గారలు, అం. [illegible] కాంగ్రెసు కమిటీ సభ్యులు గుంటక పుల్లా [illegible] అనుమళ్ళ సుబ్బారెడ్డి గారు రైతులకు [illegible] దవేస్తూ సభలో ఉపన్య సించారు. లంచగొండి [illegible] నిర్మూలనమునకు రైతులు సంసిద్ధు [illegible] 15 వ తేదీని జమీం దారుగారు తమ కాలులో గుమాస్తా నారాయణ సింగుగారిని పంపి, పెద్ద కాపులను అకారుతో నూజివీడు తీసుకు రమ్మన్నారు. కారు వచ్చే సరికి పుల్లూరు నుండి కొండపల్లి విచారణకు పోవడానికి బస్సు యెక్కబోయే రైతులను వెళ్ళవద్దనీ, కరణంగారిపై సాక్ష్యం చెప్పవద్దనీ, జమీందారుగారు రమ్మన్నారనీ నారాయణసింగు గారు చెప్పారు. కాని, రైతులువినక కొండపల్లి విచారణకు వెళ్ళారు.

విచారణ ఆరోజు కూడా జరుగలేదు. సెప్టెం బరు 22 వ తేదీకి పుల్లూరు దగ్గర మైలవరం మకాంకు వాయిదా వేశారు.

గంగోలు ఎస్టేటులో రైతుల కడగండ్లు

తూ. గోదావరి జిల్లా, ఏజన్సీ పోలవరం తాలూకాలో గంగోలు ఎస్టేటు జమీందారుగారు రైతులను పెట్టే బాధలు అనుభవిస్తూన్న ఆ ప్రజలకు, ప్రభుత్వానికీ, ప్రజా సంస్థలలో పనిచేసే పలువురు ప్రజలకు తెలిసినవే. ఈ ఎస్టేటు స్వంత శేరీలకు పుట్టిల్లు—నిర్బంధా లకు నిలయం—వెట్టిచాకిరీలకు పెట్టింది పేరు.

ప్రభుత్వ జమీందారీ విచారణ కమిటీ ఎదుట 18-1-38 వ తేదీని జాస్తి చంద్రన్న అనే ఒక పేద రైతు, కారుమూరి లక్ష్మీకాంతమ్మ అనే ఒక దిక్కుమాలిన స్త్రీ తమ బాధలను ఎస్టేటు యందలి యితర రైతుల బాధలను వెల్లడిం చారు. సాక్ష్యం పూర్తి అయి యిండ్లకు పోతే పలు విధముల జమీందారుగారు తమ్ము బాధిస్తా రని ఆ సాక్ష్యంలోనే చెప్పారు. దానిపై, రివెన్యూ మంత్రిగారు వీరికి తగు రక్షణ ఇస్తూ విచారణ చేయవలసినదని జిల్లా పోలీసు సూప రెంటెండెంటు గారికి ఆరోజునే వ్రాశారు. ఏమ్మట పోలీసు సబ్ ఇనస్పెక్టరు గారొకరు ఆ గ్రామములకు వెళ్ళి విచారణ చేసి వెళ్ళి పోయారు, కాని, ఫలితం ఏమీ తెలియదు.

తరువాత, సదరు సాక్షి లక్ష్మీ కాంతమ్మను చేలోనుంచి యీడ్పించి, చేసిన దౌర్జన్యం "నవశక్తి"లో ప్రకటించ బడిన విషయం పాఠకు లకు ఎరుకయే.

16-9-38 వ తేదీని రివెన్యూ మంత్రిగారు పోలవరం తాలూకా సంచారానికి వచ్చినప్పుడు ఎస్టేటు రైతులెల్లరు గొల్లుమని తమ బాధలు చెప్పుతున్నారు. ఆ సమయంలోనే, జమీందారు గారు మంత్రిగారికి అర్జీ ఒకటి దాఖలు చేశారు. ఏజన్సీ ప్రజల సంఘాధ్యక్షులగు ముదుంబై వెంకట రంగ అరహరా చార్యులుగారు, కార్య దర్శి కొరపాటి పట్టాభిరామయ్యగారు ఎస్టేటు రైతులలో తమపై ద్వేషం పురిగొల్పు తున్నా రని ఆ అర్జీలో వ్రాయబడి ఉంది.

రెండవ సాక్షి చంద్రన్న తండ్రి పూర్వం ఎస్టేటు అభివృద్ధికి సహాయం చేసెననే కారణం చేత కొంత భూమి పన్ను లేకుండా యీనాం ఈయ బడింది. దానికి సాలు 1కి రు 0-6-9 క్విట్‌రెంటు మాత్రం కట్టాలి. అప్పటినుంచీ గత సంవత్సరం వరకు (తండ్రి చనిపోయి 13 సంవత్సరాలయింది) పై రేటు చొప్పున వసూలు చేయబడుతోంది. కాని, చంద్రన్న సాక్ష్యం చెప్పెనన్న పగచే యీ సంవత్సరం రు. 13-2-3 పన్ను కట్టమని జమీందారుగారు నోటీసు చేశారు. అంతేకాదు. అతనిపై ఇం. పీ. కో. 352, 504 సెక్షన్ల క్రింద క్రిమి నల్ కేసులు కూడా పెట్టారు.

మద్రాసు ఎస్టేట్ ల్యాండ్ అక్టు సవరణ కమిటీవారి రిపోర్టు యింకా వెలువడ లేదు. కాని, సాక్ష్యం చెప్పిన రైతులకు మాత్రం జమీందార్లు శాస్తి చేస్తున్నారు.

చెర్వుకొమ్ముపాలెంలో జమీందారు-పోలీసులు

ఇదివరలో రైతులపై యిచ్చిన 144 వ సెక్షను యీ నెల 13 వ తేదీతో 2 నెలల గడువు తీరింది. కాని యిప్పుడు మళ్ళీ 84 గురు రైతులకు 112 వ సెక్షను క్రింద నోటీసులు జారీచేస్తూ 107 వ సెక్షను ప్రకారం బైండ్ ఓవర్ చేయబోతున్నారు. ఇదివరలో 144 వ సెక్షనుతో సంబంధంలేని అనేక మందికి ఇప్పుడీ నోటీసులు యిచ్చారు. ఈజమీకి చెందిన ఇతర గ్రామాల్లో చెరువులు, దొంకలు, పోరంబోకులు అరికట్టి, రైతుల పశువులను బందెల దొడ్డిలో పెట్టుట జరుగుతోంది. చెర్వుకొమ్ము పాలెం చెరువులో నిండా నీరువచ్చినా గొడ్లు ప్రవేశించు టకు, గడ్డిమేయుటకు వీలులేక పోతోంది. అయినప్పటికీ, పోలీసులు కావలి కాస్తూనే ఉన్నారు. ఊరివైపున ఉన్న చెరువుకు కట్ట వేయించమని రైతు లిదివరలో ఎన్నిసార్లు మొఱపెట్టుకున్నా ప్రయోజనం కలుగలేదు. జమీందారుగారి తాబేదార్లు చెరువుకట్టను నరికి రైతులమీద నేరం మోపుదామని ఆలోచిస్తూ న్నట్లు వార్తలు వస్తున్నాయి. బాధలు రోజు రోజుకు ఎక్కువౌతున్నాయి. 13-9-38 వ తేదీని రివెన్యూ మంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు నందిగామ వచ్చినప్పుడు రైతులంతా పోయి పైవిషయాలను గురించి చెప్పుకున్నారు.

ప్రొప్రయిటరీ రైతుల యమబాధలు

చిత్తూరు జిల్లా, పుత్తూరు డివిజనుకు చెందిన కల్లూరు గ్రామంలో సుమారు 120 రైతు కుటుం బాలు ఉన్నాయి. ప్రొప్రయిటర్లవల్ల వీరు యమ బాధ లనుభవిస్తున్నారు. ఈయేడు నీటి పారు దల తక్కువై, పంటలు చాలా తక్కువగా పండినందున రైతులు శిస్తు చెల్లించలేకున్నారు. అయినప్పటికీ, పండిన వరకూ ప్రొప్రయిటర్లు దౌర్జన్యంగా లాక్కొని, ఒక చిట్టెడైనా రైతు లకు వదలడం లేదు. 12-9-38 వ తేదీని యీ గ్రామంలో గ్రామ రైతు మహాసభ జరి గింది. మునిరెడ్డి రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆర్. బి. పెండ్యాలగారు రైతుల హీనస్థితిని గురించి, అందుకు కారణములను గురించి, వారిలో ఐకమత్యావసరతను గురించి సభలో ఉపన్యసించారు.

ఎలమర్రు రాజాగారి యెడల చూపిన

వినయానికి ఫలితం

ఎలమర్రు జమీందారుగారి సొంత కమత ములో ఎలమర్రు, కనుమూరు, కురుమద్దాలి, చినవాని గూడెం, ఈదుల మద్దాలి, చినపారు పూడి, రాముడిపాలెం, జంగాల పాలెం—యీ గ్రామాలకు చెందిన కూలీలు 2 సంవత్సరముల నుంచి కూలిపని చేస్తున్నారు. కాని, కూలి డబ్బులు మాత్రం యిచ్చే మామూలు లేదు. సుమారు 2,000 రూపాయలు యింత వరకూ జమీందారుగారు బాకీ ఉన్నారు. కూలీలు తమ "ఓపిక"ను విడిచిపెట్టి, వంతకాలతోను, వేలి ముద్రలతోను అర్జీ పెట్టుకొని, ఒక కాపీ జిల్లా రైతు సంఘానికి పంపించారు. ఫలితం ఏమవుతుందో చూడవలసి యుంది.

నెల్లూరు జిల్లాలో కూలీల సమ్మెలు

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శి, కామ్రేడ్ బి. శంకరయ్యగారు ఈ విధంగా వ్రాస్తున్నారు:

"నెల్లూరు జిల్లాలో జరిగిన వ్యవసాయ కూలీల సమ్మెలను గురించి వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రకటన చాలవరకు అబద్ధము లతోను, అతిశయోక్తులతోను కూడియున్నది గాన, ఈక్రింది వివరము లిచ్చుచున్నాను.

"సేద్యగాని నెల జీతం రు. 2-8-0 ల నుండి సరాసరి రు. 4-8-0 ల వరకు హెచ్చి నదనియు, పెట్టుబడి సం॥ రు 16-0-0 ల నుండి రు. 35-0-0 ల వరకు హెచ్చినదనియు కూలీలకు నారు వేతల్లో రెండింతలు వృద్ధి అయినదనిన్ని ప్రకటించారు. కాని, సమ్మెలోను సేద్యగానికి 100 కి 50 వంతులకన్న హెచ్చు లేదు. సరాసరి నాలుగవ వంతు పెరిగినది. చాలాచోట్ల తక్కువ కొలత పాత్రలు తీసివేసి నందువల్ల నే రాజీలు జరిగినవి, నారువేతల్లో 100 కి 25 వ వంతుకన్నా ఎచ్చటను ఎక్కువకాలేదు.

'వీరి (చిన్న రైతుల) సానుభూతి కొంచెమైనను కలుగలేదు. ధనిక రైతులతో కలసి కూలీలను బాధించిరి.' అని రాఘవయ్య గారు వ్రాస్తున్నారు, జిల్లాలో జరిగిన సమ్మెల న్నిటిలోను [illegible] సంఖ్యయందును [illegible] కట్టుబాటు యందును పెద్దది విడవలూరు సమ్మె. [illegible] ఆ గ్రామంలో బీదరైతులు 100 కి 80 మంది పూర్తిగా కూలీలపక్షం వహించి, పెద్ద రైతులతో పోరాడినారు. ఇతరచోట్ల సానుభూతి, సహాయం కల్పరచినారు.

సోషలిస్టులు.

'ఉద్యమానికి ఎదురు యీదిన వారిలో తెలుగు సోషలిస్టులు ప్రాధాన్యమును వహిం చిరి. రైతులతో యిచ్ఛకములాడి, కూలీలను పగ చేసుకొనిరి, ... ధనిక రైతులు, సోష లిస్టులు విపరీత దాంపత్యానికి పాల్పడడమే ఈ ఉద్యమం వలన మేము నేర్చుకున్న మొదటి పాఠము'. అని రాఘవయ్యగారు వ్రాశారు. రాఘవయ్యగారు సమ్మెలను గురించి ఇదివరకు చేసిన ప్రకటనలలో సోషలిస్టులను గురించి పై అబద్ధములు వ్రాయలేదు. సమ్మెలలో మాకును, రాఘవయ్యగారికిని ఏర్పడిన యీ క్రింది భేదాభిప్రాయముల వల్ల ఇట్టి అబద్ధ ప్రకటనలను ప్రకటించు నంతటి హీనమైన పనికి పూనుకొనుట విచారణీయము. ఈ నెల 16 వ తేదీనుండి నా ప్రోగ్రాములో సమ్మెలు జరిగిన చోట్లు—సమ్మెలు జరుగకనే రాజీలు జరిగిన చోట్లు ఉన్నవి. అక్కడ నేను కూలీ సంఘములను సమావేశ పరచెదను. కాన, రాఘవయ్యగారు స్వయంగా వచ్చి, తన ప్రక టన నిజమని ఆయా సంఘములచే ప్యాసు చేయించుకొన వలసినదిగా కోరుచున్నాను.

"వ్యవసాయ కూలీ సమ్మెల విషయంలో మాకును, రాఘవయ్య గారికిని గలిగిన భేదాభి ప్రాయములు:

1. వ్య [illegible] నననుసరించి [illegible] ఆందోళన [illegible] నిమిత్తం [illegible] వచ్చువరకు [illegible] చేయుమని [illegible] ప్రాయం.

(మిగతా 10 వ పేజీలో)

జకోస్లొవేకియా సమస్య రోజు రోజుకూ క్లిష్టమౌతున్నది. ఒక్క వారం రోజుల నుండి "ఇదిగో యుద్ధం — అదిగో యుద్ధం" అని అనిపించింది. చాలమందికి ఇపుడు యుద్ధం వచ్చినట్లేనా ఈ సుడెటన్ జర్మనులు చేస్తున్న గందరగోళాన్ని బట్టి అని అడుగుతున్నారు. పరిస్థితుల నన్నిటి ఒక్కసారి సింహావలోకనుచేసి తర్వాత, జక్ భవిష్యత్తు ఏమిటో చర్చించుదాం. న్యూరెంబర్గులో హిట్లర్ ఉపన్యాసాన్ని బట్టి 'యుద్ధమో, శాంతియో' ఆధారపడి యుంటుందని తలచారు. కాని అతని ఉపన్యాసం ఏమీ తేల్చలేదు. ఆనాటి నుండి నేటివరకు జకోస్లొవేకియా పరిస్థితులు ఎంత త్వరగా వృద్ధి పొందాయో మొదట క్లుప్తంగా పరిశీలించుదాం.

సెప్టెంబరు 11 :—

జకోస్లొవేకియా అధ్యక్షుడు బీనెస్ మాటాడుతూ "జర్మనీ సహకారం" తాము కోరుతున్నామనీ, ఈ 20 ఏండ్ల నుండి జకోస్లొవేకియాలో దేశం ఎంత అభివృద్ధి పొందినదీ, ప్రజాస్వామ్య హక్కు లేవిధంగా రక్షింపబడిందీ తెల్పాడు. అనాడే గోరింగు, గోబెల్సులు న్యూరెంబర్గులో ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులను జకోస్లొవేకియాలను తిట్టారు. మరిగుజ్జు వెధవలని జకోస్లొవేకియనులను అన్నాడు గోరింగ్. పైగా శాంతినికోరే దేశాలు రెండే రెండు ఇటలీ జర్మనీలని అన్నాడు.

సెప్టెంబర్ 12:—

ఫ్రెంచి మంత్రి సారౌట్ మాట్లాడుచూ జర్మనీకి హెచ్చరిక గావించాడు.

రాయబారి రన్సిమన్ సుడెటనుల కుపన్యసిస్తూ "ఈరమ్యమైన దేశానికి శాంతినీయుము ప్రభూ అని భగవంతుని ప్రార్థించుచున్నా"నని పల్కాడు. బ్రిటిష్ పత్రికలు జర్మనీకి హెచ్చరిక గావించినవి.

ఫ్రెంచి, జర్మనీ సరిహద్దులలోను, స్విజర్లండులోను సైనిక సన్నాహాలు జరిగాయి.

సుడెటను జర్మనులు మామూలుగా ప్రభుత్వాన్ని రెచ్చగొడుచూనే ఉన్నారు.

మాజీ బ్రిటిషు ప్రధాని ఈడెన్ మాట్లాడుచూ, మొదట సంధి అవసరమనీ, రెండవది జక్ ప్రభుత్వం చాల దయతో ప్రవర్తించినదనీ, మూడవది పరిస్థితులు విషమిస్తే ఇది ఒకరి సమస్యయే కాదనీ, నాల్గవది ఫ్రాన్సుతో తమ మైత్రిని పోగొట్టుకొన వలదనీ తెల్పాడు.

సెప్టెంబరు 13:—

ప్రపంచమంతా ఎదురు చూచిన హిట్లర్ ఉపన్యాసం వెలువడింది. దీనివలన యుద్ధమో శాంతియో తేలలేదు. కాని హిట్లర్ సంధి ప్రయత్న సంభాషణలకు అవకాశం లేకుండా చేశాడు.

ప్రజా స్వామ్య ప్రభుత్వాలు, బోల్షివిక్ ప్రభుత్వం యునైటెడ్ ఫ్రంటు కల్గి యుంటాయని ప్రజా స్వామ్యాన్ని తిట్టాడు. డాక్టర్ బీనెస్ అబద్ధాలు ఆడు తున్నాడని నిందించాడు. జక్ ప్రభుత్వం జర్మనులను నిర్బంధించి పాలించుతున్న దన్నాడు. 35 లక్షల జర్మనులకు తాము తమ భూమిని పాలించుకొనే హక్కు కావాలన్నాడు. పాలస్టయిన్‌లో అరబ్బులకు దిక్కులేక పోయినా, జక్‌లోని జర్మనులకు తాను రక్షకుడనని యన్నాడు.

మొత్తం మీద ఈ ఉపన్యాసం ఎట్లు బెదరింపులతోనే ఉంది. యుద్ధ ప్రకటన మాత్రం లేదు. ఇలాంటి ఉపన్యాసాలు హిట్లరికి క్రొత్త గాదు. సార్‌లో ప్లెబిసైట్‌కోరే ముందు, రైనులాండ్ ఆక్రమించుకొనే ముందు, ఆయుధ పరిత్యాగ సభ నుండి విరమించుకొనే ముందు, ఆస్ట్రియాను కబళించుతూ ఇలాంటి ఉపన్యాసాలే గావించాడు.

ప్లెబిసైటు (జర్మనులకు తాము నివసించే ప్రదేశం తమకే ఉండాలా లేదా అని ఓటు తీసుకోడం. దీని అర్థం ఏముంది. ఎక్కువ జర్మను లున్నారు గనుక తప్పక జర్మనులు నివసించే రాష్ట్రాలు వారికే చేరతాయి.వ్యతిరేకించుతూ జకోస్లొవేకియాలో ఊరేగింపులు జరిగాయి.

ఘర్షణలకు దావిస్తాయేమోనని, కమ్యూనిస్టుల ఊరేగింపులను జక్ ప్రభుత్వం నిషేధించింది.

మొత్తం మీద హిట్లర్ ఉపన్యాసం తాత్కాలికంగా భయాన్ని తప్పించింది. ఇటలీ జర్మనీని సపోర్టు చేసింది. ఒకవేళ యుద్ధమే వస్తే బ్రిటన్‌ను సపోర్టు చేస్తానని రుమేనియా అంది.

సెప్టెంబర్ 14:—

రష్యా సహాయం చేయడానికి సంసిద్ధంగానే ఉంది. రుమేనియాతో ఒక సంధి చేసుకొందట. దాని ప్రకారం హిట్లర్ జక్‌పై దాడి సల్పితే రుమేనియా గుండా రష్యా సైన్యాలు వెళ్ళనిచ్చేందుకు, 6 మైళ్ళ వెడల్పు స్థలం వదిలిపెడుతుందట. రష్యన్ పత్రికలు బ్రిటన్ కుట్రగావించి జకోస్లొవేకియాకు అన్యాయం గావించుతున్నదని తెల్పినాయి.

మొత్తంమీద పరిస్థితులు విషమించాయి. సుడెటన్ జర్మనులు అంతర్యుద్ధానికి తయారై నెమ్మది నెమ్మదిగా రెచ్చగొట్టడం ప్రారంభించారు. జక్ ప్రభుత్వం మార్షల్ లా ప్రకటించింది. సంధి సంభాషణాలు భగ్నమయ్యాయి. ప్రత్యేక పోలీసు దళాల్ని మిలిటరీ దళాల్ని రద్దు పరచుకోవలసిందని సుడెటనులు "అల్టిమేటం" ఇచ్చారు. ఏమైనా ఆపక్షంవారు మాటాడాలంటే ముఖ్యపట్టణమగు ప్రేగుకు రమ్మని జక్ ప్రభుత్వం కోరింది. కొన్ని సుడెటన్ పత్రికలు ఆగిపోయినయి. ఎక్కువ రెచ్చగొట్టే సాహిత్యం జక్ ప్రభుత్వం పట్టుకొంది. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఇటలీ జర్మనీలకు అవసరమైతే సహాయం గావించుతానని (తమ సంధి ప్రకారం) జపాను ప్రకటించింది.

సెప్టెంబరు 15 :—

హిట్లర్‌ను కలిసికొని మాట్లాడటానికి ఛాంబర్లేను స్వయంగా ప్రయాణమయ్యాడు. ఈ ప్రయాణాన్ని ఇంగ్లీషు ఫ్రెంచి పత్రికలు ప్రశంసించాయి. జక్ ప్రభుత్వం మాత్రం సందేహంతో చూస్తుంది. సుడెటన్లు అల్లరుల మానలేదు. ఘర్షణల మూలంగా ఇరుపక్షాల వారు కొందరు మరణించారు. కాని జక్ ప్రభుత్వం కఠిన చర్య తీసికోవడంచేత సుడెటన్లు కొంత లొంగారు. యుద్ధమే జరుగుచున్నదని సుడెటన్లు ప్రకటించారు గాని అబద్ధమని ప్రభుత్వం అన్నది.

అంతర్జాతీయ పరిస్థితులు విషమించినవని రాజుగారు లండన్‌కు, రూజువెల్టు జబ్బుగా నున్న కుమారుని వదలి వాషింగటన్‌కు వచ్చాడు.

సెప్టెంబర్ 16 :—

ఛాంబర్లేనుకు జర్మనీలో మంచి స్వాగతం ఇచ్చారు. హిట్లర్, ఛాంబర్లేనులు ఏకాం[illegible]ముగా మాటాడు కొన్నారట. మ[illegible] సమావేశం జరుగుతుంది.


ఛాంబర్లేను లండన్ తిరిగి వచ్చాడు. తన మంత్రి వర్గంతోనేగాక, ఫ్రెంచి మంత్రులతో గూడ ఛాంబర్లేను మాటాడ దలిచాడు. దలదీర్ (ఫ్రెంచి ప్రధానామాత్యుడు) లండన్ ప్రయాణమౌతాడు. రన్సిమన్ ప్రభువు కూడా లండన్ వెళుతున్నాడు. ఇక సుడెటన్ల హడావిడి అలాగే ఉన్నది. అన్ని విధాల జక్కులనుండి రక్షించుకొందని చెప్పుతూ దౌర్జన్యానికి ప్రోత్సహిస్తున్నారు నాయకులు.సుడెటన్ల నాయకుడగు హెన్లిన్ ఇలా ప్రకటించాడు.

"మా ఇష్టం లేకుండానే-మా వాగ్దానం భగ్నపరచి మాకు స్వపరిపాలన ఈయకుండా 1913 లో జక్కులో గలిపారు. మేము చాలా త్యాగాలు గావించాము జక్ స్టేటులో ఉండి మా ఉనికిని రక్షించుకొనేందుకు. కాని అన్ని ప్రయత్నాలూ విఫలమయ్యాయి. మా జర్మనులకు స్వపరిపాలన గావాలి. జర్మనీ రీచ్‌లో మా భాగం చేరాలి."

జకోస్లొవేకియాలో

ప్రపంచ యుద్ధమా? జక్ కు

నేటి ప్ర



రన్సిమన్ ప్రభువు ద్వారా రాయబారాలు జరిపి బ్రిటన్ జక్‌పై ఒత్తిడి తెచ్చింది.



డాక్టర్ హోడ్జా (జక్ ప్రధాని) రాయబారాలు జరిపి జరిపి, సుడెటన్ల ఎక్కువ షరతులకు లోబడ్డాడు.



అయినా హిట్లర్‌కు సంతృప్తి కల్గలేదు. న్యూరెంబర్గులో ఉపన్యసిస్తూ కారాలు మిరియాలు నూరాడు.



"పాహిమాం, పాహిమాం" అంటూ హిట్లర్‌ను ప్రాధేయ పడటానికి జర్మనీ వెళ్లాడు బ్రిటిషు ప్రధాని ఛాంబర్లేను.



[illegible] జకోస్లొవేకి[illegible] పెట్టి రన్సిమన్ [illegible] మాకు !! ఏమీ పరవాలేదు,'' [illegible] అంటున్నాడు.

అంతర్యుద్ధం

ద్రోహమా? ద్రోహమే మంచిదని బ్రిటన్

పంచం

సుడెటన్ ప్రాంతాలలో అశాంతి అలాగే ఉంది. కాని, గవర్నమెంటు కఠినంగా ఉండి పరిస్థితులను సర్దుతున్నది. హెన్లిన్‌ను అరెస్టు చేస్తారని వదంతి వ్యాపించింది.

సెప్టెంబర్ 17 :—

ఛాంబర్లేను తన మంత్రి వర్గంతో సమాలోచన గావించాడు. రన్సిమన్ ప్రభువు ప్రేగ్ నుండి వచ్చాడు. 'అంతా భగవంతునిపై ఆధారపడి వుంది' అని అన్నాడీ వేదాంతి.

సూడెటన్ పార్టీని పూర్తిగా రద్దు చేయాలన్నది కొంత మితవాదంగా తగ్గించ బడింది. సోమవారం పూర్తిగా రద్దుచేసే విషయం ఆలోచిస్తారు. ఇంతకు ముందు వచ్చిన వార్తలు మాత్రం సూడెటన్ పార్టీని నిషేధించారనీ, ఆయుధాలన్నీ 24 గంటలలో ప్రభుత్వానికి అప్పజెప్పాలని ప్రకటించారని తెల్పాయి. సూడెటన్‌నాయకులు దాక్కొంటున్నారు. హెర్ హెన్లిన్‌ను అరెస్టు చేస్తారని వదంతి. హంగేరీ సరిహద్దులలో జక్ సైన్యాలు నడిచినాయంటూ హంగేరీ అసమ్మతి తెలియజేసింది. దానికి తోడు ,పోలండులోకూడ, జక్‌లోని పోల్ జాతీయులకు కూడ సమాన హక్కులీయాలంటూ ఊరేగింపులు జరిపారు. ఈవిధంగా జక్‌పై అన్ని దేశాల ఒత్తిడి అధికమైనది.

సుడెటన్లు వేలకొలది జర్మనీకి పారిపోయారు.

సెప్టెంబరు 18 :—

కర్ఫ్యూ అర్డరివ్వడానికి, తీవ్ర చర్యలకు తీసుకోడానికి జక్ ప్రభుత్వం నిశ్చయించింది. హెర్ హెన్లిన్ మాత్రం "సుడెటన్లందరూ వలంటీర్లు కండి" అని హెచ్చరిక జేశాడు.

జర్మనీలో జక్‌లను అరెస్టు చేశారు. జక్ గవర్నమెంటు, జర్మనీకి ఎత్తుక పోయిన వారినీ, అరెస్టు చేసిన వారిని తిరిగి యిమ్మని అడిగింది. జర్మనీ సరిహద్దులలో వాలంటీర్లు 'అవసరమైనపుడు సుడెటనులను రక్షించు కొనేందుకు' అని చెప్పి తయారగు చున్నారు.

ఛాంబర్లేను మంత్రి వర్గం కూడింది. ఫ్రెంచి మంత్రుల కోసం వేచియున్నారు. లండన్‌లో "గ్యాస్ మాస్కు"లు పంచి పెట్టారు ప్రభుత్వం వారు.

సెప్టెంబరు 19 :—

"'ప్లెబిసైట్' అసాధ్యము-తిరస్కరించుతున్నాం" అంటూ డాక్టర్ హోడ్జా ఉపన్యసించాడు. సుడెటన్లు అంతర్యుద్ధం తెచ్చినా హెన్లిన్ సంధి సంప్రదింపులకు తిరస్కరించుతున్నా, తాము మాత్రం సంసిద్ధంగా ఉన్నామనీ తిరుగుబాటును తీవ్రంగా అణచుతామనీ తెలిపాడు. ఏదైనా నిర్ణయానికి వచ్చే ముందు, బ్రిటిషు ప్రభుత్వం తమను గూడా సంప్రదించమని జక్ ప్రభుత్వం అడిగింది.

జర్మనీ, జక్‌లో ఎంతమందిని అరెస్టు చేస్తే అంతమంది జక్‌లను అరెస్టు చేస్తామనీ, ఎంతమందికి మరణ శిక్ష విధిస్తే అంత మందిని కాల్చివేస్తామనీ, బెదరించింది. జక్ ప్రభుత్వం తామెవరికీ మరణ శిక్ష విధించలేదనీ, ఒకరిని మాత్రం విచారణ చేస్తున్నామనీ, చాలమంది సుడెటన్లను అరెస్టు చేశామనీ తెల్పింది.

హెన్లెన్ "స్వాతంత్ర్యం దగ్గరకు వస్తున్నది. ప్రతిఘటనపై ప్రతిఘటన సాగించండి," అని ప్రకటించాడు. 80 వేల సుడెటన్లు జర్మనీ సరిహద్దుదాటి పోయారనీ, 40 వేల మంది వలంటీర్లుగా చేరారనీ ఒకవార్త. సరిహద్దులలో సాయుధులై సుడెటను జర్మనులు తిరుగబడుతున్నారు. జకోస్లొవేకియాకు, రష్యాకు ఒక రైలు రోడ్డు నిర్మించుచున్నదట రుమేనియా.

జకోస్లొవేకియాలో మైనారిటీ లందరికీ "ప్లెబిసైట్" ఇవ్వాలని ముసోలినీ ప్రకటించాడు.

పోల్సు కూడా సుడెటన్ పద్ధతులను ప్రారంభించాలని ఆందోళన చేస్తున్నారు.

బ్రిటిష్ ఫ్రెంచి మంత్రులు, గంటల కొలది చర్చించారు. ఇద్దరూ ఒకే నిర్ణయానికి వచ్చారట. ఆ నిర్ణయం ఏమిటో తేలలేదు. కాని హిట్లర్ సుడెటను ప్రాంతాలను జర్మనీలో కలుపుట గురించే ఆలోచించారట. ఆస్ట్రియావైపు జర్మనీ సైన్యాలు కదిలాయి.

సెప్టెంబర్ 20 :—

అనుకొన్నంతా అయింది. బ్రిటిష్ ఫ్రాన్సులు కుట్ర సల్పాయి. హిట్లర్‌కు లొంగిపోయాయి. సంధి షరతులు ఇవని తెలుస్తున్నాయి. (1) 100 కి 75 మందికి పైగా ఉన్న జర్మనీల భూమి హిట్లర్‌కి చేరాలి. (2) క్రొత్త సరిహద్దులతో గూడిన జకోస్లొవేకియాను, జర్మనీ బ్రిటను ఫ్రాంసులు రక్షిస్తాయి. (3) ఇప్పుడున్న ఇతర సంధులను క్రొత్త జకోస్లొవేకియా రద్దు చేసుకోవాలి,

బ్రిటన్ చేసిన ఈ ద్రోహాన్ని, లేబర్‌పార్టీ ఖండించింది. కాని తగినంత బలం, ఒత్తిడి లేకపోతే లాభం ఏమిటి? ఇదే సమయమని హంగేరీ కూడ తన షరతులను పెడుతున్నది. అడ్మిరల్ హోర్డీ హిట్లర్‌ను చూడటానికి పోతున్నాడు. జక్ ప్రభుత్వం బ్రిటన్ ఫ్రాంసు సూచనల నంగీకరించింది. కాని వివరాలు తెలియచేయ మన్నది.

ఇదీ ఈ పదిరోజుల వార్తలు. ప్రస్తుతం బ్రిటన్ ఫ్రాంసులు యుద్ధం తప్పిందని సంతోషింపవచ్చును. కాని అసలు సమస్య పూర్తి కాలేదు. ఇంతటితో హిట్లరు ఆశ పూర్తిగాదు. ప్రపంచ యుద్ధం కొన్ని మాసాలపాటు తప్పిపోతే తప్పిపోయింది కాని అసలు తప్పిపోలేదు.

జకోస్లొవేకియాను పూర్తిగా కబళించందే, రుమేనియాను గుటకాయ స్వాః చేయందే, రష్యాను దెబ్బ గొట్టందే హిట్లర్‌కు నిద్ర పట్టదు.


ఇన్నాళ్ళ బట్టీ బ్రిటన్ చేస్తున్న కుట్ర నేటికి ఫలించినది. సోవియట్ రష్యాను ఎలాగైనా దెబ్బ కొట్టాలని బ్రిటన్ ఉద్దేశ్యం. దాని కోసం ఫ్రాంసును బ్రిటను విడదీయాలి. జకోస్లొవేకియా ఛిన్నా భిన్న మవడమే గాకుండా, రష్యాతో సంధి వదులుకోవస్తుంది, ఇలా రష్యాను ఒంటరిగా చేసి, ప్రపంచంలో అన్ని ధనిక దేశాలు మీద పడటానికి సిద్ధమవడంలో ఇది ఒక మెట్టు.

శాంతికి మూలమయిన రష్యాను కాపాడుకోవాలంటే, ఇప్పటికంటె తీవ్ర చర్యకు బ్రిటిష్ ఫ్రెంచి కార్మికులు పూనుకోవాలి. వట్టి అసమ్మతులతో లాభం ఏమీ లేదు. ఫ్రెంచి మంత్రుల ఈ సంధిని తిరస్కరించాలి కార్మికులు. ఈనాడు ఫ్రెంచి కమ్యూనిస్టులు - సోషలిస్టులు ఎక్కువ పని చేయడానికి ఇష్ట పడకుండుటతోనే సంతృప్తి పడక, ప్రభుత్వంపై తిరగబడాలి, లేక పోతే ఫేసిస్టు పెను భూతం, జక్‌ను, రష్యాను, తమను, అణచడానికి ప్రయత్నిస్తుంది.


హిట్లర్ ఈ విజయంతో స్పెయిన్‌పై తీవ్రముగా విజృంభిస్తాడు. అదికూడా సర్వ నాశనం గావించడానికి బ్రిటన్, ఇటలీ, జర్మనీ, ఫ్రాంసులు ప్రయత్నిస్తాయి. 'పైరినీస్' సరిహద్దును మూసినా దానిని ఉల్లంఘించి సహాయంచేయాలి ఫ్రెంచి ప్రజలు. బ్రిటిష్ ప్రజలు ప్రభుత్వ తాటస్థ్యాన్ని ఉల్లంఘించి ఆయుధాలు సప్లయిచేయాలి బ్రిటిష్ ఫ్రెంచి కార్మికులలోను, వలస దేశాల స్వాతంత్ర్య పోరాట తీవ్రతలోను ప్రపంచ శాంతి ఆధారపడి ఉంది. కాని విద్రోహి, పిరికి పంద, నీచానికి ఒడబడే ఛాంబర్లేను చేతులలో లేదు....



అంతర్యుద్ధాన్ని రగిల్చిన హెర్ హెన్లిన్



తిరుగుబాటు గావిస్తున్న సుడెటన్లను అదుపులో ఉంచుతున్నాడు జక్ సేనాని జాన్ సిరావీ




మాకూ హక్కు లిప్పించమని హంగేరియా తరఫున అడ్మిరల్ హోర్డీ జర్మనుకు వెళ్ళాడు.



బ్రిటిష్ ఫ్రాంసులకు లొంగి యుద్ధానికి బదులు, కొంత ప్రదేశాన్ని త్యాగం చేయ దలచిన జక్ అధ్యక్షుడు బీనెస్



చేపలను పట్టే ఛేంబర్లేను హిట్లర్ అనే చేపను పట్టాలని ఆశ. ఎరనే గాక ఛేంబర్లేనును కూడా మ్రింగేటట్లున్న దీ చేప.



జకోస్లొవేకియాను కాటుతో విషపూరితం చేయుచున్న హిట్లర్ అనే కందిరీగ.

పూర్వ కథ

పార్వతీ, దేవదాసూ చిన్న నాటినుండీ స్నేహంగా పెరిగారు. పార్వతి దేవదాసును ప్రేమించింది.

పార్వతి నాయనమ్మ పార్వతి వివాహ ప్రసంగం దేవదాసు తల్లి వద్ద తెచ్చింది. కాని పిల్లల నమ్ముకొనే పిల్ల అనీ, పొరుగు పిల్ల అనీ, దేవదాసు తలిదండ్రులు తిరస్కరింపుతారు. పార్వతి తండ్రి రోష పడి, మరో సంబంధం కుదుర్చుతారు. వరుడు జమీందారే. కాని వయసు 40. రెండో పెండ్లి.

ఈ వార్త పార్వతికి దుఃఖం కల్గించింది. ఒక రాత్రి ఒంటరిగా దేవదాసు గదిలో ప్రవేశించి తనను పెండ్లాడమని బ్రతిమాలు తుంది. తలి దండ్రులకు ఎదురు తిరగ మన్నది. తెల్లవార వచ్చింది. పార్వతిని ఇంటి వద్ద దిగబెట్ట వచ్చాడు దేవదాసు.

తండ్రి నిర్బంధం వల్ల కలకత్తా చదువుకు పోయాడు. కాని పార్వతి సంగతి ఆలోచిస్తూ కూర్చున్నాడు. పార్వతికి తనను మరచి పొమ్మని, తనకు ఆమె మీద ప్రేమ లేదనీ వ్రాశాడు. కాని మనసు మనస్సులో లేదు.

మరునటి దినమే స్నేహితుడు చున్నీలాల్‌తోనూ, ఇతరులతోనూ చెప్పి, దేవదాసు ఇంటికి వెళ్లాడు. తలిదండ్రు లాశ్చర్య పడ్డారు. కాని ఎండలు తగ్గ నందున సెలవ లిచ్చారని తలంచుతారు. రెండు రోజులదాకా దేవదాసు పార్వతికి కన్పించ లేదు.

నదివద్ద గాలం వేసుక కూర్చుండగా పార్వతి వచ్చింది. పిలిచాడు. "నాకేమైనా చెప్పుతావా" అంటుంది. కాని "కూర్చో, మాట" అని అన్నాడేగాని ఏమీ మాటాడ లేక పోయాడు. పార్వతి నీళ్లు తీసుకొని వెళ్ళ బోతున్నది. దేవదాసు గాలం తీసి వేసి, పార్వతి దగ్గరకు వచ్చి నిలబడి "నేను వచ్చాను" అన్నాడు.

ఆ తరువాత

పార్వతి బిందె క్రిందకు దింపింది. మాట్లాడలేదు.

"నేను వచ్చాను పారూ!"

పార్వతి కొంచెం సేపు మాట్లాడకుండా ఉండి—"ఎందుకూ?" అని మెల్లగా అడిగింది.

"నువ్వు రాస్తివిగా, జ్ఞాపకం లేదూ?"

"ఉహుం."

"అదేంటి పారూ! ఆ రాత్రి సంగతి జ్ఞాపకం లేదూ?"

"జ్ఞాపకముంది. కాని, ఇంకా దానితో అవసర మేముంది?"

పార్వతి కంఠస్వరం స్థిరంగానూ, చాలా కటువుగానూ ఉన్నది. దేవదాసు దాని మర్మం గ్రహించలేకపోయాడు.

"నన్ను క్షమించు పారూ! అప్పుడు నే నంతదూరం ఆలోచించ లేదు."

"ఇక ఆపేసెయి. ఈ సంగతి నే నిక విన దలచుకో లేదు."

"నేను ఎలాగో ఒకలా నా తలి దండ్రులను ఒప్పిస్తాను. ఇక నువ్వు—"

పార్వతి దేవదాసు ముఖం వంక తీక్షణంగా చూసి—"నీకేనా తలి దండ్రు లున్నది. నాకు లేరా? వారి ఇష్టా యిష్టాలతో పని లేదా?" అన్నది.

దేవదాసు సిగ్గు పడ్డాడు.

"ఎందుకు లేరు పారూ? వారికిష్ట మేగా. ఇక నువ్వు—"

"వారి కిష్ట మేనని ఎలా తెలుసుకున్నావు? బొత్తిగా యిష్టం లేదు!"

దేవదాసు నవ్వాలని వృథా ప్రయాస పడి—"కాదే, వారికి ఏ మాత్రం అయిష్టం లేదు. నాకు బాగా తెలుసును. ఇక నువ్వు—"

పార్వతి మధ్యలోనే అడ్డి—"ఇక నేను—నిన్నా?—ఛీ!" అన్నది.

రెప్పపాటులో దేవదాసు కళ్లు చింత నిప్పు మాదిరిగా జ్వలించినవి.

"పార్వతీ నన్ను మరచిపోయావా?" అని కర్కశ స్వరంతో అన్నాడు.

పార్వతి మొదట కొంచెం తడబడింది. కాని మరు క్షణానే లమా యించుకుని, శాంత-కఠిన స్వరంతో—"ఎందుకు మరిచాను? చిన్నప్పటి నుంచీ నిన్నెరుగుదును—నాకు జ్ఞానం వచ్చినప్పటి నుంచీ నీకు భయపడు తూనే వచ్చాను—అందుకనే నన్ను భయపెట్టటానికి వచ్చావా? సరే, ఇక నన్నేనా నువ్వు ఎరగందీ?" అని నిర్భయంగా అతని వంక చూస్తూ నిల బడింది.

కాసేపు దేవదాసు నోట నుంచి మాట పెగల లేదు.

"చిన్నప్పట నుంచీ నాకు భయపడుతూనే వచ్చావా? ఇకేమీ లేదా"?

"ఉహుం, ఇకేమీ లేదు!" అన్నది పార్వతి దృఢ స్వరంతో.

"నిజంగా చెప్తున్నావా?"

"ఆఁ, నిజంగా చెప్తున్నాను. నీ మీద నా కేమాత్రం శ్రద్ధ లేదు. నేను ఎవరి దగ్గరికి పోతున్నానో వారు చాలా ధనవంతులు, బుద్ధిమంతులు, శాంతులు, స్థిరులు, ధార్మికులు. నా తల్లి దండ్రులు నా మేలే కోరుతారు: అందుకనే నీవంటి అజ్ఞానికీ, చంచల చిత్తునికీ, పోకిరీకి నన్నెంత మాత్రం ఇవ్వరు. ఇక దోవ వదులు!"

దేవదాసు కొంచెం తడబడి కాస్త దోవ ఇచ్చాడు. కాని మరుక్షణానే మరల అడ్డం వచ్చి—"ఇంత అహంకారమా?" అన్నాడు.

"ఎందుకుండదు? నీకుండవచ్చును గాని నాకుండ కూడదా? నీకు రూపం ఉన్నది కాని గుణం లేదు—నాకు రూపమూ ఉన్నది, గుణమూ ఉన్నది. నువ్వు ధనవంతుడివి. కాని మా నాయన కూడా బిచ్చ మెత్తుతూ తిరగటంలేదు. పైగా ఇకముందు నే నేవిషయంలోనూ నీకంటె తక్కువగా ఉండనని తెలుసుకో!"

దేవదాసు స్తంభితు డయాడు. పార్వతి చెప్ప నారంభించింది.

"నాకు చాలా చెరుపు చేయగల నని నువ్వు అనుకుంటూ ఉండవచ్చు. ఎక్కువ ఏమీ చేయలేవు గాని కొద్దిగా చేయగలవని నేను కూడా ఎరుగుదును. భేష్! అదే కానీయి. నాకూ మాత్రం దోవ వదిలిపెట్టు!"

దేవదాసు హత బుద్ధుడై—"చెరుపు ఎలా చేయ గలను" అని ప్రశ్నించాడు.

"అపవాదువేసి! అదే చేయి, పోయి." అన్నది పార్వతి తక్షణమే.

ఈ మాట వినే వరకు దేవదాసు మీద పిడుగు పడి నట్లయింది. కాసేపు వెర్రి వానివలె చూశాడు. అతని నోట నుంచి—"నేను అపవాదు వేస్తానా?" అని అస్ఫుటంగా వెలువడింది.

కాని దేవదాసు హృదయంలో కోపమూ అవమానమూ దావానలము వలె ప్రజ్వరిల్లినవి. అవ్యక్త స్వరంలో—"నేను అపవాదు వేసి మన శ్శాంతి పొందు తానా?" అని మరు క్షణానే గాలం తిప్పి గట్టిగా పట్టుకొని కర్కశ స్వరంతో—"విను పార్వతీ! నీకు అంత రూపం ఉండటం మంచిది కాదు. అహంకారాన్ని పెంచు తుంది!" అని మరల గొంతు తగ్గించి—"చంద్రునికి అంత రూపం ఉండటం చేతనే ఆ కళంకం. పద్మాలు అంత తెల్లగా ఉండటం మూలానే అందులో నల్లని భ్రమరాలు ఉంటవి. ఇదిగో, నీ ముఖాన కూడ కొంచెం కళంక చిహ్నం ఉండేటట్టు చేస్తాను." అన్నాడు.

దేవదాసు సహన శక్తి హద్దు మీరింది. అతను గాలం కర్ర గట్టిగా పట్టుకొని శక్తి కొలది తిప్పి పార్వతి తల మీద కొట్టాడు. ఆ దెబ్బకు కపాళం దగ్గర నుంచి కుడి కను బొమ్మ వరకు చీరుకు పోయింది. రెప్పపాటు కాలంలో ముఖ మంతా రక్తకొల్లు అయింది.

పార్వతి నేల మీద విరుచుకు పడి—"మంచిపని చేశావు దేవదా!" అని చీత్కారం చేసింది.

దేవదాసు గాలం తుంపులు తుంపులు చేసి నీళ్ళలో వేస్తూ—"మరేమీ ప్రమాదం లేదు. కాస్త చీరుకు పోయింది." అన్నాడు స్థిరంగా.

పార్వతి ఆకుల కంఠంతో—'అయ్యో దేవదా' అంటూ ఏడ్చింది.

దేవదాసు పల్చని చొక్కా కొంచెం చించి నీళ్ళలో తడిపి పార్వతి తల మీద కడుతూ—"భయ మెందుకు పారూ! ఈ దెబ్బ త్వరలోనే మాని పోతుంది. మచ్చ మాత్రం ఉంటుంది. ఎవరయినా ఎప్పుడన్నా, ఆ మచ్చ ఏమిటని అడిగితే అబద్ధమాడు. లేక పోతే నిజం చెప్పి నీ కళంకాన్ని నువ్వే చాటుకో!" అన్నాడు.

"అమ్మో, నాయనో!"

"ఛీ, అలా ఏడవబోకు పారూ! నిన్ను అంపకం చేసే ముందు కాస్త జ్ఞాపకం పెట్టుకోటానికి తగిన చిహ్నం అట్టే పెట్టాను. ఇలాంటి బంగారం లాంటి ముఖం నువ్వు అప్పు డప్పుడూ అద్దంలో చూసు కుంటావు కాదూ?" అని జవాబుకు ఎదురు చూడకుండానే వెళ్ళి పోటానికి రెండు అడుగులు వేశాడు.

పార్వతి ఆకులపాటుతో—"దేవదా!" అని పిలిచింది.

దేవదాసు

శరత్ బాబు

విరచితం

దేవదాసు తిరిగి వచ్చాడు. అతని కను గొలుకుని నీటి బిందువు ఉన్నది.

"ఎందుకే పారూ?" అని స్నేహ జడిత కంఠంతో అడిగాడు.

"ఎవరితోనూ చెప్పకు!"

దేవదాసు వరిగి పార్వతి తలను ఓష్ఠరాలతో స్పృశించి—"ఛీ, నువ్వు నాకు పరాయి దానివా పారూ! నీకు జ్ఞాపకం లేదూ, చిన్నప్పుడు కొంటె పనులు చేస్తే నీ చెవులు ఎన్ని సార్లు మెలి పెట్టాను!" అన్నాడు.

"నన్ను క్షమించు దేవదా!"

"అది నువ్వు చెప్పాలటే! నిన్ను నేను ఎప్పుడు కొట్ట లేదు, ఎప్పుడు క్షమించ లేదు?—నిజం చెప్పు పారూ, నువ్వు నన్ను పూర్తిగా మర్చి పోయావా?"

"దేవ దాదా!—"

"పార్వతీ! నాకు ఎక్కువ మాటలు చెప్పటం చేత కాదనీ, ఎక్కువ ఆలోచించి పనులు చేయననీ, తలుచు కున్నది చేసిందాకా నిద్ర పోననీ—నీకు తెలుసునుగా!" అని పార్వతి తలను చేతిలో స్పృశించి—"నువ్వు మంచి పనే చేశావు. నా దగ్గర నువ్వు సుఖ పడే దానవు కావు—కాని ఈ దేవదాసు స్వర్గ సౌఖ్యం అనుభవించే వాడు." అని ఆశీర్వదించాడు.

ఈ సమయంలో నదికి ఆవల నుంచి ఎవరో వస్తూ కనపడ్డాడు. పార్వతి మెల్లగా నీళ్ళలో దిగింది. దేవదాసు వెళ్ళి పోయాడు. పార్వతి ఇంటికి తిరిగి వచ్చే వరకు వేళ చాలా మిగిలి పోయింది. పార్వతి నాయనమ్మ—"నదికి పోయి నీరు తెచ్చావా తల్లీ!" అని అన బోయింది. కాని పార్వతి మీద దృష్టి పడగానే—"అయ్యో, కొంప మునిగిందే పారూ!" అని చీత్కారం చేసింది.

"చక్రపాణి"

అనువాదం

గాయం నుంచి అప్పుడుకూడా రక్తం కారుతూనే ఉన్నది. దాదాపు కట్టు గుడ్డ అంతా తడసిపోయింది—"అమ్మయ్యో! నీ పెళ్ళి ఎలానే పారూ?" అన్నది ఏడుస్తూ.

పార్వతి స్థిర భావంతో బిందె దించింది. తల్లి వచ్చి—"అయ్యో, కొంప మునిగిందే పారూ!" అని ఏడుస్తూ అన్నది.

పార్వతి—"రేవులో కాలు జారి పడ్డాను. కోరు రాయి తగిలి తల గీచుకు పోయింది."

తర్వాత అందరూ కలిసి శుశ్రూష చేయ నారంభించారు. దేవదాసు చెప్పింది నిజమే—దెబ్బ అంత పెద్దది కాదు, నాలు గైదు రోజులకే మాని పోయింది. ఇంకా ఒక వారం ఇలానే గడిచిపోయింది. తర్వాత ఒకనాటి రాత్రి హాతీపోతా గ్రామ జమీందారు—శ్రీ భువన మోహన చౌధరి—వర వేషం ధరించి వివాహం చేసుకోవడానికి వచ్చారు. ఉత్సవంలో విశేష ఆడంబరాలేవీ లేవు. భువనబాబు అంత తెలివి తక్కువ వాడు కాదు. ప్రౌఢ వయస్సులో పెళ్ళి చేసుకోవటానికి వచ్చి కుర్రవాని వేషం వేసుకోవటం మంచిది కాదని గ్రహించాడు.

వరుని వయస్సు నలభైకి తక్కువ కాదు. కొంచెం ఎక్కువే. గౌర వర్ణం, బొందు శరీరం, కలగా పులగం మీసాలు, బట్ట తల. వరుని చూసి కొందరు నవ్వారు. కొందరు మూతి విరిచారు. భువనబాబు కాంత గంభీర ముఖంతో—ఏదో తప్పు చేసినవాని వలె—లగ్నం దగ్గర కూర్చున్నాడు. పెళ్ళిలో చెవులు మెలిపెట్టటం, గంధం మొదలగు ఆచారా లేవీ జరగలేదు. కారణం, ఇంత విజ్ఞునీ, ఇంత గంభీరునీ, చెవులు మెలిపెట్టటానికి ఎవరి చేతులూ లేవలేదు. శుభదృష్టి సమయంలో పార్వతి రెప్ప వాల్చకుండా భర్త వంక చూసింది, ఆమె పెదవుల మీద మందహాసం కానుపించింది—భువనబాబు పసిపిల్లవాడి మాదిరిగా తల వంచుకున్నాడు. స్త్రీ లందరూ కిల కిల నవ్వారు. చక్రవర్తి గారు ఎక్కడా కాలు ఆనకుండా తిరుగుతూ ఉన్నారు. పిల్ల తరపు పెత్తన మంతా జమీందారు నారాయణ ముఖర్జీ గారిది. అనుభవజ్ఞుడు—పెళ్ళిలో ఏమాత్రం లోటు జరగనివ్వలేదు. శుభ కార్యం నిర్విఘ్నంగా సమాప్త మైంది.

మర్నాడు ఉదయాన్నే చౌధరి గారు ఒక పెట్టెడు అలంకారాలు బయటకు తీశారు. పార్వతి సర్వాంగాలూ తళ తళ మెరిసినవి. అవి చూసి పార్వతి తల్లి చీర చెరగుతో కను కొలకులు ఒత్తుకున్నది. ప్రక్కనే నిలబడి ఉన్న జమీందారు గారి భార్య—"ఇవ్వాళ కళ్ళ వెంట నీళ్లు కార్చి అమంగళం చేయబోకు!"అని స్నేహపూరిత తిరస్కారం చేసింది.

సాయం కాలం మనోరమ పార్వతిని ఒంటరిగా గదిలోనికి తీసుకు వెళ్ళి ఆశీర్వదించింది.

"జరిగిం దల్లా మంచికే జరిగింది. ఇకనుంచి చూడూ, ఎంత సుఖంగా ఉంటావో!" అన్నది.

పార్వతి మందహాసం చేసింది: "ఎందుకుండను? నిన్ననేగా యమునితో పరిచయ మైంది!" అన్నది.

"అదేమిటే!"

"దాని సమయం వచ్చినప్పుడు చెప్తాను."

మనోరమ ప్రసంగం మార్చింది.

"ఒకమాటు దేవదాసును పిల్చి ఈ బంగారాన్ని చూపించాలని ఉన్నది!" అన్నది.

పార్వతికి మత్తు వదలినట్టయింది.

"ఆ పని చేయగలవా అక్కయ్యా! ఒకమాటు పిలుచుకు రాలేవా?" అన్నది.

"ఎందుకు పారూ?" కంఠస్వరంలో తొట్రుపాటున్నది.

పార్వతి దండ కడియం తిప్పుతూ అన్యమనస్కంగా అన్నది.

"ఒక్కమాటు పాద ధూళి తీసుకోవాలని ఉన్నది. ఇవ్వాళ వెళ్తాను కదూ!" అన్నది.

మనోరమ పార్వతిని హృదయానికి దగ్గరగా లాక్కున్నది. ఇద్దరూ చాలా సేపు ఏడ్చారు. ప్రొద్దు క్రుంకింది. గదిలో అంతా చీకటి.

పార్వతి నాయనమ్మ తలుపు నెట్టుకొని గదిలోకివచ్చి—"ఓ పారూ, మనో! బయటికి రండి తల్లుల్లారా!" అని పిలిచింది.

ఆ రాత్రే పార్వతి భర్తగారింటికి వెళ్లి పోయింది.

ఇక దేవదాసు? ఆ రాత్రి అతను కలకత్తా ఈడెను గార్డెనులో ఒక బెంచి మీద కూర్చుని గడిపాడు. 'అతనికి చాలా క్లేశం కలిగింది; అతని హృదయం వక్కలైంది' అనటానికి వీల్లేదు. ఏదో జడ—ఉదాసీనత నెమ్మదిగా అతని హృదయంలో కూడుకొంటూ ఉన్నది. నిద్రపోతూ ఉండగా శరీరంలో ఏ పార్శ్వానికైనా పక్షవాతం వస్తే నిద్ర నుంచి మేలుకోగానే దాని మీద తన అధికారమేమీ కానక, తన ఆజన్మసంగీతనకు నమ్మిన బంటు, తన పిలుపుకి ఎందుకు జవాబివ్వటం లేదో తెలియక, మనస్సు మొదట విస్మయంతో ఎలా స్తంభించిపోతుందో; తర్వాత నెమ్మదిగా అది ఇక తనది కాదని ఎలా తెలుసుకుంటుందో, అలానే దేవదాసు ఇప్పుడు ప్రపంచానికంతకూ పక్షవాతం వచ్చిందనీ, దానితో తనకు శిర విచ్ఛేదం కలిగిందనీ గ్రహించాడు. అనవసరంగా ఇప్పుడు దాని మీద కోపించినా లాభం లేదు; భీష్మించినా ఫలముండదు; అసలు, ఒకప్పుడు దాని మీద తనకు అధికారముండిందని ఆలోచించటం కూడా వ్యర్థం.

సూర్యుడు ఉదయిస్తూ ఉన్నాడు. దేవదాసు లేచి నిలబడి, ఎక్కడికి [illegible] వెళ్ళుదామా అని ఆలోచించాడు. అతనికి మెస్ జ్ఞాపకం వచ్చింది. చున్నీలాల్ అక్కడే ఉన్నాడు. దేవదాసు బయలుదేరాడు. దోవలో ఒకరిద్దరితో ఢీకొన్నాడు—ఎదురు దెబ్బకు వేళ్ళన్నీ పగలగొట్టుకున్నాడు—తిప్పు వచ్చి ఒక మనిషి మీద పడబోయి అతనిచేత తాగుబోతని పడ తిట్టించుకున్నాడు. ఇలా తిరిగి తిరిగి పొద్దు తుంకుతూ ఉండగా మెస్ దగ్గరకు చేరాడు. చున్నీబాబు గుడ్డలవీ వేసుకొని అప్పుడే బయలుదేరుతున్నాడు.

"ఎవరూ? దేవదాసా!" అన్నాడు చున్నీ. దేవదాసు మాట్లాడ లేదు. గుడ్డు వప్పగించాడు.

'ఎప్పు డొచ్చావోయ్? ముఖ మంతా వాడిపోయింది—ఇంకా స్నానం కూడా చేసినట్టు లేదే!—ఆఁ, అదేమిటి! అదేమిటి!'

దేవదాసు రోడ్డు మీద కూర్చోబోతూ ఉండగా చున్నీ అతని చేయి పట్టుకొని గదిలోకి తీసుకు వెళ్ళాడు. తన పక్క మీద కూర్చోపెట్టి శాంతపరచి—'సంగతులు ఏమిటోయి దేవదాస్!' అని అడిగాడు.

'నిన్న ఇంటిదగ్గర నుంచి వచ్చాను.'

"నిన్ననా! ఇవ్వాళ పగలంతా ఎక్క డున్నావ్? మరి రాత్రో?"

"ఈడెన్ గార్డెన్‌లో."

"పిచ్చా ఏమిటి! అసలు సంగతేమిటో చెప్పు వింటాను!"

"వింటే ప్రయోజన మేమిటి?"

"అయితే అఖ్ఖర్లేదు! ముందు తిండీ తిప్పలూ చూడు—సామానంతా ఎక్కడ?"

"తీసుకురాలేదు."

"మరీ మంచిది—ముందు అన్నానికి రే."

బలవంతంగా చున్నీలాల్ అతన్ని భోజనం చేయించి, పండుకో మని చెప్పి తలుపులు వేస్తూ—"నేను రాత్రికి వచ్చి లేపుతాను. కాస్త నిద్ర పోవటానికి ప్రయత్నించు." అని చున్నీ వెళ్ళిపోయాడు. రాత్రి పది గంటలకు వచ్చి చూస్తే దేవదాసు మంచం మీద గాఢ నిద్ర పోతున్నాడు. చున్నీ అతన్ని లేపకుండా కంబళి ఒకటి లాక్కొని చాప మీద వేసి పండుకున్నాడు. ఆ రాత్రి దేవదాసుకు మెలకువ రాలేదు. ఉదయం పది గంటలకు లేచి కూర్చుని—"చున్నీ ఎప్పు డొచ్చావోయ్?" అని అడిగాడు.

"ఇప్పుడే వచ్చాను."

'నీకేం ఇబ్బంది కలగలేదు కదా?'

'ఏమీ లేదు.'

దేవదాసు కాసేపు అతని వంక చూస్తూ ఉండి—'చున్నీ, నాకిప్పుడు 'నా' అనేది ఏమీ లేదు! నువ్వు నన్ను పోషిస్తావా?' అని అడిగాడు.

చున్నీ నవ్వాడు. దేవదాసు తండ్రి చాలా భాగ్యవంతుడని అతనికి తెలుసు. అందుకనే నవ్వుతూ—'నేను పోషించాలా! మంచిదే, నీ ఇష్ట మొచ్చినంత కాలముండు ఇక్కడ. ఏమీ ఫరవా లేదు!' అన్నాడు.

'చున్నీ, నీ ఆదాయ మెంత?'

"నాకు ఆదాయం మామూలేను భాయీ! ఇంటి దగ్గర పొలం పుట్రా కొద్దిగా ఉన్నది. అది అన్నయ్యకు వప్ప జెప్పి ఇక్కడ ఉంటున్నాను; నెలకు డెబ్బయి రూపాయల చొప్పున పంపుతూ ఉంటాడు. వీటితో నీకూ నాకూ సుఖంగా గడిచి పోతుంది."

"నువ్వు ఇంటికి వెళ్ల వెందుకని?"

చున్నీలాలు ముఖం కొంచెం చాటు చేసుకొని—"దానికి చాలా గొడవ ఉంది." అన్నాడు.

దేవదాసు ఇకేమీ అడగ లేదు. ఇంతలో భోజనాల పిలుపు వచ్చింది. ఇద్దరూ లేచి స్నానాలూ భోజనాలూ పూర్తి చేసుకొని మళ్ళీ గదిలోకి వచ్చి కూర్చున్నారు.

"మీ నాయనతో పోట్లాడ్లావా దేవదాస్?" అని అడిగాడు చున్నీ.

"లేదు."

'ఇంకెవ్వరితోనన్నా?'

'ఎవ్వరితోనూ లేదు.'

తర్వాత చున్నీ ఏదో జ్ఞాపకం వచ్చినవాని వలె నవ్వుతూ—"ఓహో! నీ కింకా పెళ్ళి కాలేదు కదూ?" అన్నాడు.

దేవదాసు ఈలోన ముఖం గోడవైపుకి తిప్పి పండుకొని నిద్రపోయాడు. ఇలా రెండు రోజులు నిద్రలోనే గడచిపోయినవి. మూడోనాటి ఉదయం దేవదాసు కొంచెం స్వస్థుడయి లేచి కూర్చున్నాడు. ముఖంమీద నుంచి ఆ కారుమబ్బులు చాలావరకు తొలగినట్లుగా కనిపించినవి.

మన రాజకీయాలు

యుద్ధం నేడా, రేపా ?—జవహర్లాల్ దివ్య సందేశం అస్సాంలో మిశ్రమ మంత్రి వర్గం—హిందీ ప్రతికూలుర గుట్టు—ఖరే గాధ—సరిహద్దులో కాంగ్రెసు. ప్రభుత్వోద్యోగులు—పటేల్‌గారి అమూల్య సలహా—బెంగాల్ ఆర్డినెన్సు.

అస్సాంలో కాంగ్రెస్ మంత్రి వర్గం ఏర్పడింది!

యుద్ధం నేడా, రేపా ?

అంతర్జాతీయ పరిస్థితులు చూస్తే, ప్రపంచ సంగ్రామం రేపో మాపో వచ్చేటట్టు ఉంది. కరాచీలో, గోధుమలు ధర పుట్టి 1కి రూపాయ చొప్పున హఠాత్తుగా హెచ్చింది. ఇదే విధంగా యితర సరకుల ధరలు కూడా పెరిగాయి. కలకత్తాలో, 3½% గవర్నమెంటు సెక్యూరిటీలు, 98 రూపాయల నుండి రు. 93-7-0 లకు పడి పోయాయి. బొంబాయిలో, ఓడ కంపెనీలు కేవురేట్లు ప్రకటించడం మాని వేశాయి. రేట్లు తెలుసుకొనుటకు షాహుకార్లైనా వెళ్ళడమే లేదు. లండనులో, ప్రసిద్ధి కెక్కిన ఓడ కంపెనీ 'లాయిడ్సు' కూడా కేవు రేట్లు ప్రకటించుట మాని వేసింది. కరాచీ, కలకత్తా నగరములలో, యుద్ధం వస్తే ప్రజలు రక్షించుకొనే ఉపాయాలు ప్రభుత్వం తెలియ చేస్తోంది. కేంద్ర శాసన సభలో ఆర్థిక శాఖ సభ్యుడు సర్ జేమ్సు గ్రిగ్గు యీ క్రింది విధంగా ఉపన్యసించాడు.

"అంతర్జాతీయ పరిస్థితులు నేడు చాలా ప్రమాద దశలో ఉన్నాయి. రాబోయే యుద్ధంలో బ్రిటిషు సామ్రాజ్యానికి భారతీయులు సహాయం చేయవద్దని, యుద్ధంలో పాల్గొన వద్దని, ఒక వేళ పాల్గొన్నప్పటికీ సామ్రాజ్యానికి అడ్డు తగిలి హాని కలుగ జేయాలని పదే పదే ఉపన్యాసము లిచ్చి నందువల్ల భారతీయులకూ బ్రిటిషు వారికీ మధ్య సామరస్యం ఏర్పడ జాలదు....భారతీయులలో అత్యధిక భాగం సామ్రాజ్యాన్ని రక్షించడం వల్ల తమ్ము తాము రక్షించు కొనగలమని నమ్ముచున్నారు."

ఇంతే కాదు. భారతదేశమందలి సైన్యం యావత్తూ ఆధునిక పద్ధతులపై పునర్నిర్మించుటకు బ్రిటిషు ప్రభుత్వం యేర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం 10 కోట్ల రూపాయలునూ, ప్రతి యేటా 143 లక్షల రూపాయలునూ ఇండియాలో సైన్యంపై అదనంగా ఖర్చు చేయుటకు బ్రిటిషు ప్రభుత్వం తీర్మానించి నట్లు ఢిల్లీ శాసన సభలో జఫరుల్లాగారు తెలియ చేశారు. ఏ యే శాఖలలో యెట్టి మార్పులు చేస్తే ఇండియా సైన్యం ప్రపంచ మందలి యితర దేశాలతో సమాన దశకు వస్తుందో పరిశీలించి సిఫార్సులు చేయుటకు ఛాట్‌ఫీల్డు కమిషన్ అనే ఒక విచారణ కమిటీ సీమ దేశంనుండి త్వరలో దిగుతుంది.

యుద్ధం వస్తే, తన సైన్యం—తన సంస్థానం,తాను సార్వభౌమునికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానంటూ బికనీర్ మహారాజా వైస్రాయికి తంతి నిచ్చాడు. "ప్రపంచ సంగ్రామం నేడా—రేపా అనే స్థితిలో ఉన్నాం. కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం తన చరిత్రలో అతి క్లిష్టమైన దశయందు సమావేశం కాబోతోంది. ఆ సమావేశంలో, గ్రేట్ బ్రిటన్‌కూ భారత దేశానికీ మధ్యగల చిరకాల బాంధవ్యాన్ని తెలియ జేసే మన సాంప్రదాయములను విడనాడుతూ తీర్మానాలు ప్యాసు చేస్తే, సర్వ నాశనం తప్పదు," అని పంజాబ్ మంత్రివర్గంలో ఒకడైన సర్ జోగేంద్రసింగు హెచ్చరించాడు. సంస్థానాధీశ్వరులూ, జమీందార్లు తప్పక ఈ యుద్ధంలో సహాయపడతారని హామీ కూడా యిచ్చాడు.

ప్రపంచ యుద్ధం వస్తుందనీ, బ్రిటన్ ఆ యుద్ధంలో పాల్గొంటే,భారతీయులు సహాయం చేయరాదని లక్నో, ఫెయిజ్‌పూర్, హరిపూర్ కాంగ్రెసు సమావేశాలలో తీర్మానం ఆమోదించ బడింది. ఆ యుద్ధం నేడో రేపో వచ్చి, ఉప్పెన మాదిరిగా ప్రజ లందరినీ సర్వ నాశనం చేసే పరిస్థితులు కళ్ళార యిప్పుడు మనం చూస్తున్నాం. కాబట్టి, రేపు ఢిల్లీలో సమావేశం కాబోయే వర్కింగ్ కమిటీ, అ. భా. కాం. కమిటీలు ఆ తీర్మానాన్ని తిరిగి బలపరుస్తూ, దేశానికి ఒక యుద్ధ ప్రతికూల కార్యక్రమాన్ని ఈయవలసి యున్నది.

జవహర్లాల్ దివ్య సందేశం.

ప్రపంచ శాంతి సమస్యను గురించి జవహర్లాల్ పండితుడు బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు సందేశమిస్తూ యీ క్రింది విధంగా వ్రాశాడు:

"ఫాసిస్టు దౌర్జన్యపరులు స్పెయిన్ లోనూ, చీనాలోనూ యుద్ధం తీసుకు వచ్చారు. యూరప్ అంతటినీ కూడ దాన్ని ముట్టించుటకు ప్రయత్నిస్తున్నారు. ప్రజా సామాన్యాన్నీ, మానవ జాతి యొక్క అభివృద్ధినీ కాంక్షించే శక్తులన్నీ ఏకమై యీ పెనుభూతాన్ని ప్రతిఘటించాలి.

"సోవియట్ రష్యా అవలంబిస్తూన్న రాజనీతి ప్రపంచ శాంతిని రక్షించే ఒక గట్టి స్తంభం వంటిది. ఇతర రాజ్యాలు కూడా సహకారం చేస్తే, యీ శాంతి విధానం అప్రతిహతంగా కొనసాగగలదు.కాని, బ్రిటిష్ ప్రభుత్వం ఇన్నాళ్ళ నుండీ అవలంబిస్తూన్న వైఖరి వల్ల ఫాసిస్టు దుండగాలకు ప్రోత్సాహమే కలిగింది. అందువల్ల యుద్ధం మరీ చేరువకు వచ్చింది. ఈ విధానానికి భారతీయులు పూర్తిగా వ్యతిరేకులు.

"భారతదేశంలో మాకు కావలసినది సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యము. ఇందుకై మేము పోరాటం సల్పుతున్నాము. కనుకనే, ఇతర దేశాలలో ఫేసిస్టు శక్తులకూ ప్రజాతంత్ర శక్తులకూ మధ్య నేడు జరుగుతూన్న పోరాటంలో మేము ప్రజాతంత్ర శక్తుల వైపుననే ఉన్నాం. భారత దేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించు కొంటే, అప్పుడు ప్రజాతంత్ర శక్తుల రక్షణకై నిలబడి సహాయం చేస్తాం. కాని, బానిస స్థితిలో ఉన్న భారత దేశం బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నిర్ణయాలను ప్రతిఘటిస్తూ పోరు సల్పుతుంది. కాబట్టి, లక్షలాదిగా ఉన్న భారతీయుల శ్రేయస్సు, ప్రపంచంలో జరుగుతూన్న ఫేసిస్టు ప్రతికూల పోరాటం యొక్క సఫలత వీటిని అభిలషించే ప్రతివారూ ఇండియాలో బ్రిటిషు సామ్రాజ్యవాదం నశించుటకు, ప్రజా పరిపాలన యేర్పడుటకు తోడ్పడాలి."

అస్సాంలో మిశ్రమ మంత్రి వర్గం.

కాంగ్రెసువారు మంత్రి పదవులను స్వీకరించ వచ్చునని అ. భా. కాం. వర్కింగ్ కమిటీ తీర్మానించి నప్పుడు, శాసన సభలలో కాంగ్రెసు సభ్యులు అధిక సంఖ్యాకులుగా ఉన్నప్పుడే అట్టి అధికార బాధ్యతను తీసుకొన వలసినదని స్పష్టమైన భాషలో తెల్ప బడింది. తదనుసారంగా 7 రాష్ట్రలలో నేడు కాంగ్రెసు మంత్రులు అధికారంలో ఉన్నారు.

కాని,కాంగ్రెసుసభ్యులు మెజారిటీలోలేకున్నను మిశ్రమ మంత్రివర్గాలను యేర్పరచుటకు లోగడ కాంగ్రెసు పెద్దలు పూనుకున్నారు. సింధు రాష్ట్రంలో 60 మంది గల శాసన సభలో కాంగ్రెసు సభ్యులు 10 మంది మాత్రమే ఉండటంవల్ల, ప్రస్తుతపు మంత్రిత్వ ప్రతికూల పార్టీలతో కలిసి కొత్త మంత్రివర్గాన్ని యేర్పరచుట అసంభవమని ఆప్రయత్నం మానివేశారు. కొంతవరకు యిది మేలే. కాని, 107 గురు శాసన సభ్యులు గల అస్సాం రాష్ట్రంలో 32 రు కాంగ్రెసు సభ్యులు యితర పార్టీలతో కలసి మిశ్రమ మంత్రి వర్గాన్ని స్థాపించినట్లు వార్తలు వచ్చాయి. అబ్దుల్ కలాం అజాద్,సుభాష్ బోసు మొదలయిన నాయకులు దీనికి అంగీకరించారు. జి. యన్. బార్డోలాయి (కాంగ్రెసు) గారు ప్రధాన మంత్రి అయారు. యితర మంత్రులు :

1. కామిని కుమార్ సేన్ (ఇండిపెండెంటు)
2. అక్షయ కుమార్ దాస్ (నిమ్నజాతుల ప్రతినిధి పూర్వపు మంత్రి)
3. రామనాథ్ దాస్ (హరిజన ప్రతినిధి)
4. రూపనాథ బ్రహ్మ (కొండజాతి ప్రజలప్రతినిధి)

ముగ్గురు మహమ్మదీయ మంత్రులు తరువాత నియమింపబడుదురని ప్రధానమంత్రి తెలియజేశాడు. అనగా, మొత్తం 8 మందితోమంత్రివర్గం యేర్పడినదన్నమాట.

రాజీనామా యిచ్చిన సాదుల్లా మంత్రి వర్గానికి మొదటి నుంచీ గండాలే. 18 నెలల క్రితం అధికారానికి వచ్చిన కొద్ది రోజుల్లోనే సాదుల్లా మంత్రి వర్గం శాసన సభలో తగిన బలం లేక రాజీనామా యిచ్చింది. కొత్త మంత్రి వర్గం అధికారానికి వచ్చింది. ఈమంత్రి వర్గంపై 21-2-38 వ తేదీని ప్రతి పక్షులు విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతి పాదించారు. కాని, ఒక్క వోటుతో అది వీగి పోయింది. ఇప్పుడు మళ్ళీ విశ్వాస రాహిత్య తీర్మానానికి నోటీసు యిస్తే, ముందే పర్యాదగా తొలగడం మంచిదని మంత్రి వర్గం రాజీనామా యిచ్చింది.

అయితే, కొత్తగా యేర్పడిన మిశ్రమ మంత్రివర్గంలో కాంగ్రెసువాది ఒక్కడు మాత్రమే ఉన్నాడు. మిగిలినవారిలో ఒకడు పూర్వపు మంత్రి వర్గంలోని వాడు. మిగిలిన ముగ్గురు మహమ్మదీయ మంత్రులు ఏ పార్టీకి చెందియుంటారో చెప్పుట కష్టం. కాంగ్రెసు పార్టీ యొక్క బలం బహు స్వల్పమని మాత్రం చెప్పవచ్చును.

ప్రజాతంత్ర పరిపాలన గల యితర దేశాలలోనే మిశ్రమ మంత్రివర్గాలు స్థిరమైన కార్యక్రమాలతో పని చేయడం లేదు. బానిస స్థితిలో ఉన్న భారత దేశంలో దేశ మంతటికీ యెక్కువ ప్రాతినిధ్యం గలిగిన జాతీయ సంస్థ కాంగ్రెసు ఒక్కటే. ఈ సంస్థ తరపున ప్రతినిధులుగా వెళ్ళిన శాసన సభ్యులు కాంగ్రెసు కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టవలెనంటే శాసనసభలో తనకు మెజారిటీ ఉండి తీరాలి. ఇతర పార్టీలతో చేతులు కలపడం వల్ల ఆ కార్యక్రమం కుంటుపడుటే గాక, సంస్థ యొక్క ప్రధాన సిద్ధాంతాలకే భంగం వాటిల్ల వచ్చును. అస్సాంలో స్థాపించబడిన మిశ్రమ మంత్రి వర్గంలో యిద్దరు జాతీయ విద్రోహ పార్టీలకు చెందిన మంత్రివర్గ సభ్యులు. బలం లేక రాజీనామా యిచ్చిన మంత్రివర్గ సభ్యులకు కొత్త మంత్రి వర్గంలో స్థానం యిచ్చుట కాంగ్రెసువంటి జాతీయ ప్రజాసంస్థకు తగిన పని కాదు. బెంగాల్‌లో కూడా కొద్ది రోజుల్లోనే కాంగ్రెసువారు మిశ్రమ మంత్రి వర్గాన్ని యేర్పరచ వచ్చునని శ్రీ శరత్ చంద్ర బోసు గారు ప్రకటిస్తున్నారు. ఈ విధంగా కాంగ్రెసు నాయకులు వర్కింగ్ కమిటీలో తమచేతనే ఆమోదించబడిన తీర్మానానికి తామే వ్యతిరేకంగా కార్యకలాపం నడుపుతూ, ప్రజల దృష్టిని ప్రత్యక్ష పోరాటంనుండి పార్లమెంటరీ ఎత్తులవైపుకు ఆకర్షిస్తే, దేశానికి తీరని అపకారం చేసిన వారౌతారు. అనేక క్లిష్ట సమస్యలు నేడు మనల నెదుర్కొంటున్నాయి. వీటిని ప్రజల పోరాట శక్తిని వృద్ధి చేయుట ద్వారా పరిష్కరించవలసి యుంది. ఇతర పార్టీలతో ఒడంబడికల ద్వారా కాదు.

హిందీ ప్రతికూలుర గుట్టు.

"నేడు జరుగుతూన్న హిందీ ప్రతికూల ప్రచారం ప్రజా ప్రభుత్వానికి చెడుపేరు తెచ్చే మార్గములపై నడుపబడుతోంది." ఇవి రాజగోపాలాచారి గారి మాటలు కావు. హిందీ ప్రతికూలోద్యమంలో చాలా రోజుల క్రితం నిరశన వ్రతం సాగిస్తూ, పశ్చాత్తాపం వచ్చి మానివేసిన స్టాలిన్ జగదీశన్ అనే వ్యక్తియొక్క మాటలు. "హిందీ ప్రతికూలాందోళన పరులు నాతో కలిసి, తమ సొంత అభిప్రాయాలను సఫలీకృత మొనర్చుకొనుటకై నన్నొక సాధనంగా ఉపయోగించుకొన్నారు" అని కూడా అతడు చెప్పాడు.

అంతే కాదు. తిరుచినాపల్లిలో బయలుదేరి మదరాసు చేరిన హిందీ ప్రతికూల యాత్రికులలో నలుగురు కలిసి ఒక స్టేటుమెంటు యిచ్చారు. వీరి నాయకులు వీరితో పికెటింగు చేసి జైలుకు వెళ్ళవలసి యుంటుందని చెప్పనే లేదట! మదరాసు రాగానే యాత్రికులందరు తిరుగుప్రయాణానికి రైలు చార్జీ అడిగితే ఈయక పోవడమే గాకుండా, మిమ్ముల నిక్కడికి ఎవడు రమ్మన్నాడని అడిగారట! రైలు చార్జీ లేనివారు పికెటింగు చేసి జైలుకు వెళ్ళడం తప్ప మరొక తెరువు లేక పోయింది. ఈ నలుగురు మాత్రం తమ తమ గ్రామాలకు వెళ్ళి పోవుటకు నిశ్చయించుకొని, రైలు చార్జీ అడిగితే,ఈయలేదట. దారిలో ప్రజల వద్ద వసూలు చేసిన ధనమంతా యేమైనదని ఎక్కౌంట్లు చూపుడ[illegible]రారు. దానికీ నిరాకరించారు. "కాబట్టి, ఈ ఉద్యమ[illegible] పాల్గొనువారు జాగ్రత్తగా ముందు వెనుకలు ఆలో[illegible]ంచుకొని పాల్గొన వలసినద"ని హెచ్చరిక చేశారు.

ఇప్పటికి ఈ హిందీ ప్రతికూల వాదుల బండారం బయట బడింది. ఉద్యమం యెడల నాయకుల వైఖరి స్పష్ట[illegible]ది. కాని, యీ పికెటర్లపై పోలీసులు క్రిమినల్ ల[illegible] అమెండ్‌మెంటు చట్టం ప్రయోగించి, ఉద్యమానికి అనవసరంగా రాజకీయ ప్రాముఖ్యత నిచ్చుట రాజగోపాలాచారి గారి హ్రస్వ దృష్టిని చాటుటయే గాకుండా జాతీయ విద్రోహుల తీవ్ర విమర్శలకు [illegible] వచ్చింది. ఇకనైనా హిందీ ప్రతికూలు రపై యీచట్టం ప్రయోగించకుండా జాగ్రత్త పడితే,పునాదులు లేని ఈ ఉద్యమం దానంతట అదే కూలిపోతుంది.

ఖరే గాధ.

పూర్వపు మధ్యరాష్ట్ర ప్రధాన మంత్రి డాక్టర్ ఖరే యే విధంగా మొదటి నుంచీ కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగం కలిగించే పనులూ, కాంగ్రెసు తీర్మానాలకు వ్యతిరేకంగా పన్నిన పన్నాగాలూ వీటిని గురించి సుభాష్ బోసు దీర్ఘమైన ఒక స్టేట్‌మెంటు యిచ్చాడు. డాక్టర్ ఖరే యే విధంగా తన వ్యతిరేక మంత్రులపై పోలీసు సి. ఐ. డీ. లను కూడా పెట్టి రహస్య పరిశోధనలు చేశాడో ఆ స్టేట్‌మెంటులో వివరించ బడి యుంది. దీనికి ఖరే సమాధాన మిస్తూ, గాంధీ మహాత్ముడు ఒకనాడు బోసుపై కృష్ణదాసు అనే గూఢచారిని పెట్టలేదా అని అడిగాడు. అయితే, బోసుయొక్క రాజకీయ సిద్ధాంతము లెట్టివో తెలిసికోడానికి తన అనుచరులలో ఒకడైన కృష్ణదాసును గాంధీగారు వినియోగిస్తే, డాక్టరు ఖరే తన అధికారాన్ని నిలుపుకొనేటందుకు సామ్రాజ్య వాదుల రాజ్యాంగ యంత్రములో ఒక భాగమైన పోలీసు సి. ఐ.డీలను నియోగించాడు. మొన్న మొన్న శాసన సభలో కాంగ్రెసు ప్రతికూల పక్ష సభ్యులు ప్రతి పాదించిన ఒక ఎడ్జర్న్‌మెంటు తీర్మానానికి ఖరే అనుకూలంగా వోటిచ్చి, కాంగ్రెసు కట్టుబాట్లకు వ్యతిరేకంగా ప్రవర్తించాడు. తన రాజీనామాను గురించి శాసన సభలో స్టేట్‌మెంటు యిస్తూ కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీని తీవ్రంగా నిందించాడు.

కాబట్టి, డాక్టర్ ఖరేకి కాంగ్రెసుయెడల ఎంత భక్తి ఉన్నదో స్పష్టమైపోయింది. వెంటనే ఇతన్ని కాంగ్రెసు నుండి తొలగించి, క్రమశిక్షణ చర్య తీసుకొంటేనే గాని సంస్థ యొక్క గౌరవం నశిస్తుంది. కలకత్తాలో బోసు ఉపన్యసించినట్లు : "స్నేహితులవలె కనపడు ద్రోహులను స్పష్టంగా కనపడే శత్రువులకంటె యెక్కువ కఠినంగా శిక్షించవలసి యున్నది."

సరిహద్దులో కాంగ్రెసు—ప్రభుత్వోద్యోగులు.

సరిహద్దు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెసు మంత్రివర్గం. కాని, ప్రభుత్వోద్యోగులు మంత్రుల కార్యక్రమానికి సహకారం చేయక, అనేక క్లిష్టసమస్యలను తెచ్చిపెట్టు తున్నారని అబ్దుల్ గఫూర్ ఖాన్ గారు ప్రకటిస్తున్నారు.

ఇండియాకు పొలిమేరలో ఉన్న సరిహద్దు రాష్ట్రంలో బ్రిటిషు పరిపాలకులు యితర రాష్ట్రాలతో కంటె ప్రత్యేకమైన శ్రద్ధ వహించి "శాంతి భద్రతల"ను కాపాడవలసి యుంది. కనుకనే శాసన సభలో ఆమోదించబడిన అనేక ప్రజాతంత్ర తీర్మానాలను సరిహద్దు గవర్నరు ఆమోదించ లేదు. కనుకనే, ఫల్లాధర్ రైతుల సత్యాగ్రహోద్యమాన్ని పోలీసులు అతి క్రూరముగా అ[illegible]చుచున్నారు. ఇప్పటికి 600 మందికి పైగా ఎరస్టు చేయబడ్డారు. వీరిని విడుదల చేస్తూ సరిహద్దు సోషలిస్టు నాయకులతో కాంగ్రెసు మంత్రులు రాజీ చేసుకొన వలసినదని పార్టీ సమావేశములో టి. డింగ్రాగారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. కాని వారందరూ సోషలిస్టులని నమ్మకమేమి? అని ఒక మంత్రివర్గ సభ్యుడు సమాధాన మిచ్చాడు. దీని అర్థం, కాంగ్రెసు మంత్రులతో సహకారం చేయని ప్రభుత్వోద్యోగుల సహాయంతోనే సోషలిస్టుఉద్యమాన్ని, రైతుల ఉద్యమాన్ని అణచివేయుటకు కాంగ్రెసు మంత్రులు చేసుకొన్న "ఐక్య సంఘటన" కాబోలు. కాంగ్రెసు మంత్రులకూ, సోషలిస్టులకూ కూడ వ్యతిరేకంగా ప్రవర్తిస్తూన్న ప్రభుత్వ నిరంకుశాధికారుల వైఖరిని నిర్భయంగా ఎదుర్కొనుటకు మారు, ప్రజాఉద్యమం యెడల కఠిన వైఖరిని అవలంబించుట మంత్రి వర్గానికి తగని పని.

పటేల్‌గారి అమూల్య సలహా.

కాంగ్రెసు మంత్రిత్వ స్వీకారము అంగీకరించాక కొంత మంది కాంగ్రెసు పెద్దలలో యుక్తాయుక్త విచక్షణ మాయమౌతూంది. సింధు రాష్ట్రంలో కాంగ్రెసేతర మంత్రి వర్గం కాంగ్రెసు కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టుటకును, కాంగ్రెసు సభ్యులు విశ్వాస రాహిత్య తీర్మానాలకు అనుకూలంగా వోటియ్యక తటస్థంగా ఉండుటకునూ ఒడంబడిక జరిగింది. ఇంత వరకూ బాగానే వుంది. కాని, కాంగ్రెసు సహాయం లేక పోయినప్పటికీ విశ్వాస రాహిత్య తీర్మానం నెగ్గ గలదనే ఆశతో ముస్లింలీగు సభ్యులు, వారి అనుచరులు తీర్మానానికి నోటీసిచ్చారు. దీనిపై, మన పార్లమెంటరీ రాజనీతిజ్ఞుడైన వల్లభాయి పటేల్‌గారొక ప్రకటన చేశారు : "అల్లా బక్షు మంత్రికి 60 మంది శాసన సభ్యులలో 25 గురు తన అనుచరులేనని గట్టి నమ్మకం గలదు. 11 గురు హిందూ పక్షవారు, [illegible] రు యూరపియన్లు, 2 రు ఇండిపెండెంట్లు, 9 గురు ముస్లింలు ఈయన కున్నారు. ఒక హిందువును, ఒక మహమ్మదీయుని మంత్రి వర్గంలో చేర్చుకొంటే, విశ్వాస రాహిత్య తీర్మానం ఓడి పోతుంది."

కాంగ్రెసు కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టుట కంగీకరించిన మంత్రులకు ముగ్గురు యూరపియన్ సభ్యులు కూడా సహాయం చేస్తారని పటేల్‌గారి ధీమా. దీన్ని బట్టి, ఆ "కాంగ్రెసు కార్యక్రమం" ఎంత గట్టిదో స్పష్టపడగలదు.

బెంగాల్ మంత్రి వర్గంపై యీ మధ్య తేబడిన విశ్వాస రాహిత్య తీర్మాన సందర్భంలో యూరపియన్ సభ్యుల సహాయం తీసుకొని 'హక్' మంత్రి వర్గం గెలిచిన విషయం ఎల్లరికీ తెలియును. అప్పుడు పెలవురు కాంగ్రెసు నాయకులు 'హక్' మంత్రి వర్గాన్ని ఖండించారు. ఇప్పుడు సింధు రాష్ట్ర విషయంలో యూరపియన్ సభ్యుల సహాయాన్ని తీసుకొని పదవులను కాపాడుకో వచ్చునని అక్కడి మంత్రులకు సలహా యిచ్చుట కాంగ్రెసు సిద్ధాంతాలకు వ్యతిరేకం కాదు కాబోలు !

బెంగాల్ ఆర్డినెన్సు.

ప్రజా పరిపాలకులం అని చెప్పుకొనే 'హక్' మంత్రివర్గంవారుఅధికారంలోఉన్న బెంగాల్ రాష్ట్రంలో ఆర్డినెన్సు ఒకటి ప్రకటించబడింది. దాని ప్రకారం, జనపనార మిల్లులలో కార్మికులు పని చేసే గంటలు తగ్గించబడతాయి. కొత్త మరమగ్గాలు ఏ యజమాని నిర్మించకూడదు.

ఈ మధ్య 'హక్'మంత్రివర్గముపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించబడ్డం, యూరపియన్ల సహాయముతో మం[illegible]క్కువ వోట్లు రావడం అం[illegible]. నాటికి 90 మందికిపైగా ఉన్న[illegible]నార మిల్లు యజమానులు 'హక్' మంత్రి[illegible] తిడి తీసుకొని వచ్చి, ఈ ఆర్డినెన్సు ప్యాసు[illegible]కున్నారనుటలో సందేహం ఏమాత్రమూ లేదు. వర్తితమైనదానికంటె యెక్కువ[illegible] తయారు చేయకూడదని శాసిస్తే, సహజంగా [illegible] జనపనారకు గిరాకీ [illegible] తగ్గుతుంది. అదేవిధంగా, మిల్లులలో పని చేసే గంటలను తగ్గిస్తే, అవసరమయే కార్మికుల సంఖ్య తగ్గుతుంది. అనగా, కూలీల వేతనములు కూడా తగ్గవచ్చునుగా. యూరపియన్ మిల్లు యజమానులకు మాత్రం లాభాలు వృద్ధి కాక మానవు. ఈవిధంగా బ్రిటిష్ [illegible] సహాయము చేస్తూ, బెంగాల్ కార్మిక [illegible] గతికి తెచ్చే యీ ఆర్డినెన్సును [illegible] ప్రతిఘటించవలసిన ఆందోళన అవసరం.

రైతు లోకం

(9 వ పేజీ తరువాయి)

2. సమ్మెకు ముందు, కూలీల కోర్కెలను సంపాదించుటకు అన్ని ప్రయత్నములు చేసి (మీటింగులు, రాయబారములు మొదలైనవి) అవి విఫలమైనప్పుడే సమ్మె సాగించుట మా ఉద్దేశం; సమ్మె చేసిన తరువాత కూలీల కోర్కెలను రైతులకు చెప్పెద ననడము రాఘవయ్యగారి పంథా.

3. సమ్మెలలో బీద రైతుల సహాయము కొరకు పూర్తిగా కృషిచేయుట మా అభిప్రాయం; బీద రైతుల సహాయం కొరకు కృషి చేయకపోవుట రాఘవయ్యగారి నిశ్చయము."

కోలగట్ల కూలీలపై కేసులు

సుమారు నెల రోజులనుంచి యీ గ్రామం (నెల్లూరు జిల్లా)లో కూలీలు సమ్మె చేస్తున్నారు. భూస్వాములెన్ని యిబ్బందులు పెట్టినా కూలీలు లొంగలేదు. ఇప్పుడింకొక యెత్తు యెత్తేరు. సమ్మెలో ఉన్న కూలీలను చీలదీయవలెనని ప్రయత్నం చేస్తున్నారు. సమ్మె చేస్తూన్న ఒక కూలీని వేరుచేసి, అతనికి యేమేమో నూరిపోసి, అతనిచేత యితర కూలీలు కొందరిమీద పోలీసు కేసు పెట్టించారు. కూలీలంతా యేకమై తనపై దెబ్బలాడినట్లు ఆకూలి ఫిర్యాదు చేసినట్లును, దానిపై పోలీసులు క్రిమినల్ కేసు పెట్టినట్లును రూఢియైన వార్తలు వస్తున్నాయి. 8 మందిపై క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 68 వ సెక్షను క్రింద ఛార్జి చేసినట్లును, కోర్టుకు హాజరు కావలసినదనిన్ని సమనులు వచ్చాయి. యీ కేసుల మూలంగా గ్రామంలో అల్లర్లు, దౌర్జన్యాలు చెలరేగు తున్నాయి. కొట్లాటకు రమ్మని భూస్వాములు మీసాలు దువ్వుతున్నారు. కాని, కూలీలు మాత్రం శాంతమును విడిచిపెట్టకుండా పట్టుదలతో సమ్మెను సాగిస్తున్నారు.

ఉత్తర విశాఖలో దుర్భర క్షామం

వర్షలేమిచే పంటలు పూర్తిగా పాడై, పని పాటలు లేనందున చీకటి ఎస్టేటు - తలతంపరా ముఠాలో ప్రబలుచున్న భయంకర క్షామ పరిస్థితులలో ఋణ నివారణ చట్టం ప్రకారం 47 వ ఫసలీ శిస్తులు జమీందారుగారికి యేలాగు చెల్లించవలెనను సమస్యను గూర్చిచర్చించుకొనుటకు కుత్తుం గ్రామములో యెస్టేటు రైతుల మహాసభ జరిగెను. సభకు శ్రీ గౌరు లచ్చన్నగారు అధ్యక్షత వహించారు.

తీర్మానములు.

వర్షలేమిచే, యీ ముఠాయందు పూర్తిగా పంట పాడై మెట్ట పంటలకు అపార నష్టం కలిగినందున, 48 వ ఫసలీకి పూర్తి రెమిషను ఎస్టేటు వారిచే యిప్పించుటయే గాక, పనిపాటలులేని రైతాంగపు రక్షణకై ప్రభుత్వం కరవు నివారణ పనులు సత్వరంగా ప్రారంభించి రాబోయే సంవత్సర వ్యవసాయానికి పెట్టుబళ్లు వి త్తనములు వగైరా నిమిత్తము ఋణాలు యిప్పించ వలసినదిగా సభలో తీర్మానించబడెను.

రైతులు 47 వ ఫసలీ శిస్తులు చెల్లించుటకియబడిన గడువు పూర్తి అగుటచే మరొక సంవత్సరం వరకు పొడిగించ వలెననియు; సోంపేటలో ప్రభుత్వము స్థాపించనున్న భూమి తనఖా బ్యాంకు నుండి యీ ముఠా రైతులు కూడా ఋణములు తీసుకొనే యేర్పాట్లు చేయవలసినదనియు; ఆం. రా. రైతు సంఘము వారిచే ప్రభుత్వమున కందజేయ బడిన రైతుల కనీసపు కోర్కెల ప్రణాళిక ననుసరించి వెంటనే ప్రభుత్వం చట్టము గావించవలసినదనియు; ముఠా యందలి జలాధారములు ఎస్టేటువారు వెంటనే రిపెయిర్ చేయించవలెననియు: రైతులందరూ కాంగ్రెసులో సభ్యులుగా చేరి, కాంగ్రెసు సంస్థను బలపరచ వలసినదనియు తీర్మానములు మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించ బడ్డాయి.

కృష్ణాజిల్లా రైతుల పిటీషన్లు

కృష్ణాజిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర రైతు, కాంగ్రెసు సంఘ సభ్యులగు సుంకర సూర్యనారాయణగారు 16-9-38 తేదీన సాయంత్రం 3½ గంటలకు బెజవాడ మకాంలో జిల్లా కలెక్టరుగారిని చూచారు. బెజవాడ తాలూకా వణుకూరు గ్రామ హరిజనులకు నివేశన స్థలము కొరకు భూమిని ఆక్వయరు చేయబోవు చున్నామనిన్నీ; గన్నవరంతాలూకా వెల్దిపాడు గ్రామస్థులకు బావికి యెస్టిమేటు చేయించెదమనీ; గుడివాడ తాలూకా అప్పికట్ల గ్రామానికి దక్షిణ భాగమునవున్న జువ్వనపూడి కాలువకునూ, గన్నవరం తాలూకా వెల్దిపాడు గ్రామానికి మధ్యనున్న మురుగు కాల్వకునూ వంతెనలు కట్టించే విషయంలో అయా డిప్యూటీ కలెక్టరులను విచారణ చేయమన్నామనిన్నీ: దివి తాలూకా కాజ కరణంగారిని గురించి ఋంకా యిద్దరు సాక్షులను విచారించుటకు 21-10-38 తేదీకి బందరులో వాయిదా వేశామనీ: బెజవాడ, బందరు, గుడివాడ మునసబు కోర్టుల యేరియాలకు మూడింటికి మూడు ఋణ పరిష్కార సంఘాలకు గవర్నమెంటుకు సిఫారసు చేశామనిన్నీ: అపరాధపు పన్నుల విషయంలో తాను శిఫార్సు చేసినట్లే యకరానికి రూపాయ పెనాల్టీ మాత్రమే వుంచవలసినదిగా ప్రభుత్వపు ఆర్డర్లు పడినట్లు తెలుస్తుందిగాని తమ ఆఫీసుకు యింకా ఆర్డర్లు రాలేదనిన్నీ; క్రొత్తగా ఆయకట్టులో చేర్చుటకు 1940 లోగాక త్వరలోనే పని ప్రారంభించ వలసినదిగా తాను శిఫార్సు చేశాననీ కొద్ది కాలంలో గవర్నమెంటు ఆర్డర్లు వచ్చుననిన్నీ; నజరానాలు క్రొత్తగా చేర్చబడ్డ భూములు కాక వెయ్యి రూపాయలకు తక్కువ స్థిరాస్తిగల వారికి తీసివేయ వలసినదిగా తాను శిఫార్సు చేసినట్లున్నూ: బుడమేరు యీస్టుబాంకు తెనాలు ప్రాంతాలలోని వరదలు, మురుగులను గురించి ఆలోచించుటకై కైకలూరు తాలూకా తాడినాడ గ్రామంలో అక్టోబరులో తాము, సూపరింటెండింగు యింజనీయరుగారు, యెగ్జిక్యూటివు యింజనీయర్లు, సభ చేసెదమనిన్నీ: 1935 సంలో చేర్చిన కనకవల్లి, గురజాడ, కొత్తపల్లి వగైరా కొత్తమాగాని భూములకు నీటి వసతులకు డి. పి. డబ్లియు వారిని తొందర జేస్తున్నామనిన్నీ; గణపవరంబావికూడా యిచ్చెదమనిన్నీ: తేలప్రోలు గ్రామ రైతుల తూము వృద్ధికై పెట్టిన పిటీషనుపై వుత్తర్వులకు పూర్వము డి. పి. డబ్లియు వారున్నూ, డిప్యూటీ కలెక్టరుగారునూ, జాయంటు యిన్స్పెక్షను చేయించెదమనిన్నీ కలెక్టరుగారు తెలియజేశారు.

రెవెన్యూ మంత్రిగారి సంచారం

రెవిన్యూ మంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో సంచార కార్యక్రమం ముగించుకొని, కృష్ణా జిల్లాలో అనేక గ్రామములు వెళ్ళారు. గుడివాడ, కైకలూరు తాలూకాలలో బుడమేరు, కొల్లేరుల వరదలవల్ల ఏ విధంగా అనేక గ్రామముల పంటలు నష్టపడెనో వారికి తెలియజేయ బడింది. ఈస్ట్ కృష్ణా డెల్టా గ్రామములలో కూడా వరదల నష్టం అధికంగా కలగడం వల్ల రైతుల పంటలు ఎంతవరకు నష్టపడినదీ వివరంగా ప్రజలు తెలియజేశారు. గుడివాడ, కైకలూరు తాలూకాలలో... [illegible] మంది బీద రైతులు గవర్నమెంటుకు పన్ను చెల్లింప జాలనందున, వారి భూములు వేలం వేయబడినవనిన్నీ వాటిని తిరిగి యిప్పించవలసిన దనిన్నీ విజ్ఞప్తులు చేసుకున్నారు.

నందిగామ

నందిగామలో రెవిన్యూ మంత్రిగారికి పెక్కు వినతి పత్రములు చదువ బడ్డాయి. పెద్దవరం, చెర్వుకొమ్ముపాలెం రైతులు తమకున్నూ, జమీందారు గారగు ముక్త్యాల ఎస్టేటు వారికిన్నీ జరుగుతూన్న సివిల్, క్రిమినల్ తగాదాలను గూర్చి చెప్పుకున్నారు. చెర్వుకొమ్ముపాలెం నుంచి సుమారు 400 మంది రైతులు గొప్ప ఊరేగింపుతో వచ్చి, జమీందారుగారు ఏవిధంగా తమ గ్రామములలో ఉన్న సాముదాయిక భూములను ఆక్రమించి, ప్రజల పశువులు మేయు టీక్కను వశపరచుకొన్నదీ, పోలీసులను తమవశం చేసుకొని రైతులపై ఏవిధంగా 144 వ సెక్షన్ పెట్టించినదీ విన్నవించుకొన్నారు.

జవాబు.

మంత్రిగారు జవాబు చెప్పుచూ, జమీందారీ విచారణ కమిటీవారి రిపోర్టు బహుశా నవంబరు మాసంలో వెలువడు తుందనిన్నీ, బహుశా బిల్లు రూపంగా 1939 వ సంవత్సరం మార్చి నెలలో రావచ్చు ననిన్నీ, అంతవరకూ ఓపిక పట్టి శాంతముగా ఉండాలనిన్నీ, పోలీసు జులుం విషయంలో పోలీసులు లేకపోతే పరిపాలనా విధానం సక్రమంగా జరుగుట కవకాశం ఉండదు కాబట్టి శాంతికి భంగం కలుగకుండా రైతులు ప్రవర్తించవలె ననిన్నీ చెప్పారు.

లంచములు.

లంచము తీసుకొన్నవాని కన్న ఇచ్చేవాడే యీ లంచగొండి తనాన్ని ప్రోత్సహిస్తున్నాడని రెవిన్యూ మంత్రిగారు సెలవిచ్చారు.

మునగాల రైతులు.

నందిగామ విడిచిపెట్టి మంత్రిగారు జగ్గయ్యపేట చేరేటప్పటికి మునగాల ఎస్టేటు నుండి సుమారు 400 మంది రైతులు యిరవై మైళ్ళు నడిచివచ్చారు. జమీందారుగారు వారిని పెట్టు బాధలను స్వయంగా చెప్పుకొనుటకు అన్నం మూటలు కట్టుకొని, వానలో తడిసి, మంత్రిగారి దర్శనం కొరకు వచ్చారు.

వారికి జవాబిస్తూ జమీందారీ విచారణ కమిటీ ఎదుట సాక్ష్యం యిచ్చినవారు కూడ మళ్ళీ యిప్పుడెందుకు అర్జీలు పెట్టుకుంటున్నారో, అందువల్ల లాభం ఏమో తమకు ఆశ్చర్యకరంగా ఉన్నదన్నారు. తాము విన్న విషయాలను బట్టి చూస్తే, మునగాల ఎస్టేటులో పరిస్థితులు శాంతియుతంగా లేవనిన్నీ: కోర్టులలో [illegible] దాఖలయిన తరువాత వాటిని [illegible] చూపుటకు వీలు లేదనిన్నీ: రైతులు [illegible] సభకు పంపిన ప్రతినిధు లందరు మిక్కిలి నేర్పుతో పనిచేసే వారనిన్నీ రెవిన్యూ మంత్రిగారు చెప్పారు.

బొంబాయి కార్మికులపై లాఠీచార్జీ జరగలేదట

మున్షీగారి సమాధానం — కరాచీ, ఆగ్రా, జమ్షెడ్‌పూర్, కలకత్తాలలో సమ్మెలు

ద్రోహుల పరాజయం

బొంబాయి సమ్మెలోని వివరాలు

బొంబాయిలోని బ్రాడ్‌బరీమిల్లులో నూతన యంత్రాభివృద్ధిని నూలు వడికే శాఖలో ప్రారంభించి, 21 మంది కార్మికులను పనిలోనుండి యజమానులు తొలగించారు. దీనితో సమ్మె ప్రారంభ మయింది. కార్మికులకు వ్యతిరేకంగా యజనులు సాగించే కొత్త దండయాత్రి కిది ప్రారంభం. యజమానులు కడకంటా చూడ దలుచుకొన్నారు. అందుచే మధ్యవర్తి పరిష్కార సంఘాన్ని ఏర్పాటు చేయడానికి యజమానులు అంగీకరించ లేదు. కార్మికులు కూడా యీ దండయాత్రను ఎదుర్కొంటూ కడకంటా పోరాడ దలుచుకొన్నారు.

సమ్మె ప్రారంభ మయిన మొదటి వారంలో కార్మికులు ఊరేగింపును జరిపారు. యజమానులతో చేయి కలిపి కార్మికులను ఎదిరించుటకు పూనుకొని పోలీసులు కార్మికుల ఊరేగింపును నిషేధించారు. కార్మికులు యీ హక్కునకై మొదటి వారంలో పోట్లాడి ఎట్టకేలకు దానిని నిలబెట్టుకున్నారు.

తరువాత యజమానులు సమ్మెను పాడుచేయుటకై కార్మికులను పైవారిని కొందరిని మిల్లులో ప్రవేశపెట్టుటకు పూనుకొని 5 వ తేదీని 200 మందిని తీసుకొని వచ్చారు. వీరికి ఆసరాగా 50 మంది పోలీసులు లాఠీలతో వచ్చారు.

ఈ కొత్త కార్మికులను బ్రతిమాలి వెనుకకు పంపివేయాలనే ఉద్దేశ్యంతో కొందరు కార్మికులు పికెటింగు చేస్తూ మిల్లు వద్ద నిలబడివున్నారు. కొత్తగా తీసుకొని రాబడ్డ కార్మికులు తమతో కూడా రాళ్లు పట్టుకొని వచ్చి యుండిరి. పికెటర్లపై వారు రాళ్లు విసరడం ప్రారంభించారు. పికెటింగు చేసేవారిలో స్త్రీలుకూడా ఉన్నారు. పికెటర్లందరు చలించకుండ నిలబడి ద్రోహులను ఆటంక పరువ సాగారు.

యీ సందు చూచుకొని రాళ్లు పడ్డాయనే ఆగ్రహంతో పోలీసులు పికెటర్లపై లాఠీ ప్రయోగం ప్రారంభించారు. నలుగురు కార్మికులకు ఒక స్త్రీకి గాయాలు తగిలినవి. యువ కార్మిక నాయకుడైన కామ్రేడ్ తాంబిట్కర్‌కు కూడా దెబ్బలు తగిలాయి. యీ పికెటర్లందర్లూ ఊరేగింపులో వీధి తిరిగిపోతూంటే ఇంకొక పికెటర్ల దళము వీరిని కలుసుకుంది. ఇందుపై సబ్ ఇన్స్పెక్టరుగారు తన రివాల్వరు తీసి వీరిని బెదరించుటకై గాలిలోకి పేల్చాడు.

యీ సమ్మెదారులు ఒక సభ జరిపి కాంగ్రెసు ఆఫీసుకు ఊరేగింపుతో బయలు దేరిరి. మిల్లు బయట జరిగిన లాఠీ చార్జీ తుపాకి కాల్పులు ఆ మిల్లులో పని చేస్తున్న యి[illegible] కార్మికులలో దావానలంగా వ్యాపించింది. సమ్మె[illegible]రుల నోట దుమ్ము కొట్టుటకు వచ్చిన ద్రోహులు గడ గడ వణకడం మొదలెట్టారు. యిందుపై ఆ మిల్లులో మగ్గాలమీద పని చేసే కార్మికులు 500 మంది కూడా పని మానివేసి సమ్మెదారులను కలుసుకోడానికి ఒక పెద్ద ఊరేగింపులో సాగిపోయారు. ఎర్ర జెండా ఎత్తారు. కార్మికుల ఐకమత్యాన్ని ప్రజ [illegible] నా[illegible]ంది ఈ ప్రదర్శనం. [illegible] యజమాని మాత్రం సమ్మెను భగ్నం చేయాలనీ, కార్మిక సంఘం పలుకుబడిలో నుండి కార్మికులను చీల గొడదామని, తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు. పనిలోనుండి తీసివేయబడిన కార్మికులను పనిలోనికి సమ్మెదారుల స్థానే తీసుకొంటాడని పుకారు బయలుదేర దీయబడింది.

బొంబాయి శాసన సభలో వచ్చిన సమ్మె నిరోధకపు బిల్లు యొక్క అవసరాన్ని కాంగ్రెసు వారికి, ప్రజలకు నచ్చ జెప్పుదామనే దురుద్దేశ్యంతో అనేక కుతంత్రాలను యజమానులు పన్ను తున్నారు.

వీరి యీ ఆట సాగకుండా కాంగ్రెసు వాదులందరూ కార్మికుల తరుపున నిలచి, ఆ బిల్లుకు వ్యతిరేకంగా పని చేయుటకు పూనుకోవాలి.

(నేషనల్ ఫ్రంటు నుండి.)

శాసన సభలో అడ్జర్నమెంటు.

బొంబాయిలో జరిగిన ఈ పోలీసు దుండగాలను గూర్చి బొంబాయి శాసన సభలో జమ్నాదాస్ మెహతా గారు 13 వ తేదీని అడ్జర్నమెంటు తీర్మానం ప్రతిపాదించారు.

జమ్నాదాస్ మెహతాగారు మనకు కొత్తగాదు. నడమంతరపు మంత్రి వర్గంలో మంత్రిగా ఉన్న ఆయన ఇంతటి సంకుచితవాది అయినా యీ తీర్మానాన్ని ప్రతిపాదించి నందులకు సంతోషమే. కాని మన కాంగ్రెసు మంత్రి వర్గం ఇటువంటి వారికి ఇట్టి అవకాశాలను కలుగనిచ్చి నందులకు మాత్రం చాలా విచారించవలసియుంటుంది. పోలీసులకు కళ్లెములు బిగించి పట్టుటకు మన మంత్రులు గట్టి ప్రయత్నములు చేయకుండుటయే దీనికి కారణం. ఇట్టి చర్యలకు అవకాశ మిచ్చుట వల్ల ఒక వంక ప్రజా శక్తులను పోలీసులు అణచి వేయు చున్నారు. ఇంకొక వైపునుండి విద్రోహులీ చర్యలను ఆధారం చేసుకొని కాంగ్రెసు ప్రతిష్టను ప్రజలలో పాడుచేయుటకు చూచు చున్నారు. ఇది ప్రజలు, కాంగ్రెసు మంత్రులూ కూడా గమనించి శ్రద్ధ వహించ వలసిన విషయం.

శాసన సభలో యీ విషయాన్ని గూర్చి సమాధానం చెపుతూ, బ్రాడ్ బరీ మిల్లులలో సమ్మెను గురించి వివరించి, "బొంబాయిలో జనరల్ స్ట్రైకును తీసుకొని వచ్చుటకు ట్రేడ్ డిస్ప్యూట్సు (కార్మిక తగాదా బిల్లును) నిరర్ధకం చేయుటకును ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమ్మె చేసే వారిని, దానిని భగ్నం చేయడానికి వచ్చే ద్రోహులనూ కూడ పోలీసులు రక్షించాలి. పని చేసే హక్కు, పౌరసత్వపు హక్కు దానిని రక్షించాలి" అని సమాధానం చెప్పారు శ్రీ కె. యం. మున్షీగారు.

బొంబాయిలో 5 వ తేదీని అసలు లాఠీచార్జీయే జరుగలేదని మున్షీగారన్నారు.

ఈ వైఖరిని ఏ పేరుతో పిలవాలో సరియైన మాట తోచటం లేదు. పౌరసత్వపు హక్కులపై యీయనకు గల ప్రేమ మంచి చెడ్డల తారతమ్యాన్ని గూడా మరపిస్తోంది.

30—34 ల మధ్య జరిగిన శాసనోల్లంఘనం రోజులలోని, బ్రిటిషు ప్రభుత్వ సభ్యుల సమాధానాలు జ్ఞప్తికి తెస్తున్నాయి యీ పలుకులు.

కార్మిక సమస్యలు

కరాచీ

ట్రామ్వే కార్మికుల సమ్మె

ట్రామ్వే వర్కర్లకు యజమానులకు మధ్య ఏర్పడ్డ తగాదాను పరిష్కారం చేయుటకు కార్మికులనుండి ఒకరు యజమానులనుండి ఒకరు ప్రతి నిధులుగల పరిష్కార సంఘమునకు యీ తగాదాను పంపుటకు యిరుపక్షములవారూ అంగీకరించుటచే, సమ్మె 14 వ తేదీని ఆగి పోయింది. 'సమ్మెదారులను పనిలోనుండి తొలగించము అని' యజమానులు వాగ్దానం చేసిరి. యీ ఒడంబడిక, సింధు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగారి సమక్షాన జరిగింది.

ఆగ్రా

పాకీవారి సమ్మె

పాకీవాండ్రు మునిసిపాలిటీ వారికి తమ కష్టాలను నివేదించుకొనుచూ వాటిని తొలగించ వలసినదని 3 నెలల నోటీసు యిచ్చి యుండిరి. ఆ గడువు కాలము ఆఖరయి పోవుటచే, ఇంత వరకు మునిసిపాలిటీ నుండి సమాధానం రాక పోవడం చేతనూ 14 వ తేదీ నుండి వారు సమ్మె ప్రారంభించారు.

జమ్షెడ్‌పూర్

వైర్ ఫౌండిరీలో సమ్మె

ముసాబాని, జమ్‌షెడ్‌పూర్లులో కార్మికులకు యజమానులకు గత జూలై నుండియు జరుగుచున్న తగాదాలను పరిష్కారం చేయుటకు జస్టిస్ ఫజిల్ అలీగారిని ఏకైక మధ్యవర్తిగా బీహార్ ప్రభుత్వంవారు నియమించారు-అధికార రీత్యా ప్రకటన రాలేదు.

పరిష్కారాన్ని గూర్చి ఏ నిర్ణయం ప్రకటన కాకపోవుట వలన కార్మికులలో ఆందోళన ప్రబలినది. తిరిగి సమ్మె వచ్చునను అభిప్రాయం వ్యాప్తమైనది.

తాతా నగరంలో వైర్ ఫౌండరీ కార్మికులు 10 వ తేదీనుండి సమ్మె ప్రారంభించారు.

కాళహస్తి

కంచు ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

కాళహస్తిలో కంచు ఫ్యాక్టరీలోని కార్మికులు 1000 మంది 4-9-38 నుండి సమ్మె చేశారు. 15 వ తేదీని యజమానులకు కార్మికులకు రాజీ కుదిరింది.

హింగన్‌ఘాట్

హింగన్‌ఘాట్ కార్మిక నాయకులకు, సి. పి. మంత్రి వర్గానికి మధ్య జరిగిన సంభాషణలలోని షరతులను కార్మికులు అంగీకరించారు. యజమానుల అభిప్రాయాన్ని కనుగొనుటకు ప్రభుత్వం మేజస్ట్రేటుగారిని పంపింది.

కలకత్తా

షెలాక్ ఫ్యాక్టరీలో సమ్మె

షెల్లాక్ ఫ్యాక్టరీలో కొంతమంది పని[illegible] మానులు పనిలోనుండి తొలగించారు. [illegible] పనిలో చేర్చుకొనుటకు యజమాను[illegible] పోవుటచే 250 మంది కార్మికులు [illegible] సమ్మెను ప్రారంభించారు.

తణుకు తాలూకా సోషలిస్టు పార్టీ సమావేశము.

ది 27-8-38 తేదీ సాయంత్రం గం 6—30 లకు పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా కాంగ్రెసు సోషలిస్టు మహా సభ రామేశ్వరం గ్రామంలో యు. యస్. ప్రింటింగు వర్కుస్ ఆఫీసులో శ్రీయుత మల్లంపల్లి సుబ్బారావు గారి అధ్యక్షత క్రింద సమావేశమై యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా అంగీకరించడ మైనది.

1. తణుకు తాలూకా సోషలిస్టు పార్టీకి మల్లంపల్లి సుబ్బారావు గారిని కార్యదర్శిగా ఎన్నుకోవడ మైనది.

2. దేశభక్తులు గుత్తికొండ సత్యనారాయణ గారి అకాల మరణమునకు యీ సభవారెంతయు విచారించు చున్నారు.

3. తీవ్ర వాదులైన కమ్యూనిస్టులు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యమునకు సర్వ విధముల సహాయభూతులే కనుకనున్ను కరాచీ కాంగ్రెసు నిర్ణయం ప్రకారం వాక్, సభా, పత్రికా స్వాతంత్ర్యములు మానవుని జన్మ హక్కులు కనుకనున్ను, అట్టి నిషేధింపబడ్డ పార్టీపై నిందలు మోపుచూ మద్రాసు ప్రభుత్వము వారు ప్రకటించిన ప్రకటన కాంగ్రెసు నియమావళికి విరుద్ధము అని యీ సభవారు స్థిరపరచుచు యిట్లు సామ్రాజ్య ప్రతికూల పోరాటాన్ని బలహీనపరచి సంయుక్త ఐక్య సంఘటనను (united front)ను మరచిపోవద్దని మద్రాసు ప్రభుత్వము వారి మంత్రి వర్గమును యీ సభవారు హెచ్చరించుచున్నారు.

4. కాశీపట్టణం రైతులు తమ యొక్క సక్రమ హక్కులకై 2 నెలల నుండి ధైర్య సాహసములతో శాంతముగా పోరాటము సల్పుచున్నందులకు వారి నభినందించుచు,జయప్రదంగా వారి పోరాటాన్ని యింకను తీవ్రంగా సాగించవలసినదిగా వారిని ప్రోత్సహించు చున్నారు.

5. నెల్లూరు జిల్లా వ్యవసాయ కూలీలు కనీసపు హక్కులకొరకు పోరాడి అనేకచోట్ల జయము పొందినందుకు వారి నభినందించుచున్నారు.

6. కేంద్ర శాసన సభలో ప్రభుత్వమువారిచే ప్రవేశపెట్టబడి ముస్లిం లీగు వారి సహాయముతో అంగీకరించబడిన సైనిక బిల్లు, కాంగ్రెసు యొక్క యుద్ధ ప్రతికూల తీర్మానమునకున్ను, ప్రజల పౌరసత్వపు హక్కులకున్ను వ్యతిరేకము గనుక దేశములోని కాంగ్రెసు, రైతు, కార్మిక, యువజన సంఘాలవారు ఈ చట్టాన్ని రద్దు చేయుటకు సక్రమాందోళన చేయవలయునని కోరు చున్నారు.

7. మద్రాసు శాసన సభలో ఒకసభ్యునిచే క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టును రద్దు చేయుటకు ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యులు ఎదుర్కొని ఓడించుట అసమంజసము అని స్థిరపరచుచు, అట్లు చేయుట యింతటి నుంచి అయినను మాని అట్టి నిరంకుశ శాసనములను రద్దు చేయుటకు పూనుకొనవలసినదిగా కాంగ్రెసు మంత్రి వర్గము వారిని కోరుచున్నారు.

8. (ఎ) నర్సాపురం డివిజన్ మోటారు వర్కర్సు యూనియన్ వారు తమ సక్రమ కోర్కె యగు [illegible]లోడు బస్సు యజమానులు కొందరు [illegible]ను పని నుండి తొలగించినప్పటికిన్ని నిరు[illegible] సదరు పనివారలు శాంతంగా తమ [illegible] సాగించు చున్నందులకు వారి [illegible] తాలూకాలోని ప్రజలున్ను యిత[illegible]న సహాయము చేయవలసినదిగా

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ వార్తలు

(బి) మద్రాసు మంత్రి వర్గానికి వీరుతమ కష్టాలను పిటీషనుల ద్వారానున్ను, స్వయముగానున్ను విన్నవించుకొన్నప్పటికిన్ని మూకీ భావము వహించి యుండినందులకు విచారించుచున్నారు.

(సి) ప్రజా సౌకర్యానికి, చట్టానికిన్ని అనుకూలముగా యున్న పనివాళ్లను పోలీసువారు తగు సహాయము చేయుటకు బదులు బస్సు యజమానులతో కలసి యూనియన్ వారిని చెదరగొట్టుటకు ప్రయత్నించుచున్నారు గాన, పోలీసుల యొక్కయు, బస్సు యజమానుల యొక్కయు చర్యలను యీ సభవారు ఖండించు చున్నారు.

యేలేటిపాడు 27-8-38 } ఇట్లు మల్లంపల్లి సుబ్బారావు.

★

జిల్లాకాంగ్రెసు సోషలిస్టు పార్టీ, విశాఖపట్నం.

నిన్న సాయంత్రం 5 గంటలకు పైపార్టీ యొక్క సమావేశం బి. సుందరరామమూర్తి గారి అధ్యక్షతను సమావేశమై, క్రింది తీర్మానములను గావించెను.

1. సంవత్సరమునకు పార్టీ కార్యదర్శిగా కొత్తమాసు సత్యనారాయణను ఎన్నుకొనడ మైనది.

2. ఈ సభవారు తిరువాన్కూరు సంస్థానాధికారుల నిర్బంధ విధానము పట్లతీవ్ర నిరసనము దెల్పుచు, తమ పౌరసత్వ హక్కుల కొరకై అష్ట కష్టముల కోర్చి ధైర్యముతో పోరాడుచున్న ఆ సంస్థాన ప్రజలను అభినందించు చున్నారు.

విశాఖపట్నం 9—9—38 } ఇట్లు కె. సత్యనారాయణ.

★

తూ. గో. జిల్లా కాం. సో. పార్టీ. కార్యవర్గ సమావేశము.

9-9-38 తేదీ శుక్రవారం నాడు. కాకినాడలో కామ్రేడ్ సి. వి. కె. రావుగారి అధ్యక్షతను పై సామావేశము జరిగింది. సమావేశం నందు ఈక్రింది తీర్మానములు గావింప బడినవి.

1. భారతదేశ సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వా లేర్పడే వలసియున్న రోజుల్లో ప్రజల హక్కులకై ఏర్పడి పనిచేయుచున్న స్టేటు కాంగ్రెసు సంఘమును నైజాం ప్రభుత్వం వారు నిషేధించుట సామాన్య పౌరసత్వ హక్కులకు భంగకరమని యీ కమిటీ వారభిప్రాయ పడుచూ, ప్రభుత్వ చర్యను తీవ్రముగ నిరసించుచున్నారు. నైజాం ప్రభుత్వము తమ ఉత్తర్వులో అచ్చటి కాంగ్రెసు ఉద్యమానికి కులతత్వము లాపాదించుట కాంగ్రెసు ప్రతిష్టను పూర్తిగా భగ్నము చేయుటయేగాన, సంస్థాన ప్రజల హక్కుల కూడ, సంస్థా నేతరుల హక్కుల వంటి వేనని గుర్తించి. అఖిలభారత కాంగ్రెసు సంఘము వారీ విషయమై తగుచర్య తీసికొన వలసినదిగ కోరుచున్నారు.

2. తిరువాన్కూరు సంస్థానములో ప్రజలచేత స్టేటు కాంగ్రెసు ఆధిపత్యం క్రింద శాంతియుతంగా బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకై జరుగుచున్న ప్రజల ఆందోళనను అణచి ప్రస్తుత నిరంకుశ ప్రభుత్వము తుపాకులు, లాఠీలతో సాగిస్తున్న దౌర్జన్య విధానమున కమిటీ పూర్తిగ ఖండించు చున్నది. ఈ దౌర్జన్య ఫలితంగా మృతినొందిన యోధుల కుటుంబాలకు ఈ కమిటీ సానుభూతి తెలుపు చున్నది.

సంస్థానములలోని అరాజకము, భారతదేశ అరాజకములో ఒక భాగము గనుక, ప్రజా సంస్థలన్నీ సంస్థానములలోని పోరాటమును బ్రిటిష్ యిండియాలోని ప్రజా పోరాటముతో సమన్వయించి, సంస్థాన ప్రజల స్వాతంత్రోద్యమాన్ని అన్ని విధాలా బలపరచాలని ఈ కమిటీ కోరుచున్నది. సంస్థానములలోని స్వాతంత్రోద్యమాన్ని బలుపరచుట ఫెడరేషన్‌ను ఒక విధంగా ఎదుర్కొనుటే గాన అఖిలభారత కాంగ్రెసు సంఘము యీ విషయములో అవసరమైన చర్యను వెంటనే గడంగ వలెనని ఈ కమిటీ కోరుచున్నది.

3. బ్రిటిష్ సామ్రాజ్యవాదం రాబోవు ప్రపంచ సామ్రాజ్య యుద్ధంలో తన స్వార్థం కొరకు భారతదేశపు ప్రజా సామాన్యాన్ని నిరాటంకంగా సైన్యాలలో జేర్చుటకు కేంద్ర శాసన సభలో సైనిక బిల్లును ప్రజా ప్రతినిధుల యిష్టమునకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టి, ప్యాసు చేయుట భారతదేశ ప్రజలను ఇంకను తన సామ్రాజ్య నిరంకుశత్వంలో అణగద్రొక్కుట కేనని యీ కమిటీ విశ్వసించు చున్నది.

ఇట్టి నిరంకుశ బిల్లుకు భారతీయులు చెదరక తమ బానిసత్వమును శాశ్వతము చేసే సామ్రాజ్యవాద యుద్ధాలలో ఏవిధముగను పాల్గొన రాదనియు, పాల్గొనకుండునట్లు అన్ని సామ్రాజ్య వ్యతిరేక సంఘాలు ప్రయత్నించి తీవ్రమగు యుద్ధ వ్యతిరేక ప్రచారం సాగించవలసి నదనియు, యీ కమిటీ కోరుచున్నది.

4. మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం యిదివరలో నిషేధించిన పుస్తకాలపై నిషేధమును తొలగించక పోగా తిరిగి రష్యా విప్లవం 1905, మన్యంలో రైతుల తిరుగుబాటు (అల్లూరి సీతారామరాజు) అను పుస్తకములను నిషేధించుట, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకును, సామాన్య పౌరసత్వ హక్కులకును భంగకరము గాన వెంటనే నిషేధ గ్రంథము లన్నింటిపై నిషేధమును తొలగించ వలసినదిగ ప్రభుత్వమునీ కమిటీ హెచ్చరించుచున్నది.

5. భారత ప్రజల యిష్టమునకు వ్యతిరేకముగ బలవంతముగ వారిపై రుద్ద జూచుచున్న ఫెడరేషనును తీవ్రముగ ప్రతిఘటించుటకై అన్ని పట్టణ గ్రామాలలోను సభలు జరపి తీర్మానములు చేయవలసినగా పార్టీ స్థానిక శాఖలను, పార్టీ సభ్యులను యీ కమిటీ హెచ్చరించుచున్నది.

6. ఆంధ్ర రాష్ట్రంలో రైతుల, ఆర్థిక రాజకీయ హక్కులకై సాగించబడిన రైతు రక్షణ యాత్రవంటి కాంగ్రెసును బలపరచే ఉద్యమాన్ని మదరాసు ప్రభుత్వ పోలీసు రిపోర్టులో "నేరముల వివరణ"అనే శీర్షికలో ఒక నేరము క్రింద వ్రాయుట రైతు వుద్యమ ప్రతిష్టకు భంగకరమును, స్వాతంత్ర్య పోరాటానికి బలహీనకరమును గాన వెంటనే రిపోర్టులో ఆ భాగమును తొలగించవలసినదిగా మద్రాసు మంత్రివర్గమువారి నీ కమిటీ హెచ్చరించుచున్నది.

7. బ్రిటిష్ ప్రభుత్వము చట్టము చేసిన రోజుల్లో కాంగ్రెసు వాదులచే తీవ్రముగ ఖండింపబడిన క్రిమినల్ లా అమెండుమెంటు చట్టమును కాంగ్రెసు మంత్రి వర్గ మేర్పడి సంవత్సర మైనప్పటికిని యింత వరకు రద్దు చేయకపోవుట ప్రజా సామాన్యములో అసంతృప్తికి కారణ మగుచున్నది గాన వెంటనే మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము వారీ చట్టమును రద్దు చేయ పూనుకోవలసినదని ఈ కమిటీ కోరుచున్నది.

కాకినాడ 10-9-38 } పి. అనంతం కార్యదర్శి.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్య నిర్వాహకవర్గ సమావేశము.

పై సమావేశము తెనాలిలో పై సంఘ కార్యాలయములో ఆగస్టు 24, 25 తారీకులలో సమావేశమై ఈ దిగువ తీర్మానములను అంగీకరించెను.

1 రాబోయే జిల్లా బోర్డు యెన్నికలలో జిల్లా బోర్డుల పరిపాలనను గురించి మెమోరాండం, ముందు జరుగవలసిన కార్యక్రమములను నిర్ణయించి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారికి పంపుటకు శ్రీ కొడాలి ఆంజనేయులు, పి. వి. శివయ్య, అంకమ్మగార్లు గల ఒక కమిటీని నియమించుచు దీనికి అంకమ్మగారిని కన్వీనరుగా యేర్పరచడ మైనది.

2. ఒంగోలు జిల్లా బోర్డు అధ్యక్షులు కాసు బ్రహ్మానంద రెడ్డిగారు డెలిగేటు ప్రెసిడెంటు పోతుల బుచ్చప్ప నాయుడుగార్ల హయాములో కాంగ్రెసు ప్రతిష్టకు తీరని కళంకము కలిగించేట్టుగా పరిపాలన సాగించినందున వారిని రాబోవు జిల్లాబోర్డు యెన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థులగా పెట్టరాదని జిల్లా సివిక్ బోర్డును, రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారిని ఈ సభవారు కోరుచున్నారు.

3. రాష్ట్రములోని ప్రభుత్వోద్యోగులలో ముఖ్యముగా రిజస్ట్రేషన్ డి.పి. డబ్లుయు, పోలీసు, ఫారెస్టు లోకల్‌ఫండు యింజనీరింగు ఇండస్ట్రియల్ డిపార్టుమెంట్లులో లంచగొండితనం పెచ్చు పెరిగి పోయి కాంగ్రెసు మంత్రివర్గం వారి హయాములోకూడ దానిని నిర్మూలించటానికి తగిన ప్రయత్నా లింతవరకు జరిగి యుండలేదు. కాబట్టి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం వారు ప్రతి జిల్లా కాంగ్రెసు సంఘంచేత ఒక విజిలెన్సు కమిటీని వేయించి, వారు రైతు సంఘాలనుండి. వ్యవసాయదారి కూలి సంఘాలనుండి కూడా సభ్యులను కోఆప్టు చేసుకొనే యేర్పాటుచేసి ఆ యా జిల్లాలలో ప్రబలుతూయున్న లంచగొండితనాన్ని గూర్చి వారు తెలుసుకొన్న విషయాలను సమగ్రంగా ప్రభుత్వమువారికి రిపోర్టు పంపుతూ, ప్రభుత్వం వారిచేత లంచగొండితనం విషయంలో కఠినమైన చర్య తీసుకోబడునని అన్ని డిపార్టుమెంట్లులోని ప్రభుత్వోద్యోగులకు పంపే యేర్పాటు చేయించవలెనని ఈ సభ వారు కోరుచున్నారు, ఈ విషయములో ప్రభుత్వము వారు ఉద్యోగస్థులకు పంపిన సర్క్యూలరును పత్రికల ద్వారా ప్రజాసామాన్యానికి తెలియ పర్చడం అవుసరం.

4. జమీందారి విచారణ సంఘం వారి నివేదికను వెంటనే ప్రచురించి అసెంబ్లీలో వెంటనే జమీందారీ రైతు పక్షానికి కావలసిన బిల్లును ప్రవేశ పెట్టవలసిందని ఈ సంఘం వారు ప్రభుత్యం వారిని కోరుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం వారిని, బిల్లును తొందరలో అసంబ్లీలో ప్రవేశ పెట్టించడానికి తగిన ప్రయత్నాలు చేయించ వలెనని కూడా యీ సభవారు కోరుతున్నారు.

5. మనపార్టీ సభ్యులు కొందరు గ్రామ పంచాయితీ బోర్డులలోను, మునిసి పాలిటీలలోను కూడా మెంబర్లగా ఉన్నారుగనుక వారే కార్యక్రమాన్ని అక్కడ అనుసరించవలసిందీ సూచిస్తూ ఒక ప్రణాళికను తయారు చేయడానికి (1) పి. వి. శివయ్య (2) లావు అంకమ్మ (3) కొడాలి ఆంజనేయులు గార్లను కమిటీగా వేయడమైనది. కన్వీనరుగా లావు అంకమ్మ గారిని నియమించడ మైనది.

6. తిరువాన్కూరులో యువజన సభకు రాదలచిన కమలాదేవి చటోపాధ్యాయ పైన 15 రోజుల వరకు ఉపన్య శించరాదను నిషేధమును ప్రయోగించి ఆమెను అరెస్టు చేసినందులకు యువజన నాయకులను అరెస్టు చేసినందులకు లోగా విద్యార్థుల పైన లాఠీచార్జి చేసినందులకు తిరువాన్కూరు ప్రభుత్వంవారి చర్యలు యీ సభవారు తీవ్రముగా ఖండించు చున్నారు.

[illegible] కాశీ పట్టణం రైతులు తమయొక్క హక్కులు కొరకు పోరాడు తున్నప్పుడు ప్రభుత్వ అధికారులు చాలమంది రైతుల మీద 144 సెక్షను ప్రయోగించుట, 10 మంది మీద 107 సెక్షన్ జారీ చేయుట కుడివారం హక్కుకు భంగకరంగాఉన్నది. అచ్చట శాంతి నెలకొల్పుటకు గాను వ్యవహారములు పూర్తి అయ్యే వరకు తిరిగి రైతులపై ఎట్టి నిర్బంధ చట్టమున్ను అమలు జరుపకుండ భూములు వ్యవసాయం చేసుకునే హక్కుల నిమ్మని ప్రభుత్వం వారికి యీ సభ వారు సూచించుచున్నారు.

8. యుద్ధ ప్రతికూల ప్రచారమును, సైన్యంలో ఎవ్వరినీ చేరకుండా చేయు నుద్దేశంతో చేయు ప్రచారమును అణచుటకు గాను తాము, పాల్గొనే సామ్రాజ్యవాద యుద్ధములో తమకు సాయంగా తగినంతప్రోద్బలంతోటి యిండియాలోని జనాన్ని, ధనాన్ని తమ ఇష్టానుసారంగా ఉపయోగించుకొని తమయొక్క సామ్రాజ్యవాద దోపిడి యభిలాషను సాగించుకొంటూ ఇండియానుశాశ్వతంగా తమకు బానిస దేశంగా యుండేటట్టు చేసుకోటానికి బ్రిటీషు ప్రభుత్వం వారు మనకుండే ప్రజా తంత్ర హక్కు లన్నింటిని నాశనము చేసి స్వాతంత్ర్య పోరాటాన్ని బలహీనపరచు అతి నిరంకుశ చట్టము అగు క్రిమినల్ లా సవరణ బిల్లును తీసుకొచ్చినందులకు ప్రభుత్వం యొక్క నిరంకుశ చర్యను యీ సభ వారు తీవ్రముగ ఖండించుచున్నారు.

బ్రిటిషు ప్రభుత్వం వారు కేంద్ర శాసనసభలో యీ బిల్లును ప్రవేశపెట్టి చర్చ సల్పుతున్న సమయంలోనే మద్రాసు శాసన సభలో క్రిమినల్ లా అమెండుమెంటు రద్దుకు గాను తేబడిన తీర్మానమును రాజగోపాలాచారి గారి మంత్రివర్గంవారు ప్రతికూలిస్తూ ఆ యాక్టును సమర్థించడం కేంద్ర శాసన సభలోని క్రిమనల్ లా సవరణ బిల్లును అనుకూలంగా బ్రిటిషు ప్రభుత్వం గావించిన సమర్థనను మరింత దృఢపర్చుటకు ఆ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెసు పార్టీ వారి ప్రతికూలతను బలహీనపర్చుటకు ముఖ్య సాధనంగా పరిణమించి కాంగ్రెసు ఎన్నిక ప్రణాళికను ఉల్లంఘిస్తూ కాంగ్రెసు ఉద్యమాన్ని బలహీనపర్చును గాన ఎన్నికల ప్రణాళికకు విరుద్ధమైన రాజగోపాలాచారి గారి యీ వైఖరిని యీ సభవారు నిరశించుచున్నారు. రాజగోపాలాచారిగారి మంత్రివర్గం త్వరలో క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టును రద్దు చేయవలెనని హెచ్చరించుచున్నారు.

బ్రిటిషు ప్రభుత్వం తీసుకొని వచ్చిన క్రిమినల్ లా అమెండుమెంటు బిల్లు ప్రతిఘటించడానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం, ఆందోళన సాగించుటకు కాంగ్రెసు కమిటీలు మొదలగు ప్రజా సంఘాలన్నీ కలసి నిరసన సభలు, నిరశన ప్రదర్శనాలు,యుద్ధ ప్రతికూల ప్రచారం యుద్ధ ప్రతికూల కాన్ఫరెన్సులు జోరుగా సాగించవలసినదని కోరుచున్నారు.

కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టీ లన్నీ యీ విషయములో తీవ్ర శాసన సభాందోళన కూడా సాగించాలి యీ సందర్భంలో గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘం ఫెడరేషను, యుద్ధప్రతికూల ప్రచారమునకు కాన్ఫరెన్సు జరుపుటకు ఒక సమావేశపు ఉపసంఘాన్ని నియమించి ఆఉపసంఘమును యితర సామ్రాజ్య వ్యతిరేకసంఘాల తరపున ప్రతినిధులను కూడా తీసుకొనవలసినదిగా నిర్ణయించినందులకు యీ సభవారు అభినందించుచున్నారు.

9. కాన్పూరు మిల్లు యజమానులు అచ్చటి పనివారల సమ్మె కంతటికిని, ఆ సమ్మెలో మితిలేని దౌర్జన్యం చెలరేగటానికి కమ్యూనిస్టులే కారకులు. వీరి మీద తీవ్ర చర్య తీసుకోవాలంటూ అచటి కాంగ్రెసు మంత్రి వర్గంచే వారిపై నిర్బంధ విధానాన్ని అమలు జరిపించు నుద్దేశ్యముతో ఆ మంత్రి వర్గానికి చూపి నపుడు ప్రధాన మంత్రి గోవింద వల్లభ పంతు హృదయ పూర్వకంగా కమ్యూనిస్టులను, వారి ప్రచారమును, విధానమును, సిద్ధాంతములను సమర్థించగా, అంతే కాకుండా దేశమంతటా సరోజినీ నాయుడుతో సహా అన్ని ప్రజా తంత్ర శక్తులు ఐక్య కంఠంగా అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ దాని శాఖల మీద నిషేధం తొలగించమని తీవ్ర ఆందోళన సాగుతుంటగా, యు. పి, మంత్రి వర్గంలో మంత్రి యగు విజయ లక్ష్మీ పండిట్ కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని తొలగించమని బిల్లును ప్రవేశ పెట్టటానికి తీవ్ర కృషిచేసిన తార్కాణం మన కన్పైడుట నుండగా, ప్రజా తంత్ర కార్యక్రమాన్ని కొనసాగించు సంపూర్ణ లక్ష్యంతో పని చేయవలసి యున్న ప్రజా తంత్ర మంత్రివర్గ మగు మన మద్రాసు కాంగ్రెసు మంత్రి వర్గం దానిపై నిషేధాన్ని తొలగింప జేసే ప్రమేయాన్ని అంటించుకో కుండాను పైగా స్వాతంత్ర్య పోరాటాన్ని పెంపొందించుటకు ముఖ్య లక్ష్యంతో పాటుపడుచున్న కమ్యూనిస్టు ప్రచారము దౌర్జన్య పూరితమని మన దేశపు సభ్యత్వమును, అధ్యాత్మక తత్వాన్ని. మతాన్ని, పారం పార్యంగా వస్తూ ఉన్న మన సాంఘిక సాంప్రదాయములను నాశనం చేస్తున్నవనే మొదలుగా గల బూటకపు కారణాలను జూపి, దానిని గురించి దుష్ట ప్రచారం చేయటం కాంగ్రెసు మంత్రిత్వం చేయవలసిన కార్యాలు కావని. కాంగ్రెసు ఎన్నిక ప్రణాళిక పేర్కొనని, ప్రజా ఉద్యమంలోని ప్రజా శక్తుల మధ్య తీవ్ర అభిప్రాయ భేదములును కలుగజేసి పెంపొందించుచున్న ఐక్యతను నాశనం చేస్తయి అని, ప్రజా తంత్ర హక్కులను అరికట్టు యిట్టి కార్యాలకు మన మంత్రి వర్గం బాధ్యులు కాపటం బ్రిటిషు ప్రభుత్వం సోషలిస్టులు, కమ్యూనిస్టులు యితర ప్రజా శక్తులపై ప్రయోగించు నిర్బంధ విధానానికి సాధనంగా ఉపయోగ పడుతున్నారని అభిప్రాయ పడుతూ మదరాసు మంత్రి వర్గం యొక్క యీ సంకుచిత చర్య పట్ల ప్రజా ఉద్యమంలో పాల్గొను చున్న తీవ్ర శక్తుల విషయంలో అది చూపుచున్న రీ యాక్షనరీ వైఖరీ పట్ల అసంతృప్తి నిరసనను ప్రకటిస్తున్నారు-మదరాసు మంత్రి వర్గపు యిట్టి ప్రజా తంత్ర విఘాతపు కమ్యూనిక్కును కాంగ్రెసు కమిటీలు మొదలుగా గల సామ్రాజ్య వ్యతిరేక సంఘాలన్ని కలసి తీవ్రంగా ఖండించవలసినదని కోరుచున్నారు.

10. కార్మికులు చేయు పికిటింగు దౌర్జన్య పూరితంగా పరిణమించునని అట్టి దౌర్జన్యపు పికిటింగును కాంగ్రెసు మంత్రి వర్గాలు, పోలీసు సహాయంతోటి అణచ వలసినదిగా గాంధీగారిచ్చిన స్టేటుమెంటుకు, కాంగ్రెసు మంత్రి వర్గాలు దేశంలో జరుగుచున్న అల్లకల్లోలాలను అరికట్టడంలో శాంతియుతం కాకుండా పోలీసు, మిలటరీ సహాయ్యాన్ని ఉపయోగించుకో వలసినంత స్థితి సంభవిస్తే కాంగ్రెసు మంత్రి వర్గాలు మంత్రి పదవులలో నుండి విరమించుకొని రావాలని లోగడ గాంధీగారే చెప్పిన స్టేటుమెంటుకు పూర్తిగా పరస్పర బేధ మున్నదని, కార్మికులు చేయు పికెటింగు సందర్భములో దౌర్జన్యం చెలరేగుచున్నదంటె మిల్లు యజమానులు వీరి కనీస కోర్కె నంగీకరించకుండా వీరి సమ్మె భగ్నం చేయుటకు గాను పోటీగా క్రొత్త పనివారిని పనిలోకి తీసుకొని వస్తూయుండటము వల్లను పోలీసు నిర్బంధవిధానాన్ని ఉపయోగింపచేస్తూ ఉండటంవల్లనూ సంభవిస్తున్నదని,యిట్టి నిజస్థితులకు విరుద్ధంగా వచ్చిన భోగట్టాను బట్టి నిజ పరిస్థితులను తెలుసుకోకుండా గాంధీగా రిచ్చిన స్టేటుమెంటు కాంగ్రెసు ప్రణాళిక, అంగీకరించిన పికెటింగు హక్కును నిర్మూలిస్తున్నదని మిల్లు యజమానుల, యింపీరిస్టుల దౌర్జన్యమును పురికొల్పు తున్నదని స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన పాత్ర వహిస్తున్న కార్మికులను అణచిపెట్టి యుంచటం ద్వారా ఆ ఉద్యమాన్ని బలహీన పరచునని అభిప్రాయ పడుతూ అట్టి పరస్పర విరుద్ధమైన మాటలు పోరాటానికి ఏ విధంగాను సాయపడవు కాబట్టి గాంధీగారి అట్టి స్టేటుమెంట్ల పట్ల యీ సభవారు అసంతృప్తి వెలిబుచ్చు చున్నారు.

11. కార్యనిర్వాహక సభ్యులైన కల్లూరు సుబ్బయ్య గారి స్థానే మాచల వీరభద్రరావుగారిని తీసుకోవడ మయినది:—

సత్యాన్వేషణం

—కథ

అనగా అనగా ఒక ఊరు. ఆ వూళ్ళో ఇద్దరు అన్నదమ్ము లుండేవారు. వాళ్లు పొలాలు దున్నేవారు. వాటిని తమ కన్నీళ్ళతో తడిపేవారు. ఒంట చాకిరితో నడుములు వొంగిపోయాయి. పండే పంటా, గొడ్డూ గోదా అంతా పాన్ (జమిందారు)లే తీసుకపోయేవారు. వాటికి బదులు తన్నులు—దెబ్బలు—తిట్లు.... ఇవీ వీరు పొందేది.

ఇలా ఒక సంవత్సరం గాదు, రెండు సంవత్సరాలు గాదు, వాళ్ళ జీవించింది. అలా ఎన్ని సంవత్సరాలు జీవించారో ఎవరికి గుర్తుండదు. అలాగే వాళ్ళ పొరుగువాళ్లు — ముజీక్‌లు (రైతులు) నివసించారు.

ఇంకొకళ్ళ పొట్ట నింపడమేగాని తమ పొట్ట నిండక పోవడంచేత ఆ అన్నదమ్ములు విసుగెత్తి పోయారు. "సత్యం" ఎక్కడ ఉందో అన్వేషించుదామని మాతృభూమి — రష్యా అంతా తిరుగుదామని నిశ్చయించారు.

అందుకని ఒక నెల—రెండు నెలలు—ఒక్క సంవత్సరం తిరిగారు. ఒక పెద్ద గ్రామానికి చేరుకొన్నారు. ఆగ్రామ మధ్య ఒక జమీందారు ఇల్లుఉన్నది. దాని వెనుక ఒక రాతి దేవాలయం (క్రైస్తవ చర్చి) ఉన్నది.

"మనం ఇక్కడికి పోయి సత్యం ఏమిటో అడుగుదాం" అని అనుకొన్నారు సోదరులు.

ఊళ్లోకి నడుస్తుండగా జమీందారు కన్పించాడు; బండిలో కూర్చుని ఉన్నాడు. "ఎవరి రైతులయ్యా మీరు? ఎక్కడి నుండి వస్తున్నారు? ఇక్కడ ఏమి వెదుకుతున్నారు?" అని ప్రశ్నించాడు.

"మేము దరిద్రంలో, ఆకలి బాధలో బ్రతికాం. బ్రతుకుతున్నాం. ఇంకా ఇలాగే బ్రదకడానికి మాకిక బలం లేదు. మేము "సత్యం"ను అన్వేషింప బయలుదేరాం. అది కన్పించితే మాకి బాధ పోతుంది. స్వామీ, మాకది ఎట్లు లభ్యం అవుతుందో చెప్పగలరా?" అని అన్నారు.

"ఆ(, మీరు సరిగ్గా సరియైన మనిషి వద్దకు వచ్చారు. మీకు నిజంగా 'సత్యం' కావాలంటే చూపిస్తాను. కాని మొదట మీరు నాకు కొంత పని చేసిపెట్టాలి." అన్నాడు పాన్.

అన్నదమ్ములు వొప్పుకొన్నారు.

వారు పనిచేశారు. చచ్చేట్టు చేశారు. వారు దున్నిన భూమిని తమ కన్నీళ్ళతోనే తడిపారు. అలా ఒక సంవత్సరం గడిచింది. పాన్ వద్దకు వచ్చి ఇలా అన్నారు.

"ప్రభూ, మీకు మేం పనిచేశాం. 'సత్యం' ఎక్కడ దొరుకుతుందో చెప్పండి."

"నేను చెప్పేది, మీకే గాదు-మీవంటి బీదలందరకూ సత్యం. అదేమంటే, 'మీరు బీదలు. మావంటి జమీందార్లకు పని చేయడానికి పుట్టారు." అని ఆ జమీందారన్నాడు.

అన్నదమ్ము లిద్దరూ ఉమ్మివేసి అక్కడనుండి వెళ్ళిపోయారు. ఒక నెల—రెండు నెలలు—ఒక సంవత్సరం తిరిగారు. ఒక మత గురువును చూచారు.

"తండ్రీ, "సత్యాన్ని" మేమెక్కడ కన్గొనగలమో చెప్పండి." అని అన్నారు.

"సత్యం మీకు లభిస్తుంది. దైవాంశ సంభూతుడగు జార్ ప్రభువు (రష్యా చక్రవర్తి) నుండి ప్రార్థనలు చేసి మీకు తెస్తాను. కాని దానికి మీరు నాకు పనిచేసి పెట్టాలి"

సోదరులు దాని కంగీకరించారు.

వారు పని చేశారు చేశారు శక్తి అంతా ధార బోసి. భూమి దున్ని తమ కన్నీళ్లతోనే నీరు పెట్టారు. అలా ఒక సంవత్సరం జరిగింది. మతాధిపతి వద్దకువచ్చి తమ పూర్వపు ప్రశ్ననే వేశారు. ఆ మహాత్ముడు ఇచ్చిన సమాధానం ఇది.

"మీపని మీరు బాగా చేయండి. పనిచెయ్యక భగవంతుడికి కోపం తెప్పించకండి. ఇదే మీకు కావలసిన సత్యం."

ఆ అన్నదమ్ములు మళ్ళా ఉమ్మి వేసి పోయారు.

వారొక వర్తకుని వద్దకు వచ్చారు. అతడు పాన్ కంటె, మత గురువు కంటె బాగా బలిసి ఉన్నాడు. మన భాయీలు తమ పూర్వ ప్రశ్ననే వేశారు.

"అల్ రైట్! మీకు 'సత్యం' బోధింతాను. కాని మొదట మీరు నాకు పనిచేసి పెట్టాలి." అన్నాడు షాహుకారు.

వారందుకు సరే నన్నారు. వారు పని చేసి చేసి నడుములు వంగిపోయాయి. ఇది ఆ షాహుకారు బోధ: "పెద్ద మనుష్యుల్ని ఎలా మోసం చేయాలి? తప్పుడు తూనికలతో బీదల్ని ఎలా దోపిడి చేయాలి?" అని. మొదటి సంవత్సరం పూర్తిగాక ముందే చిన్న తమ్ము డన్నాడు గదా:

"మన రైతులకు ప్రపంచంలో ఎక్కడా 'సత్యం' అనేది కన్పించడం లేదు. ఇంకా ఊరక తిరగడం దేనికి?"

అలా అని తన ఇంటికి వెళ్ళిపోయాడు.

కాని పెద్దవాడు మానివేయలేదు. 'సత్యం' పరిశోధించకుండా ఇంటికి వెళ్ళదలచ లేదు అతను. ఒంటరిగానే తిరిగాడు. తిరిగి తిరిగి ఒక ఫ్యాక్టరీ యజమాని వద్దకు చేరాడు. ఇతడు జమీందారు కంటె, మతగురువు కంటె వర్తకుని కంటె, ధనవంతుడు; వాళ్ళకంటె బలిసి కూడా ఉన్నాడు.

మన పెద్దవాడు యజమానిక్రింద పనిచేయడం ప్రారంభించాడు. ఆ ఫ్యాక్టరీలో ఇంకా ఎందరో కూలీలు పని చేస్తున్నారు.

ఏళ్ళ తరబడి వాళ్ళు పని చేశారు. చేసి చేసి వాళ్ళ రక్తం ఇంకిపోయింది. ముఖంపై ముడతలు వచ్చాయి. నడుములు వంగిపోయాయి. కాని వారికి 'సత్యం' గోచరించలేదు. కార్మికులేదో చెవిలో చెప్పుకోడం మన పెద్ద సోదరుడు విన్నాడు. అది:

"ఒకానొక మనిషి ఉన్నాడు. ఆయన పేరు లెనిన్. ఆయన పీటర్సుబర్గులో ఉత్తరాన ఉంటాడు. ఆయనకు ఒక్కడికి తెలుసునట సత్యం."

పెద్ద భాయీ చెవిని ఈమాట పడింది, ఆ మనిషి కోసరం వెదకడానికి పోయాడు.

రోజుల కొలది — నెలల కొలది తిరిగాడు ఆ మానవుడు. చిట్ట చివరకు పీటర్సుబర్గు వచ్చాడు. తనలాగానే ఫ్యాక్టరీలో పని చేసిన ఒక కార్మికుని కలిసికొని ఇలా ప్రశ్నించాడు:

"లెనిన్ ఎక్కడ దొరుకుతాడు?" రహస్యంగా చెవిలో చెప్పాడు ఆ కార్మికుడు:

"నాతో రా; నేను దోవ చూపుతాను."

వాళ్లిద్దరూ బయలుదేరారు. సాధారణంగా కనపడే ఒక గదికి వచ్చారు. ఆ గది నిండా పుస్తకాలు. అక్కడో మనిషి కూర్చుని ఉన్నాడు. ఆయన దుస్తులు విలువైనవికావు. కాని, నీటుగా మాత్రం ఉన్నాయి, ఆయన ఇలా అన్నాడు.

"రండి. క్షేమమా? ఏమైనా చెప్పాలా నాతో?"

పెద్ద సోదరుడు తాను 'సత్యం' కొరకు రష్యా అంతా తిరిగానని, ఎక్కడా కన్పించ లేదని చెప్పాడు. లెనిన్ అతనితో చాలాసేపు సంభాషించాడు. లెనిన్ ఫ్యాక్టరీలోని కార్మికులను గురించి, అతని గ్రామంలోని బీదలను గురించీ, అడిగాడు. తర్వాత ఇలా చెప్పాడు:

"నీవు ఫ్యాక్టరీకి వెళ్ళి మంచి పని చేశావు. అన్నిచోట్ల కంటే ఫ్యాక్టరీలోనే నీవు సత్యాన్ని తెలుసుకోగలవు. సత్యమెక్కడో లేదు. నీ కష్టపడే రెక్కలలోనే ఉంది".

లెనిన్ ఇంకా అతనికి కార్మికుల 'సత్యం' కొరకు పోరాడమని చెప్పాడు. జమీందారు, వర్తకుడు, పారిశ్రామిక యజమాని, మత గురువు-వీళ్ళకి బానిసత్వం చేయడంగాదు అని జారు చక్రవర్తితో సహా వీరందరినీ తరమగల శక్తివారికెలాఉందో, అదిగూడ లెనిన్ చెప్పాడు.

మన సోదరుడు మళ్ళా ఫ్యాక్టరీకి వెళ్ళి పోయాడు. రహస్యంగా చెవుల్లోను అతడు లెనిన్ చెప్పిన సత్యాన్ని ఊదసాగాడు. అది వారు విని మరికొందరికి చెప్పారు. ఒక పది మంది ఒక వంద మందికి చెప్పారు, వారు మరో వేయి మందికి.... అలా ప్రపంచమంతా లెనిన్ 'సత్యం' ప్రాకిపోయింది.

వారు ఫ్యాక్టరీలలోను, గ్రామాలలోను ఈ సత్యాన్ని ప్రచారం చేశారు. అది కార్మికులను రైతులను పోరాడమని ప్రబోధించింది. వారు మేల్కొన్నారు. 1917 నవంబర్‌లో "సత్యం" పల్కింది. అది చెవులలో రహస్యంగానూ, గుసగుసలగానూ కాదు. ప్రపంచమంతా వినేటట్లు ప్రతిధ్వనించింది.

కార్మికులు, రైతులూ, యజమానులతోను జమీందార్లతోను నిర్దాక్షిణ్యంగా పోరాడారు. లెనిన్ వారల నడిపాడు, తన సహాయకారి యగు స్టాలిన్‌తో. అందుచేత లెనిన్ 'సత్యమే' చివరకు నవంబరు (1917)లో జయించింది.

(రష్యన్ కథకు అనువాదం)

మావో-సీ-యంగ్ జీవితం

(7 వ పేజీ తరువాయి)

అమధ్యే. నేను చదువుకొనే టప్పుడు మా రాజూ రాణీ చచ్చిపోయారని విన్నాను. నేను వినేటప్పటికి కొత్త రాజు వచ్చి రెండేళ్లు అయింది. చక్రవర్తి, చక్రవర్తి ఉదోగస్తులూ మంచివాళ్లు, తెలివైనవాళ్లు, నిజాయితీ అయిన వాళ్లు అని అనుకుంటూ ఉండేవాడిని. చక్రవర్తిత్వానికి వ్యతిరేకిని గాలేదు ఇంకా. ఏదో కొద్ది సంస్కరణ సరిపోతుందని అనుకునేవాడిని. చీనాను పాలించిన మహారాజుల చరిత్రలు తలపుకు తెచ్చుకొని మురిసిపోయే వాడిని. వాళ్ళని గురించి పుస్తకాలు తెగ చదివే వాడిని-అప్పుడే విదేశాల చరిత్రను చదువుట మొదలెట్టాను. అమెరికా విప్లవాన్ని గురించి ఒక వ్యాసం చదివాను. "18 సంవత్సరాలు హోరాహోరి పోరాడి, వాషింగ్టన్ తన దేశాన్ని జయించి కట్టుదిట్టం చేశాడు" అని అందులో మొదటి వాక్యం. నేను అమెరికాని గురించి వినడం అదే మొదటిసారి. "ప్రపంచ వీరులు" అనే పుస్తకము ఒకటి కూడా అప్పుడే చదివాను. అందులో నెపోలియన్, పీటర్ ది గ్రేట్, రూసో, లింకన్ మొదలయిన వారు చాలామంది చరిత్రలు చదివాను.

చాంగ్‌షాలో చదువు.

చాంగ్-షా ముఖ్య పట్నం వెళ్ళాలని ఎంతో మనసుగా ఉండేది నాకు. మా ఊరి కది 120 'లీ'ల దూరం. అక్కడెంతో మంది జనం, ఎన్నో స్కూళ్లు-ఇంకా ఎన్నో చిత్రాలు గవర్నరు మకాం, అన్నీ వుంటాయని, ఎంతో బాగుంటుందని విన్నాను. నన్నక్కడికి తీసుకెళ్ళి దిగబెట్ట వలసిందని మా మేష్టారుగారి నడిగాను. సరేనని ఒప్పుకున్నాడాయన. తీరా వెళ్లిన తరువాత నన్ను చేర్చుకుంటారో చేర్చుకోరో అనీ, నాకా బడిలో చదువుకొనే భాగ్యం ఉందా? అనీ అనుమానిస్తూ చాంగ్-షా కాలి నడకనే వెళ్ళిపోయాను. వెళ్లే వెళ్ళగానే నన్నా స్కూలులో చేర్చుకొనే టప్పటికి ఇంత సులభమా అని ఆశ్చర్యపోయాను. అప్పటికప్పుడే రాజకీయ పరిస్థితులు అంచెల మీద మారిపోతున్నాయి. ఆ స్కూలులో 6 నెలలకంటె ఎక్కువ ఉండటానికి వీలు లేకపోయింది.

(ఏషియా అను మాస పత్రిక నుండి)

"నేషనల్ ఫ్రంటు"ను రక్షించండి!

ఒక్కొక్క కామ్రేడ్ ఒక చందాదారుని చేర్పించి ఒక రూపాయిని చెల్లించాలి!!

కామ్రేడ్స్!

జులైలో ఒక్కొక్కరు, ఒక చందాదారుని చేర్పించి ఇంకా ఒక రూపాయిని "నేషనల్ ఫ్రంటు"కు పంపాలని స్లోగన్ ఇచ్చాం. ప్రతివారు 5-0-0 (4-0-0+1-0-0) పంపుతారని ఆశించాం. కాని జులైలో రు 192-0-0, ఆగస్టులో 194-8-0 మాత్రమే మాకు వచ్చింది. ఇదివరకు మాకు ఆగస్టులో 500-0-0 సెప్టెంబరులో రూ. 1000 రావాలెనని లేకపోతే పత్రికమూని వేయాలిని వస్తుందని వ్రాశాం. కాని వచ్చిన ఫలితాన్ని బట్టి, కామ్రేడ్స్ 'సిస్టమాటిక్'గా చేర్పించుట లేదు అనీ, జులైలో ఇచ్చిన స్లోగన్ ఇంతవరకును పూర్తి చేయలేదనే తేలింది.

ఇక మీరు మీ సాధారణమైన ఆచరణ యోగ్యమైన డ్యూటీ చేయకపోతే మేం పత్రికను ఎలా నడపగలమని ఊహించుతారు? మేము నేషనల్ ఫ్రంటును పోకుండా నిలబెట్టాలని, మా శక్తికొద్దీ ప్రయత్నించు తున్నాం. కాని కొందరి ప్రయత్నాలచే అది నెగ్గదు. అందరూ తమ శాయశక్తుల దానికై పనిచేస్తేనే అది నెగ్గుతుంది.

నేనిదివరకు చేసిన విజ్ఞప్తులను, దీనిని, చాల తీవ్రంగా ఆలోచించి, ముందు ఏమి చేయాలో, నేషనల్ ఫ్రంటులో ఇచ్చిన స్లోగన్ ఎలా పూర్తిచేయాలో, ఆలోచిస్తారని నమ్ముతున్నాను. అభివందనాలు.

ఇట్లు
పి. సి. జోషీ,
ఎడిటర్, నేషనల్ ఫ్రంటు.

★ ★ ★

దివి తాలూకా రైతులకు హెచ్చరిక.

లోగడ ప్యాసయిన ఋణ పరిష్కార చట్టమునకు సహాయముగా రైతులకు అప్పుల నిచ్చుటకు మదరాసు ప్రభుత్వమువారు 50 లక్షల రూపాయలు మంజూరి చేసిరి గాన యీ సమయమును రైతులు ఉపయోగించు కొనుట చాల మంచిది.

వివరం

5 వేల రూపాయల ఆస్తిగాని, వేయి రూపాయిలు ఆస్తికి తక్కువగా గాని ఆస్తి లేకుండ వున్నవార్కి 20 వాయిదాల పై, వేయి రూపాయల వరకు అప్పు తీర్చుకొనుటకు యిత్తురు. సంవత్సరమునకు ఒక వాయిదా యిత్తురు. ఋణదాతల వత్తిడి గాని డిక్రీలుగాని వున్న రైతులకు బిల్లు ప్రకారము ఆ అప్పు తీర్చుకొనుట డబ్బునిత్తురు. ఫారములు రివిన్యూ ఇన్స్పెక్టరుగారి వద్దగాని గ్రామ మునసబ్‌గారి వద్దగాని దొరుకును.

ఇట్లు,
కాకర్ల చంద్రశేఖరరావు,
ప్రెశిడెంటు
దివి తాలూకా రైతు సంఘం.

★ ★ ★

కృష్ణాజిల్లా యువజన సంఘము

5-9-38 తారీఖున పీరవల్లిలో కృష్ణా యువజన సంఘము కడియాల గోపాలరావుగారి అధ్యక్షతను సమావేశమైనది. ప్రథమమున గుత్తికొండ సత్యనారాయణ మరణమునకు [illegible] విచారము తెల్పుచున్నూ, తిరువాన్కూరు ప్రభుత్వపు అమానుష చర్యల [illegible] నిరసనము [illegible] తెల్పుచున్నూ తీర్మానింపబడ్డది. [illegible] చివరి వారమున గన్నవరంలోని కృష్ణా జిల్లా రైతాంగ విద్యాలయావరణములో చెడుగుడు, వరుగు, బ్యాడ్మింటను, ఈత, లాంగ్ జంపు, హైజంపులలో పందెములు జరుపుటకును, అచ్చటనే యువజనుల విజ్ఞానాభి వృద్ధికై వక్తృత్వ పోటీ పరీక్షలు, వ్యాస రచనా పోటీ పరీక్షలు జరుపుటకును, ఇందుల కవసరమైన సర్వాధికారముల నిచ్చుచూ, శ్రీ కడియాల గోపాలరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు, చంద్ర రాజేశ్వరరావు గార్లను ఒక సంఘముగాను నియమించుచును వక్తృత్వ వ్యాసరచనా పోటీ పరీక్షలలో మద్దుకూరి చంద్రశేఖరరావు (నవశక్తి పత్రికా సంపాదకులు) యం. వెంకటాచారి యం. ఎ. గార్లను సలహాదారులుగాను తీర్మానించ బడినది. జమీణా రైతుల కష్టములను విచారించుటకును, పశ్చిమ కృష్ణా కాంగ్రెసు సంఘం వారిచే నియమించబడ్డ లంక గొండితనపు విచారణ కమిటీకి సహాయము చేయుటకును 15 గురు వలంటీయర్లు గల రెండు దళములను ప్రచారమునకు పంపించుటకు ఏర్పాటు చేయబడ్డది.

ఇట్లు,
రాజగోపాలరావు.
ప్రధాన కార్యదర్శి.

★ ★ ★

అదీ —ఇదీ —అన్నీ

విద్యార్థి సంఘం.

గన్నవరము

7-9-38 తారీఖున గన్నవరం విద్యార్థి సంఘ యాజమాన్యమున హైస్కూలు ఆవరణలో గొప్ప బహిరంగ సభ జరిగినది. సభకు పశ్చిమ కృష్ణా కాంగ్రెసు అధ్యక్షులయిన పేట బాపయ్యగారు అధ్యక్షత వహించిరి. విద్యార్థి సంఘాల ఆవశ్యకత, విద్యార్థుల కర్తవ్యములను గూర్చి కాట్రగడ్డ నారాయణరావు యమ్. యల్. ఎ., కాట్రగడ్డ రాజగోపాలరావు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి, గన్నవరం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు జోసెఫ్‌గారలు ఉపన్యాసముల గావించిరి. యిచ్చట అక్టోబరు చివరి వారములో కృష్ణాజిల్లా విద్యార్థి మహాసభ జరుపబడుటకు ఏర్పాట్లు చేయబడు చున్నవి.

బి. యస్. సుబ్బారావు,
విద్యార్థి సంఘ కార్యదర్శి.

★ ★ ★

పాలకొల్లు విద్యార్థి సంఘం

ది 1-9-38 సాయంత్రం గం. 4-40 ని. పాలకొల్లు హైస్కూలు విద్యార్థి సంఘ బహిరంగ సభ మునిసిపల్ కమీషనరు గారయిన జె. సాంబయ్య చౌదరి, బి. ఎ. గారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది. అందు ఈ క్రింది తీర్మానములు ఆమోదించ బడినవి. విద్యార్థి సంఘము ప్రతి స్కూలుకు యుండవలెనని చెప్పుచు దాని ప్రయోజనములను విద్యార్థి సంఘ కార్యదర్శి మహీధర సీతారామ శాస్త్రిగారు సవిస్తరముగా ఉపన్యసించిరి. [illegible] స్కూలు అభివృద్ధిలోస్కూలు దానికి ఆటంకమైన [illegible] [illegible] విద్యార్థి సంఘ ప్రెసిడెంటు గారు ఉపన్యసించిరి.

మా స్కూలునకు మంచినీటి కుళాయి మిక్కిలి అవసరమని ఉపన్యసించుచు అది లేకపోవుటచే కల్గు నష్టములను సవిస్తరముగా విద్యార్థి సంఘ ప్రెసిడెంటుగారు అయిన ఈరంకి నారాయణమూర్తిగారు ఉపన్యసించిరి.

పాలకొల్లు మునిసిపల్ హైస్కూలు యొక్క పరీక్ష కేంద్రము తీసివేయు ప్రపోజల్ వలని నష్టములను గూర్చి ఉపన్యసించుచు ప్రభుత్వమువారిని అనగా S. S. L. C. బోర్డువారిని యథాప్రకారముగా కేంద్రము ఇప్పించమని తీర్మానించుచు ఈరంకి నారాయణమూర్తిగారు తెల్పిరి. అంత అధ్యక్షులైన జె. సాంబయ్య చౌదరి బి. ఎ. గారు మన స్కూలునకు విద్యార్థి సంఘ మవసరమనియు, అది క్రమ శిక్షణ ప్రకారం నడుచుకొన వలెననియు, మన హైస్కూలునకు పరీక్ష కేంద్రము ముఖ్యమనియు అందుచే S.S.L.C. బోర్డువారు ప్రసాదింప వలసినదనియు ప్రభుత్వము వారిని కోరుచు తాముకూడ వ్రాయుదుననియు తెల్పిరి. మంచినీటి వసతికి కుళాయి కొద్ది కాలములోనే స్థాపించెదరనియు దీర్ఘముగా ఉపన్యసించిరి.

హైస్కూలు హెడ్మాస్టరుగారు అయిన కాశీ సూర్యప్రకాశముగారు పై తీర్మానములను సమ్మతించుచు విద్యార్థి సంఘం సక్రమముగా వర్తించిన స్కూలుకు సంబంధించిన కొన్ని హక్కులపై దానికి హక్కు ఇచ్చెదమని ఉపన్యసించి విరమించిరి.

ఇట్లు,
మహీధర సీతారామశాస్త్రి
ప్రధాన కార్యదర్శి.

★ ★ ★

పి. డబ్ల్యు. డి. ఫంటు వర్కర్సు యూనియన్—ధవళేశ్వరం.

దేవత శ్రీ రామమూర్తిగారి అధ్యక్షత క్రింద వర్కర్సు సమావేశము అగునటుల రాజమండ్రి సిటీ యూతులీగు మెంబర్సు లేబరు బ్రాంచి వారు సభ ఆర్గనైజు చేసిరి. దేవత సుబ్బారావు బి. ఏ. బి. యల్. గారు అధ్యక్షులుగా యెన్నుకొన బడిరి, పబ్లికు శాఖా మంత్రిగారితో వారి కష్టములుగూర్చి సుబ్బారావు గారు మాట్లాడిరి.

(2)

యుద్ధప్రతిక్షాల ప్రచారం బిల్లు నిరసన సభ.

రాజమండ్రి సిటీ కాంగ్రెసు కమిటీవారు బిల్లు యెడల నిరసనము చూపుతూ శ్రద్ధానంద ఘాటులో బహిరంగ సభ [illegible] వెంకటస్వామిగారి అధ్యక్షత క్రింద జరిపిరి. [illegible] సత్యనారాయణాచార్య [illegible] బి. బుచ్చిరాజు, [illegible] సూర్యనారాయణ, [illegible] ఆది నారాయణ, బి. కోదండరామయ్యగార్లు బిల్లును [illegible] నిరసించుచూ తీర్మానంపై మాట్లాడిరి. [illegible] విధు [illegible] గ్రీవముగా ఆమోదించిరి.

(3)

బహిరంగ సభ.

స్టడీ సర్కిలు ప్రారంభోత్సవం.

రాజమండ్రి సిటీ యువజన కార్యాలయమునందు, కాశీ విశ్వ విద్యాలయ అధ్యాపకుల శ్రీ కాశీవట్లణం కొండయ్య యం. యస్. సి. గారు పఠన బృందం ప్రారంభోత్సవం జరిపిరి. పఠన బృందాల అవశ్యకతను గురించి 1½ గంట మాట్లాడిరి.

(4)

బి. బుచ్చిరాజు సిటీ యూత్‌లీగు స్టడీ సర్కిలు కార్యదర్శిగారి అధ్యక్షత క్రింద బహిరంగ సభ జరిపిరి. B. V. కృష్ణారాము B. A. B. L. గారు ఆంధ్ర రాష్ట్రం విషయం A. I. C. C. వారి తీర్మానం గూర్చి సత్యనారాయణాచార్య, అధ్యక్షులు యుద్ధ బిల్లును గూర్చి ప్రజలను హెచ్చరించుచూ చెప్పిరి.

రాజమండ్రి. (ఒక విలేఖరి.)

★ ★ ★

గుడివాడ తాలూకా కాంగ్రెస్ సంఘము.

ప్రాథమిక కాంగ్రెస్ సభ్యులను చేర్పించే గడువు యీ నెలాఖరుతో పూర్తియగునుగాన గ్రామ కాంగ్రెస్ వర్కరు లందరు శ్రద్ధ వహించి సెప్టెంబరు ఆఖరు తేదీలోగా సభ్యులనుచేర్పించి డబ్బుతో సహా మా కార్యాలయమునకు అందజేయవలయును. సెప్టెంబరు తరువాత చేర్పించే యెడల చెల్లబడవు. కాన ముఖ్యముగా గ్రామ కాంగ్రెస్ సంఘములు శ్రద్ధ వహించాలి.

ప్రాథమిక కాంగ్రెస్ సభ్యులను చేర్పించే పుస్తకములు మా కార్యాలయమున దొరుకును.

యిట్లు
విశ్వేశ్వరావు,
కార్యదర్శి.

లేఖలు

బెజవాడ మైను కాలువలో రాధారీ బోటు మునుగుట.

17-8-38 తేదీన రాత్రి సుమారు 8 గంటలకు ఒక రాధారీ బోటు బెజవాడ మైను కెనాల్ పీనుగుల వంతెన దగ్గర మునిగిపోయినది. ఆ మునిగిపోయిన పడవను దరికి తీయుటకు పడవల కంపెనీ వారు P. W. D. డిపార్టుమెంటు వారి యొక్క సహాయమును కోరగా అందుకు వారు సహాయము చేయక పోగా పడవల కంపెనీ వారిని చాలా కష్టపెట్టిరి. శ్రీ కృష్ణా అంధు గోపాలకృష్ణా నావిగేషన్ కంపెనీ వారు సంవత్సరమునకు రు. 600—0—0 లు P. W. D. వారికి లైసెన్సు టనేజికి గాను చెల్లించుచున్నారు. ఇంత డబ్బు చెల్లించుతున్నప్పుడు ఒక పడవ మునిగిపోతే దానికి సహాయము చేయవలసిన విధి వారిది. 18-8-38 తేదీని యజమానులు సూపరెంటెండెంటు గారిని 6 అడుగుల నీరు తగ్గించమని కోరారు. మరుసటి రోజు సాయంత్రం వరకు ఏమీ సమాధాన మివ్వలేదు. పైగా వారి చుట్టు తిరగటానికి సరిపోయింది. గవర్నమెంటుకు డబ్బు చెల్లించుచున్న పడవల కంపెనీ వారికి యిలాంటి యిబ్బందులు వచ్చుచున్నప్పుడు అధికారులు లెక్కచేయకపోతున్నారు. ఈ అగచాట్లన్ని పడి బస్తా 1 కి రు. 0—8—0 చొ॥న 260 బస్తాలు 2 రోజులలో తీసారు. ఈ నష్టంకు ఎవరు బాధ్యులు? అధికారులు సహాయం జేసివున్న యీ యిబ్బందులు కలుగవుగా?

నావిగేషన్ రూల్సు ప్రకారం పడవలు రెండు వరసలు పైగా కట్టగూడదని వున్నప్పుడు, వార్ఫు సూపర్నెంటు గారు 8, 9, వరసలతో కూడా పడవలను కట్టించుచున్నారు. పైగా బెజవాడ రేవులో మట్టి తీసి బాగుచేయించుట లేదు. ఈ యిబ్బందులను కాంగ్రెసు మంత్రులు విచారించి అధికారులపై తగు చర్య తీసుకొని, పడవల వారి యొక్క కష్టములను నివారించవలయునని కోరుచున్నాను.

వాండ్రాశి రాములు పాత్రుడు.
రాజభట సంఘం స్కౌట్ ఆర్గనైజర్

⁂

ఆంధ్ర పాఠశాలా నిర్మితము—ఖరగపూరు.

ఖరగపూరులో ఆంధ్ర పాఠశాల స్థాపితమై ఆంధ్ర యువజన సంఘమువారు కొన్ని ఏండ్లనుండి శ్రమలు పడి 14-8-38 వ తేదీని తెరచిరి.

ఈ సమాజమువారు ఆదినుండి వీరి స్వవిషయంలే గాకుండా ఇతర దేశ సేవలను ఆత్రుతతో ఎప్పటికప్పుడు జరుపు చున్నారు.

ఆంధ్రేతర రాష్ట్ర మందు నెలకొల్పబడిన ఈ ఆంధ్ర పాఠశాలా పోషణకై ఆంధ్ర దేశ ఆబాలగోపాలము తమ చేయూత నొసంగుచు ఈ ఘన కార్యమునందీ వీరిని ఉత్తీర్ణులగునట్లు ప్రోత్సహించెదరని ప్రార్థించు చున్నాను.

వీరి పుస్తక భాండా గారమునకు ఆంధ్ర పుస్తకములు-దిన వార మాస పత్రికలు అనేక అభివందనములతో అంగీకరించెదరు.

ఉత్తర ప్రత్యుత్తరములు-కార్యదర్శి ఆంధ్ర యువజన సంఘము-ఖరగపూరు అనిన చాలును.

ఇట్లు,
మీ పాద సేవకుడు.
కార్యదర్శి.
ఆంధ్ర యువజన సంఘం.

⁂

ప్రచారకులు కావలెను

అక్టోబరు 3 వ వారంలో కర్నూలు జిల్లా బోర్డు ఎలెక్షన్‌లు జరుగును. కాంగ్రెసు అభ్యర్థుల విజయం కాంగ్రెసు ప్రతిష్ఠను పెంపొందించును. అంతే కాక ఈ జిల్లాబోర్డు ఎలెక్షన్‌ల అవకాశమును తీసుకొని వెనుకపడియున్న ఈ జిల్లాలో కాంగ్రెసు, రైతు, సోషలిస్టు ప్రచారమును చేయుట చాల ముఖ్య మైనది. అందుకొరకై దేశ స్వాతంత్ర్యమునకు పోరాడు యువకులను, ప్రచారమునకు మంచి వాతావరణము కల్గిన ఈ జిల్లాలో కాంగ్రెసు ప్రచారమును చేయుటకు మేము హృదయపూర్వకముగా ఆహ్వానించుచున్నాము.

మంచి ఉపన్యాసకులు, ప్రజల హృదయాలను ఆకర్షించే యువకులు ప్రచారమునకై వచ్చుటకు, మా ఆహ్వానమును అంగీకరించేయెడల కార్డు ద్వారా మాకు తెలియ జేసినచో వారి కయ్యే ఖర్చు లన్నిటినీ భరించెదము. కాన తప్పక మా జిల్లాకు రావలెనని ప్రార్థన.

టి. వి. నరశింహామూర్తి
ప్రధాన కార్యదర్శి.

అడ్రసు: కాంగ్రెసు ఆఫీసు
ఫోర్ట్, కర్నూల్.

⁂

శ్రీ రాజా రంగరాయ సోషల్ క్లబ్, జగ్గయ్య పేట.

అప్పటి ఆఫీసర్లచేత నెలకొల్పబడి, చక్కగా సాగి, బహు జనాకర్షణీయముగ వెలింగిన శ్రీ రాజా రంగరాయ సోషల్ క్లబ్, యిప్పుడు పాడుకొట్లడుచు, రాత్రులందు భయంకరాకారముగ గన్పించు చున్నది. దీనికి శ్రీ యీశ్వరప్రగడ జగన్నాధరావు పంతులుగారు ప్రెసిడెంటు. వారీ గ్రామ పరిస్థితులు బాగుగా లేనందున, తమ కనుకూలముగా నుండనందున దాదాపు 1½ యేండ్ల నుండి, బెజవాడలో కాపురము పెట్టినారు. యిప్పటికిని అన్య గ్రామస్థులగు జగన్నాధరావు గారే ప్రెసిడెంటట! యీక్లబ్‌నకు 'స్వామినాధన్ గ్రంథాలయ'మని యొకటి కొన్నాళ్ళ క్రిందట చేర్చిరి. దానికి భవన మనిరి. రొఖ్ఖము వసూలు చేసిరి. క్లబ్‌లోని యొక భాగమును పడగొట్టిరి. అప్పటి కిప్పటి కంతే. యిది యేమి యని అడుగువారు లేరు. అడిగిన చెప్పవారు లేరు. వసూలైన డబ్బు యెంతో లేదు. లైబ్రరీ సంగతి యేమైనదో తెలియదు. పబ్లిక్ సంస్థ గతియే యిట్లున్నది. కొమ్ములు తిరిగినవా రున్నారు. కాని యేమి లాభము! య్యెవరును అంటించుకొనరు. క్లబ్‌లో మోటార్లు దిగి, స్థలము నంతయు పాడుచేయుచున్నవి. యెవ రెన్ని చెప్పుకొన్నను, అరణ్య రోదన మగుచున్నది.

జగ్గయ్యపేట } వై. వై. శర్మ
10—9—'38

⁂

కీ॥ శే॥ శ్రీ అన్నపూర్ణాదేవి ఏకాదశ స్మారకోత్సవము.

విజ్ఞప్తి.

శ్రీ. మా. అన్నపూర్ణాదేవి గారి స్మారకోత్సవము అక్టోబరు 8 వ తేదీన (సరియగు ఆశ్వయుజ శు॥ చతుర్దశి) శనివారంనాడు బెజవాడ పురమున జరుపబడును. ప్రతి ఏటను ఈ స్మారక దినోత్సవము పలు తావుల కొందరి సోదరీమణులచే నడిపింపబడి దేవి గారి ఆదర్శాభిప్రాయములను ఆమె జీవితమును స్మరించుట ద్వారా యువతీమణుల కుత్సాహము ధైర్య సాహసములను దేశభక్తిని పెంపొందింప జేయుటకు తోడ్పడుచున్నవి. ఈ సంవత్సరము కూడా ఆయాచారము ననుసరించి అట్టి సభలు జరిపించగలందులకు ఆంధ్ర సోదరీమణులను ప్రార్థించుచున్నాము.

1. జ్ఞానాంబ, 2. కె. అచ్చమాంబ, 3. గోగినేని భారతీ దేవి, 1. యెర్నేని నాగభూషణమ్మ, 5. ముల్పూరి చుక్కమ్మ, 6. ముల్పూరి రామసుందరమ్మ 7. మందడపు లక్ష్మీభాయమ్మ, 8. వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, 9. పొదుత్రి సుందరమ్మ, 10. చుండూరి రత్తమ్మ, 11. వాసిరెడ్డి హనుమాయమ్మ, 12. దేవులపల్లి సత్యవతమ్మ, 13. మనపాకం కమలమ్మ, 14. ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, 15. ఈడుపుగంటి వెంకట రత్నమాంబ.

⁂

వోవరులోడు కేసులు పట్టుకొనుట.

(1) 5-9-38 వ తేదీని నర్సాపురము సర్కిలు ఇన్స్పెక్టరుగారు W. G. O. 425 నెంబరు బస్సులో 25 గురు ప్రయాణీకులను ఎక్కించుకొని ఉదయం షుమారు 9 గంటలకు తణుకునుండి నర్సాపురము వచ్చు చుండగా వెంకటరెడ్డి కొలుము దగ్గర పట్టుకొని శ్రీ సర్కిలు ఇన్స్పెక్టరుగారు కేసు పెట్టినట్లు తెలియు చున్నది.

2. 5-9-38 వ తేదీన W. Go. 370 నెంబరు గల బస్సులో 25 గురు ప్రయాణీకులను ఎక్కించుకొని మధ్యాహ్నం షుమారు 3 గ॥లకు నర్సాపురము నుండి తణుకు వెళ్ళుచుండగా, నర్సాపురము కారు స్టాండు దగ్గరగా యున్న సత్రమువద్ద 43 నెంబరు కానిస్టేబిలు గోపిశెట్టి రాఘవరావు గారు పట్టుకొని కేసు పెట్టినట్లు తెలియుచున్నది.

బి. కోటీశ్వరకావు
నర్సాపురము.

గడచిన 40 సంవత్సరములుగా హిందూ దేశమంతటా సాటిలేని పేరు గాంచిన



అ. అప్పాదొర మొదలి అండ్ సన్స్‌వారి

మేలయిన మద్రాసు నశ్యం

అ. అప్పాదొర మొదలియార్ అండ్ సన్సు

పోస్టు బాక్సు నెం 189, మదరాసు.



మీ వార్తాపత్రికలు కేటలాగులు, పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన లైనుబ్లాకులు హాఫ్‌టోను బ్లాకులు, త్రైకలర్ బ్లాకులు మేము ఆధునిక ఎలెక్ట్రిక్ యంత్రముల సహాయముతోచేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే బ్లాకుల చేయు పరిశ్రమాలయ మిది యొక్కటి మాత్రమే. ఆంధ్రులందరు ఆదరించ ప్రార్థితులు.

వివరములకు ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,

ఫొటో ఆర్టిస్టులు లైన్ అండ్ హాఫ్‌టోన్ బ్లాక్‌మేకర్స్, తెనాలి.

మంచి హోటలు కోసం

ఎక్కడండీ, ఎక్కడ అంటూ వెదుకుతూ ఉంటారు. స్నాన పాన సౌకర్యాలూ - శుచీ. రుచీ, ఉన్న భోజన పదార్థాలూ, కావాలంటే మా ఆంధ్ర భారతీ భవనం (అరండేల్ సత్రం వద్ద, హిందూస్థాన్ బ్యాంకికి ఎదుట) కు, ఒక సారి విచ్చేయండి. మీకే బోధపడుతుంది.

యల్. వి. యస్, రావు,
ప్రొప్రయిటరు,
ఆంధ్ర భారతీ భవనం,
గవర్నరుపేట, బెజవాడ. బ్రాంచి ; గుంటూరు.

పైల్‌సాల్ ఔషధము, క్యూరాల్ లేబొరేటరి

(రిజిష్టర్డు)

బెంగుళూరు సిటి వారి, ఆస్తినీ తయారునూ అయి వున్నది.

పెద్ద బుడ్డి వెల రు. 5—0—0. అర్ధ బుడ్డి రు. 2—12—0. పోస్టేజి ప్రత్యేకము.

KUREALL LABORATORY (REGD.) PILESOL BANGALORE CITY

పైల్‌సాల్

మలల జాడ్యమునకు శస్త్రము లేకనే పూర్తిగా నయమగును. గొప్ప, గొప్ప డాక్టరుల వలన ఆస్పత్రులలో మెప్పుబడసి వాడబడుచున్నది. బ్రిటిషు గవర్నమెంటు వారి వలన హిందూదేశములోను. ప్రపంచ మంతటకును రిజిష్టరు చేయబడిన ఔషధము. పైల్‌సాల్, విలువ గల, పై పూత ఔషధము, ఇది లోపల, వెలుపల, మలల కయినను, రక్తము, చీము పడుట, ఎంత తక్కువ, ఎక్కువ జబ్బులను వెంటనే కుదుర్చును.

పైల్‌సాల్ మందు చల్లగా వుండును. ఆసనమందు వ్రేలాడు, అశుద్ధ రక్త నాళములు, మందు పూత వలననే పైకి పోవును, ఆసనమందు. జిల, మంటలను వెంటనే ఆపును. పైల్‌సాల్: సుఖ విరేచనము కలుగజేయును. ఉపయోగించు విధానము ఔషధముతో పంపబడును. అనేక యోగ్యతా పత్రములు బడసి యున్నది.

వలయువారు యీ దిగువ విలాసమునకు వ్రాయుడు.

ది మెడికల్ హాల్—గుంటూరు.

Congress Socialist

(Organ of the Congress Socialist Party)

IN NEW SERIES FROM 1936.

EDITORIAL BOARD

Acharya Narendra Deo (Chairman)
Kamaladevi Chattopadhyaya
M. R. Masani
R. M. Lohia
F. H. Ansari
Yusuf Meherally

ADVERTISEMENT RATES

Full Page Rs. 40
1/2 Page „ 20
1/4 Page „ 10

SUBSCRIPTION RATES

Yearly Rs. 4
Half Yearly Rs. 2
Single Copy : One 'Anna'

Office: 138,
MEDOWS STREET : BOMBAY

మంచి తరుణము

కుట్టు పనివారలకు మాత్రమే:

కంబైండ్ స్పోర్టింగు సూటు. నవీన పద్ధతులలో శాస్త్రోక్తముగా కత్తిరించు విధానము.

"The Tailors' Practical Cutter"


"టైలర్సు ప్రాక్టికల్ కట్టరు"

వెల 0—8—0 మాత్రమే.

3 కాపీలు ఆర్డరు యిచ్చువారికి పోస్టు కర్చులు లేవు:

వలయువారు:—

జి. యస్. నారాయణ
జంట్సు టైలరు,
భీమవరం, పశ్చిమ గోదావరి.



పూంజీవాద్ ఔర్ ఇన్క్విలాబ్

గ్రంధకర్త: యస్. పి. త్రిపాఠీ

త్రిపాఠీగారుయువకులు, సోషలిస్టులు, హిందీలో సోషలిజంపై అనేక గ్రంధాలు వ్రాశాడు.

వెల; ఆరణాలు.

పుస్తకాలకు:—
సెంట్రల్ బుక్ ఎంపోరియం,
చౌక్, బెనారస్.

"ప్రభ"

మార్క్సిస్టు హిందీ మాసపత్రిక. భారతదేశమందలి సుప్రసిద్ధ కమ్యూనిస్టులు, సోషలిస్టులు వ్యాసాలు వ్రాస్తున్నారు. హిందీ వచ్చిన ప్రతి వ్యక్తి చదువవలసిన పత్రిక.

సం॥ చందా 1—8—0.

విడి ప్రతి 0—2—0.

మేనేజరు "ప్రభ"
బైర్‌హనా, అలహాబాదు.

ప్రతి యింటా ఉండవలసినవి

వాడినవారందరూ



కార్నిక్స ఆగ్ మిక్స్చర్

మలేరియా, ఇనుఫ్లుయాంజా, అడవి జ్వరం, మాటిమాటికీ వచ్చే జ్వరాలకు, భద్రమయిన, గ్యారంటీ అయిన మందు. తక్షణం గుణం ఇస్తుంది. మళ్లా జ్వరాలు తగలకుండా ఆపుతుంది.

బుడ్డి ఒకటికి వెల 12 అణాలు.

3 బుడ్లు 2-8-0, కాని పోస్టేజి ఉచితం.

ఇండో బామ్


నేరికమందు చేస్తారు. ఎల్లప్పుడు మీవద్ద ఉంచండి.

కీళ్ల నొప్పులను, నరముల బాధ, తలనొప్పి, వెన్నుబాధ, పండ్ల బాధ, జలుబు, దగ్గులను నివారించుతుంది. వ్యాధిని సమూలంగా నాశనం చేయడంలో అద్భుతమైనది.

ఒక డబ్బీ 8 అణాలు.

3 డబ్బీలు రు 1-8-0. పోస్టేజి ఉచితం.

అణా బిళ్ల పంపు వారికి శాంపిల్ ఉచితం.



ప్రతి చోటా దొరుకును.

కార్నిక్ బ్రదర్స్, గిర్‌గాం, బొంబాయి. 4

సంవత్సర చందా 3—0—0
అర్ధ సంవత్సర చందా 1—10—0
విడి ప్రతి [24 పేజీలు] అణా

నవశక్తి కార్యాలయం,
బెజవాడ.

నవశక్తి

ADVERTISE
IN
NAVASAKTI
The Leading Telugu
Socialist Weekly

Printed, and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE